
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



విశాఖ సిటీ
శనివారం 19 ఆగస్టు 2017 | 16

24 ఎన్‌ఓసీలు 120 ఎకరాలు



- మాజీ సైనికుల పేరిట ప్రభుత్వ భూములు స్వాహా
- సిట్ విచారణలో వెల్లడి
- ఈ పదేళ్లలో 69 నిరభ్యంతర పత్రాలు
- అడ్డగోలుగా జారీపై దర్యాప్తు
- గత ప్రభుత్వంలో ఒక మంత్రి ప్రమేయం
- అధికారులపై ఒత్తిడి

(విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి)

మాజీ సైనికుల పేరుతో సాగిన భూదందాపై సిట్ శరవేగంగా దర్యాప్తు జరుపుతోంది. జిల్లాలో ఇప్పటివరకు మాజీ సైనికుల పేరుతో జారీఅయిన 69 నిరభ్యంతర పత్రాల(ఎన్‌వోసీల)పై అధికారులు భిన్న కోణాల్లో విచారణ ... మిగతా 14వ పేజీలో

మనోహర దృశ్యం



సీతమ్మధారలో నిర్మిస్తున్న ఆక్సిజన్ టవర్స్ నుంచి విశాఖ నగర చిత్రం

నీటి పరవళ్లు...సెలయేటి గలగలలు...జాబిలమ్మ దాగుడుమూతలు...మేఘాల పరుగు పందాలు...సందర్భం ఏదైనా కెమెరాలో బంధించడమే చిత్రం. మనోహర 'దృశ్యం' మనసును పరవశింపజేస్తుంది. విషాద గీతిక కోటాను కోట్ల మందిలో కదలిక తెస్తుంది. చిత్రానికి ఉన్న శక్తి అనన్య సామాన్యం. అంతటి శక్తివంతమైన చిత్రాన్ని కళ్ల ముందు సాక్షాత్కరింపజేసేదే ఫొటోగ్రఫీ ... నేడు ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం ... సెంటర్‌స్ప్రెడ్‌లో

999 @ రూ.2.55 లక్షలు



- అనకాపల్లిలో రికార్డు స్థాయి ధర
- డీటీసీ కార్యాలయంలో అదే నంబర్ రూ.1.97
- గాజువాకలో పూర్తి భిన్నం
- ప్రభుత్వం నిర్దేశించిన ధరకే క్రేజీ నంబర్ 999!
- ఫ్యాన్సీ నంబర్ల కేటాయింపులో మాయాజాలం
- ఆదాయంలో అట్టడుగున నిలిచిన వైనం
- నేడు మరిన్ని ఫ్యాన్సీ నంబర్లకు వేలం 10

అర్ధరాత్రి వరకు టీచర్ల బదిలీల కౌన్సెలింగ్

11



మహా ముదురు

బయటపడుతున్న సర్వేయర్ గణేశ్ లీలలు



గణేశ్వరరావు

- భార్యకు విడాకులు, ఆమె పేరిటే ఆస్తులు?
- ముందస్తు ప్రణాళికలపై ఏసీబీ ఆరా
- ఆదాయానికి మించి ఆస్తులు కలిగివున్నారనే అభియోగంపై 2009లోనే దాడులు
- కొనసాగుతోన్న విచారణ

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ప్రభుత్వ భూముల కుంభకోణంలో కీలకమైన నిందితుడిగా మారిన సర్వేయర్ గేదెల లక్ష్మీగణేశ్వరరావుపై అవినీతి నిరోధక శాఖ దృష్టిసారించింది. ఆయన ఆదాయానికి మించిన ఆస్తులు సంపాదించారని 2009లోనే ... మిగతా 14వ పేజీలో

పోలీసు కస్టడీకి గణేశ్వరరావు?

14

నేటి నుంచి ఆరు రోజులు విచారణ

సర్వే ఏడీలకు నోటీసులు?

- గణేష్‌కు సహకరించినట్టు పక్కా ఆధారాలు
- సిట్ విచారణలో నిర్ధారణ 14
- కొనసాగుతున్న కుటుంబసభ్యుల విచారణ

పేదల ముసుగులో లబ్ధిపొందిన పెద్దలు

- భూ క్రమబద్ధీకరణలో భారీ అక్రమాలు

అనర్హులకు పట్టాభిషేకం



గ్రేటర్ 46వ వార్డులో ఈ ఖాళీ స్థలానికే పట్టాలు మంజూరు చేసింది

- జీవో నంబరు 296ను ఆధారంగా చేసుకుని ఖాళీగా ఉన్న స్థలాలకూ పట్టాలు
- రాజకీయ నేతలు, రెవెన్యూ సిబ్బంది సహకారం

ఇదో పెద్ద కుంభకోణం

- పూర్తి విచారణ చేపడితే వందల్లో బోగస్ లబ్ధిదారులు వెలుగు చూసే అవకాశం

(ఆంధ్రజ్యోతి-గాజువాక)

పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను కొందరు తమ స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారు. నగరంలో ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణను అడ్డం పెట్టుకుని అధికార పార్టీ నేతలు పలువురు అక్రమాలకు పాల్పడుతున్నారు. తమకు అనుకూలురైన వ్యక్తులకు ఇష్టానుసారంగా ప్రభుత్వ భూములను కట్టబెట్టేస్తున్నారు. ... మిగతా 6వ పేజీలో

ప్రకృతి అందాలకు ఇబ్బందిలేకుండా పర్యాటకాభివృద్ధి

నేను ప్రకృతి ప్రేమికుడిని: వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ సురేశ్‌శర్మ



మాట్లాడుతున్న కెప్టెన్ సురేశ్‌శర్మ

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): పర్యాటకం అభివృద్ధి చేయాలని, అదే సమయంలో ప్రకృతి అందాలకు హాని జరగకూడదని ప్రఖ్యాత వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ కెప్టెన్ సురేశ్‌శర్మ అభిప్రాయపడ్డారు. విశాఖ కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం హవా మహల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కొద్దిసేపు విలేఖరులతో మాట్లాడుతూ దేశంలో అనేక ప్రాంతాల్లో పర్యటించినపుడు ఒక వ్యాన్‌లో జీవనం సాగిస్తానన్నారు. అడవుల మధ్యలో అదే వాహనంలోనే వుంటూ ఫొటోలు తీయడం హాబీ అన్నారు. రక్షణ రంగంలో పనిచేసినపుడు ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్ తరపున శ్రీలంకకు వెళ్లానన్నారు. యుద్ధ సమయంలో అక్కడ ఫొటోలు తీశానన్నారు. శ్రీలంక వెళ్లిన తొలుత తమిళులకు అనుకూలంగా పనిచేసిన ఐకేపీ.. తరువాత వ్యతిరేకంగా వ్యవహరించాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. వృత్తి నుంచి బయటకు వచ్చిన తరువాత ఫొటోగ్రఫీ హాబీగా చేసుకుని పనిచేస్తున్నానన్నారు. స్వతహాగా తను ప్రకృతి ప్రేమికుడనన్నారు. రాష్ట్రపతి భవన్‌పై రెండు కాఫీ టేబుళ్ల రూపొందించానన్నారు. మిగ్ యుద్ధ విమానాలు ఎంతో మంచివని తాను ఫొటోలు తీసిన అనుభవంతో తెలుసుకున్నానన్నారు. విశాఖ కెమెరా క్లబ్‌తో అనుబంధం వుందని సురేశ్‌శర్మ తెలిపారు.

ఫొటోలు సందేశాత్మకంగా ఉండాలి

మహారాణిపేట: ఫొటోగ్రఫీ ద్వారా సమాజానికి ఉపయోగపడే సందేశాన్ని అందించవచ్చని ప్రముఖ ఫొటోగ్రాఫర్ కెప్టెన్ సురేశ్‌శర్మ అన్నారు. వరల్డ్ ఫొటోగ్రఫీ డే సందర్భంగా విశాఖ కెమెరా క్లబ్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బీచ్ రోడ్డులోని హవామహల్‌లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేశ్‌శర్మ మాట్లాడుతూ కెమెరా పట్టుకొని ఫొటో తీయడమే ఫొటోగ్రఫీ కాదని అన్నారు. ఫొటోని చేసేవారికి హృదయ స్పందన కలగాలని అభిప్రాయపడ్డారు. నేటి యువత కంప్యూటర్లు, సోషల్ మీడియాపై ఎక్కువ దృష్టి సారించి బాహ్య ప్రపంచాన్ని పట్టించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం ఏశారు. ఇండియన్ ఆర్మీలో ఉద్యోగం చేస్తూ ప్రత్యేక వాహనం ద్వారా భారత దేశ గొప్పతనాన్ని తన ఫొటోగ్రఫీ ద్వారా ప్రచారం చేస్తున్నానని అన్నారు. ముందు చూపుతో ఫొటోగ్రఫీ ద్వారా సమాజానికి అనేక విషయాలను తెలియజేయవచ్చునని సురేశ్‌శర్మ వివరించారు.



కార్యక్రమంలో సీఎండీ శరత్‌బాబు తదితరులు

రెండు టగ్‌లకు కీల్‌ప్లేట్

మల్కాపురం: హిందుస్థాన్ షిప్‌యార్డులో రెండు టగ్‌లకు కీల్‌ప్లేట్‌ను వేసే కార్యక్రమాన్ని శుక్రవారం సంస్థ సీఎండీ శరత్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. భారత నావికాదళానికి చెందిన అజ్, బహదూర్ అనే టగ్గుల లోపల పలు విభాగాలు నిర్మించేందుకు కీల్‌ప్లేట్ వేశారు. ఈ టగ్‌లు గంటకు 12 నాటికల్ మైళ్ల వేగంతో ప్రయాణిస్తాయని సీఎండీ శరత్‌బాబు తెలిపారు. నావికాదళం నుంచి పది టగ్‌ల ఆర్డర్ వచ్చిందని, రెండు టగ్‌లు మినహా దాదాపు నిర్మాణం పూర్తయిందని చెప్పారు. మిగిలిన టగ్గులను 2018లో పూర్తిచేసి అప్పగించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నేవీ అధికారులు, షిప్‌యార్డు అధికారులు పాల్గొన్నారు.



కనీస జాగ్రత్తలు తీసుకోకపోతే ఇబ్బందులు ఖాయం

సమస్త సమాచారానికి అనేక వెబ్‌సైట్లు

పాత ఫోన్లు విక్రయించినా.. కొత్తవి కొనుగోలు చేసినా బీ కేర్‌ఫుల్

ముప్పు తప్పాలంటే ముందే చూడాలి!

టెక్ ఫర్ యూ

(ఎండాడ)

మార్కెట్‌లో రోజుకో కొత్త మొబైల్ లాంచ్ అవుతోంది. అత్యాధునిక ఫీచర్లతో తక్కువ ధరల్లోనే స్మార్ట్ ఫోన్లు లభ్యమవుతున్నాయి. అందుకే యూజర్లు కూడా ఎప్పటికప్పుడు మొబైళ్లను మార్చుతున్నారు. లేటెస్ట్ ఫీచర్స్‌తో గ్యాడ్జెట్‌ను అప్‌డేట్ చేస్తున్నారు. కొద్దిరోజులపాటు ఉపయోగించిన మొబైల్‌ను ఓఎల్ఎక్స్ వంటి సైట్ల ద్వారా విక్రయిస్తున్నారు. అయితే.. పాత ఫోన్ విక్రయించేటప్పుడు.. కొత్త ఫోన్ కొనుగోలు చేసేటప్పుడు కొన్ని కనీస జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు. అవేంటే చూద్దాం..



విక్రయించేటప్పుడు..



మొబైల్ విక్రయించేటప్పుడు డివైస్‌ను మాస్టర్ రీసెట్ చేయాలి. పర్సనల్ డేటా లేకుండా చూసుకోవాలి. కొంతమంది అన్ని విషయాలను గుర్తుపెట్టుకోలేక ముఖ్యమైన సమాచారాన్ని ఫోన్‌లో స్టోర్ చేస్తుంటారు. అలాగే.. నెట్ బ్యాంకింగ్ సమాచారాన్ని కూడా సెల్‌ఫోన్‌లోనే సేవ్ చేస్తుంటారు. కొంతమంది పాస్‌వర్డ్స్‌ను ఆటో సేవ్ చేస్తుంటారు. అందుకే మొబైల్ ఫోన్ విక్రయించేటప్పుడు తప్పనిసరిగా మాస్టర్ రీసెట్ చేయాలి. లేనిపక్షంలో విలువైన సమాచారం తస్కరణకు గురయ్యే ప్రమాదం ఉంది.

ఫొటోస్ బ్యాకప్

గూగుల్ ఫొటోస్ యాప్ ద్వారా ఫోన్‌లోని ఫొటోలు, వీడియోలు ఆటోమేటిక్‌గా క్లౌడ్ స్టోరేజ్‌లోకి పంపించవచ్చు. కొత్త ఫోన్ కొనుగోలు చేశాక ఆ ఫోన్‌లోకి వీటిని డౌన్‌లోడ్ చేయవచ్చు. ఫోన్ విక్రయించే ముందు ఫొటోలు సింక్ చేసి.. ఆ తర్వాత డిలీట్ చేయడం ఉత్తమం.

యాప్స్ డేటా డిలీట్ చేయాలి..

వివిధ రకాల యాప్స్‌ను మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేస్తుంటాం. ఈ యాప్స్‌ను అనేక రకాలుగా ఉపయోగించుకుంటాం. అందుకే ఫోన్‌ను విక్రయించేటప్పుడు యాప్స్ డేటాను కచ్చితంగా డిలీట్ చేయాలి. అలాగే.. మొబైల్‌లోని బ్రౌజింగ్ డేటాను కూడా క్లియర్ చేయాలి.

డేటా ట్రాన్స్‌ఫర్ ఇలా..

మొబైల్ ఫోన్స్ మధ్య డేటాను ట్రాన్స్‌ఫర్ చేయడం చాలా ఈజీ. వీటి కోసం చాలా యాప్స్ అందుబాటులో ఉన్నాయి. షేరిట్ వంటి యాప్స ద్వారా ఫోన్‌లోని కాంటాక్ట్స్, ఫైల్స్, యాప్స్‌కి ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు.

కొత్త ఫోన్ కొనేటప్పుడు..

మార్కెట్లో ప్రస్తుతం అనేక కంపెనీలు ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్స్‌తో ఫోన్లను లాంచ్ చేస్తున్నాయి. కొత్త ఫోన్ కొనేటప్పుడు ర్యామ్, కెమెరా, ప్రాసెసర్, ఆండ్రాయిడ్ వెర్షన్, కనెక్టివిటీ టెక్నాలజీ, బ్యాటరీ బ్యాకప్ వంటివి తప్పనిసరిగా చూసుకోవాలి. జియో వచ్చిన తర్వాత 4జీకి డిమాండ్ ఏర్పడిన నేపథ్యంలో వోల్టే సపోర్ట్ చేసే మొబైల్‌ను ఎంపిక చేసుకోవడం ఉత్తమం. దాదాపు అన్ని కంపెనీల ఫోన్ల ఫీచర్లు ఒకేలా ఉండడంతో కొనే సమయంలో కాస్త అయోమయానికి గురయ్యే అవకాశం ఉంది. ఇటువంటి వారి కోసం ప్రస్తుతం అనేక వెబ్‌సైట్లు మొబైళ్ల ఫీచర్స్‌ను కంపేర్ చేస్తూ మనకు పూర్తి వివరాలు అందిస్తున్నాయి. కాస్త సమయం వెచ్చించి మనకు నచ్చిన రెండు లేదా మూడు ఫోన్ల మధ్య వ్యత్యాసాన్ని ఈ వెబ్‌సైట్ల ద్వారా తెలుసుకోవచ్చు.

91mobiles.com వంటి వెబ్‌సైట్స్‌లో స్మార్ట్ ఫోన్లకు సంబంధించి సంక్షిప్త సమా చారం తెలుసుకోవచ్చు. gsmarena.com వంటి సైట్లలో ఫోన్ కెమెరా పిక్సెల్ క్వాలిటీని తెలుసుకోవచ్చు. ఇప్పుడు ఆన్‌లైన్‌లో మొబైల్‌ను కొనుగోలు చేస్తున్నవారి సంఖ్యే ఎక్కువ. ఇటువంటప్పుడు మొబైల్ గురించి సమాచారం తెలుసుకోవాలంటే యూట్యూబ్ వంటి సైట్లలో డెమో చూడవచ్చు.

కాంటాక్ట్ సింక్రనైజేషన్...



కొత్త ఫోన్‌ను తీసుకుంటున్నామంటే పాత కాంటాక్ట్‌లను అందులో వదిలేసినట్టే. అయితే పాత కాంటాక్ట్స్‌ను అలా వదిలేయకుండా కొత్త ఫోన్‌లోకి మార్చుకోవచ్చు. దీని కోసం సెట్టింగ్స్/అకౌంట్/గూగుల్‌లోకి వెళ్లి కాంటాక్ట్స్ సింక్ చేసుకోవాలి. ఇలా సింక్ చేసుకున్న కాంటాక్ట్స్‌ను కొత్త ఫోన్ ద్వారా గూగుల్ లాగిన్ అయి తిరిగి పొందవచ్చు.



బౌలింగ్ చేస్తున్న క్రీడాకారుడు

ఉత్సాహంగా దివ్యాంగుల క్రికెట్

విజయం సాధించిన విశాఖ, తూర్పుగోదావరి జట్లు

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ మైదానంలో నార్త్ జోన్ దివ్యాంగుల క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఈ పోటీలను చూసేందుకు శుక్రవారం క్రీడాభిమానులు విచ్చేశారు. వర్షం వల్ల కాసేపు అంతరాయం కలిగినప్పటికీ మ్యాచులన్నీ జరిగాయి. శనివరాంతో పోటీలు ముగుస్తాయని అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మధుసూదన్ నాయక్ తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారిని సెంట్రల్ జోన్ జట్టుకు ఎంపిక చేస్తామని చెప్పారు.

రెండో రోజు ఫలితాలు.. విజయనగరం, తూర్పు గోదావరి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలి బ్యాటింగ్‌కు దిగిన విజయనగరం.. నిర్ణీత 15 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన తూర్పుగోదావరి జట్టు 13.3 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 112 పరుగులు చేసి విజయం సాధించింది.

శ్రీకాకుళం, విశాఖపట్నం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో తొలి బ్యాటింగ్ చేసిన విశాఖ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 93 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీకాకుళం 10 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 89 పరుగులు చేసి ఓటమి పాలైంది.

శిక్షణ తరగతులకు దరఖాస్తుల ఆహ్వానం

అక్కయ్యపాలెం, ఆగస్టు 18: జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వివిధ శిక్షణ తరగతుల్లో చేరేందుకు ఈ నెల 25వ తేదీలోగా దరఖాస్తులు అందజేయాలని సంస్థాన్ సంచాలకుడు కె.సత్యానారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. పిఠాపురం కాలనీలోని తమ సంస్థ కార్యాలయంలో తక్కువ ఫీజుతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కంప్యూటర్ మదర్‌బోర్డు, ప్రింటర్ల రిపేర్లు, ఎంఎస్ ఆఫీస్, బ్యూటీ కల్చర్, థెరపి, ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్, టైలరింగ్, కటింగ్, డీటీపీ, ఫొటోషాప్, సెల్‌ఫోన్ రిపేర్స్, కంప్యూటర్ హార్డ్‌వేర్, నెట్‌వర్కింగ్, ల్యాప్‌టాప్ చిప్‌లెవల్ రిపేర్స్, సీసీ కెమెరా ఇన్‌స్టలేషన్, రిపేర్స్, రిఫ్రిజిరేషన్, ఏసీ మెకానిజం, స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సుల్లో శిక్షణ ఉంటుందని చెప్పారు. వివరాలకు 0891-2713807, 9441969705, 9885556686 ఫోన్ నంబర్లను సంప్రతించాలని కోరారు.

ఐటీఐ కౌన్సెలింగ్‌లో గందరగోళం

- **ప్రైవేటుకే ప్రాధాన్యమిచ్చిన అధికారులు**
- **ప్రభుత్వ సీట్ల ఖాళీలపై సమాచారం లేక అభ్యర్థుల అవస్థలు**
- **గంటల తరబడి నిరీక్షణ**

కంచరపాలెం, ఆగస్టు 18: కంచరపాలెం ప్రభుత్వ ఐటీఐలో గురువారం ప్రారంభమైన రెండోవిడత కౌన్సెలింగ్ శుక్రవారం ముగిసింది. జిల్లాలోని ప్రైవేటు ఐటీఐల్లో ఖాళీలను శుక్రవారం నిర్వహించిన కౌన్సెలింగ్‌లో పూర్తిచేశారు. అయితే ఉన్న సీట్లు తక్కువ, అభ్యర్థులు అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకోవడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ పాత ఐటీఐలో రిజర్వుడ్ కేటగిరీ అభ్యర్థులకు తప్ప బీసీ, ఓసీలకు ప్రధానమైన ట్రేడులు ఎలక్ట్రీషియన్, డీజిల్ మెకానిక్ తదితర వాటిల్లో కనీసం ఒక్క సీటు లేకపోవడంతో పలువురు అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సెలింగ్ కోసం నగరం నలుమూలల నుంచి ఉదయాన్నే వీరంతా హెల్ప్‌లైన్ కేంద్రానికి చేరుకున్నారు. గంటల తరబడి నిరీక్షించిన తరువాత సీట్లు లేవని అధికారులు తెలపడంతో మండిపడ్డారు. సీట్లు ఉన్నవి, లేనిదీ ముందస్తు సమాచారం అందిస్తే వ్యయప్రయాసలకు గురికాకుండా జాగ్రత్త పడేవారమని పలువురు వాపోయారు. ప్రభుత్వ ఐటీఐల్లో ఖాళీలు భర్తీ చేయకుండా ప్రైవేటు ఐటీఐల్లో సీట్లు భర్తీ చేయడానికి అధికారులు ప్రాధాన్యం ఇవ్వడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు కౌన్సెలింగ్ జరుగుతుండగా, మరో వైపు కౌన్సెలింగ్ కేంద్రంతో పాటు ఐటీఐ ప్రాంగణంలో ప్రైవేటు ఐటీఐల సిబ్బంది హల్‌చల్ చేసి అభ్యర్థులను ఇబ్బందులకు గురిచేశారు. నిబంధనల ప్రకారం కౌన్సెలింగ్ హాల్ పరిసరాల్లో ప్రైవేటు ఐటీఐల గురించి ప్రచారం చేయకూడదు. సంబంధిత అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడంతో ప్రైవేటు ఐటీఐల సిబ్బంది ఇష్టానుసారంగా ప్రచారం చేయడంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు.

మధురానగర్ జీవీఎంసీ పాఠశాలకు జాతీయ పురస్కారం

సీతంపేట: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయం పురస్కారానికి (2016-17) మధురానగర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.కృష్ణ తెలిపారు. జాతీయ స్వచ్ఛ విద్యాలయం పురస్కారాన్ని సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అందజేస్తారని చెప్పారు. జిల్లా నుంచి ఎంపికైన ఏకైక పాఠశాల ఇదేనన్నారు. ఈ పురస్కారం సాధించడానికి ప్రోత్సహించిన జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మ, జిల్లా విద్యాశాఖాధికారి నాగమణికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆరు వీధిలైట్లు వెలగడం లేదు

సింహాచలం సమీపం శ్రీనివాసనగర్ ఈస్ట్‌పాయింట్ కాలనీలో ఆరు వీధిలైట్లు వెలగడం లేదు. ఒక వీధిలో 5బీ/4, 5బీ1/4 నంబర్లుకలిగిన విద్యుత్ స్తంభాలకు ఉన్న లైట్లు వెలగడం లేదు. అలాగే పక్కవీధిలో నాలుగు విద్యుత్ స్తంభాలకు ఉన్న లైట్లు వెలగడం లేదు. దీనితో రాత్రయ్యేసరికి ఆయా ప్రాంతాలు చీకటిమయంగా తయారవుతున్నాయి. ఈ రోడ్ల నుంచి ప్రయాణించేందుకు పాదచారులు, వాహనచోదకులు భయపడుతున్నారు. రాత్రివేళల్లో రోడ్డు మీదకు పాములు వచ్చేస్తున్నాయి. వీధిలైట్లు బాగు చేయాలని జీవీఎంసీ వీధిదీపాల నిర్వాహణా విభాగం అధికారులకు విజ్ఞప్తి చేశాం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

భావన, ఈస్ట్‌పాయింట్ కాలనీ

వైభవంగా కృష్ణాష్టమి ముగింపు ఉత్సవం

సింహాచలం: గొల్లనారాయణపురంలో శ్రీరాధాకృష్ణ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవాలు శుక్రవారం తో ముగిశాయి. పదిరోజుల పాటు జరిగిన ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు రెండు పూటలా కృష్ణునికి షోడశోపచారాలతో పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని శుక్రవారం మధ్యాహ్నం భారీ అన్నసమారాధన చేశారు. సాయంత్రం స్వామివారి నిమజ్జనోత్సవం నిర్వహించారు. మార్గం పొడవునా ప్రతిఇంటి ముందు భక్తులు కృష్ణునికి కర్పూర నీరాజనాలు సమర్పించారు.

రౌతులపాలెంలో అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం



పద్మనాభం: మండలంలోని రౌతులపాలెం కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని జెడ్పీటీసీ సభ్యులు కె.దామోదరరావు శుక్రవారం ప్రారంభించారు. రూ.10 లక్షలతో అంగన్ వాడీ కేంద్రానికి సొంతభవనం సమకూర్చారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.అనురాధ, ఎంపీటీసీ సభ్యుడు ఎ.గంగరాజు, టీడీపీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.నందీశ్వరరావు, టీడీపీ నాయకులు పి.అప్పలనాయుడు, వెంకటాపురం సర్పంచ్ కేవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న నిత్య కల్యాణాలకు విశేష ఆదరణ

పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

సింహాచలం: వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో నిర్వహిస్తున్న ఆర్జిత నిత్యకల్యాణాలకు విశేష ఆదరణ లభిస్తోంది. పవిత్రమైన శ్రావణ మాసం ముగియనుండడంతోపాటు బహుళ పక్ష ఏకాదశి పర్వదినం కావడంతో శుక్రవారం అప్పన్నకు జరిగిన నిత్యకల్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రతిరోజు ఉదయం 9.30గంటలకు ప్రారంభం కావలసిన నిత్యకల్యాణాలు సుమారు 30నిముషాలపాటు ఎటువంటి ముందస్తు ప్రకటన లేకుండా ఆలస్యం కావడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. దేవస్థానం నిర్ణయించిన రూ.1000లు చెల్లించి నిత్యకల్యాణంలో పాల్గొన్న 26జంటల గోత్రనామాలతో దేవాలయ ఇన్‌చార్జి ప్రధానార్చకులు గొడవర్తి గోపాల క్రిష్ణమాచార్యులు ఆధ్వర్యంలో సంకల్పం చెప్పి శ్రీకారం చుట్టారు. అనంతరం పాంచ రాత్రాగమశాస్త్ర విధానంలో విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనములు జరిపారు. కంకణ ధారణ, నూతన యజ్ఞోపవిత దారణ చేసిన తర్వాత మధుపర్క ప్రాసనం చేసి గోత్ర ప్రవరలు చెప్పి, శుభముహూర్త వేళ జీలకర్రా బెల్లం పెట్టారు. అనంతరం మంగళసూత్ర ధారణ కావించి, తలంబ్రాలను వేడుకగా నిర్వహించారు. మంగళనీరాజనాలు, వేదాశీర్వచనాల అనంతరం పాల్గొన్న భక్తులకు శేషవస్త్రాలను బహుకరించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి, అంతరాలయంలో మూలవిరాట్ దర్శనం కలిపించారు.



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన అవసరం

ఆంధ్రాబ్యాంకు మేనేజర్ వి.చంద్రమౌళి

ఆనందపురం: ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన అవసరమని ఆనందపురం ఆంధ్రాబ్యాంకు మేనేజర్ వి.చంద్రమౌళి అన్నారు. శుక్రవారం మండలంలోని చందక గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై డ్వాక్రా మహిళలకు, గ్రామంలోని ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఆర్థిక అక్షరాస్యత కలిగిఉంటే ఆర్థిక సమస్యలు దూరమవుతాయన్నారు. ప్రతీ ఖాతాదారుడు ఆర్థిక అక్షరాస్యత సాధించాలంటే కైవైసీ, స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్, రుణవ్యవహారాల్లో క్రమశిక్షణపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఖాతాదారులందరూ నగదురహిత లావాదేవీలను అలవర్చుకోవాలన్నారు. ప్రజలకు నగదురహిత లావాదేవీలే ఎంతోమేలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ఆర్డీవో కె.హారిత, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్థిక అక్షరాస్యతపై అవవాహన కల్పిస్తున్న దృశ్యం

స్వయం ఉపాధి పథకం లబ్ధిదారుల ధ్రువపత్రాల పరిశీలన

పద్మనాభం: మండల పరిషత్ కార్యాలయంలో స్వయం ఉపాధి పథకాల రుణాలకు ఎంపికైన లబ్ధిదారులకు రెండో రోజయిన శుక్రవారం ధ్రువపత్రాలు పరిశీలించారు. రెడ్డిపల్లి, అనంతవరంల్లోని భారతీయ స్టేట్ బ్యాంకు పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చెందిన ధ్రువపత్రాలను మండల కమిటీ సభ్యులు, బ్యాంకు అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు, ఎంపీడీవో నిర్మలాదేవి, స్టేట్ బ్యాంకుల మేనేజర్లు కె.శ్రీలత, కె.విజయకుమార్, కమిటీ సభ్యులు కె.నగేష్‌కుమార్, కె.లీలావతి తదితరులు పాల్గొన్నారు.



ధ్రువ పత్రాలను పరిశీలిస్తున్న మండల కమిటీ

నాగవంశ సంఘం జిల్లా సమావేశం రేపు

పద్మనాభం: పద్మనాభంలోని జిల్లా పరిషత్ అతిథి గృహంలో ఈనెల 20న జిల్లా నాగవంశం సంక్షేమ సంఘం సమావేశం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు గాడు శ్రీను శుక్రవారం తెలిపారు. ఉదయం 10గంటలకు నిర్వహించే సమావేశంలో నాగవంశీయులను బీసీ ఏలో చేర్చడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చిస్తామన్నారు. సమావేశానికి నాయకులు, నాగవంశ కుటుంబీకులు హాజరుకావాలని కోరారు.

అష్టలక్ష్మికి విశేష అర్చన



అమ్మవారికి సమర్పించిన వస్త్రాలు

కొమ్మాది: అష్టలక్ష్మి దేవాలయంలో శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా లక్ష్మీదేవికి 132 చీరలతో ఘనంగా వస్త్రార్చన నిర్వహించారు. అమ్మవారికి నిర్వహించిన కుంకుమ పూజలకు భక్తులు అధికసంఖ్యలో పోటెత్తారు. అష్టలక్ష్మికి విశేష అలంకారాలు చేసి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయప్రధాన అర్చకులు శ్రీధరస్వామి పూజలు చేసి భక్తులకు ఆలయవిశిష్టతను వివరించారు.

ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికి హాజరు కావాలి

పద్మనాభం: పాఠశాల ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలకు హాజరుకావాలని లేని పక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖాధికారి ఎస్.సూరిబాబు చెప్పారు. మండల విద్యావనరుల కేంద్రంలో ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ప్రార్థన సమయానికి ఉపాధ్యాయులు పాఠశాలలో ఉండి ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. సీఆర్పీలతో ఆయా సమయాలలో ఉపాధ్యాయులు హాజరయిన విషయాన్ని తనిఖీ చేయిస్తానన్నారు. సమావేశంలో సీఆర్పీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విషజ్వరంతో విద్యార్థి మృతి

సాగర్‌నగర్: జీవీఎంసీ ఆరో వార్డు గుడ్లవానిపాలెంలో వుంటున్న దువ్వి నాగసాయి అనే విద్యార్థి శుక్రవారం ఉదయం విషజ్వరం కారణంగా మృతిచెందాడు. కొద్దిరోజులుగా జ్వరంతో బాధపడుతున్న నాగసాయికి స్థానికంగా వుంటున్న ఆయుర్వేద వైద్యుని వద్ద చికిత్స చేయించారు. పరిస్థితి విషమించడంతో అతడిని నగరంలోని వేరొక ఆస్పత్రికి తరలించేసరికి అక్కడ మృతిచెందాడు. నాగసాయి మద్దిలపాలెం ఎన్ఆర్ఐ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. మృతుడు తల్లిదండ్రులకు ఒక్కడే కుమారుడు.

తగరపువలసలో ఐదు ప్రజా మరుగుదొడ్లు

తగరపువలస: నిత్యం రద్దీగా ఉండే తగరపువలస, చిట్టివలస ప్రాంతాల్లో అయిదు ప్రజామరుగుదొడ్లను జీవీఎంసీ నిర్మిస్తోంది. వీటిలో మూడు ఇప్పటికే పూర్తయ్యాయి. మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయి. కూడలిగా ఉన్న తగరపువలసలో సులభ్‌కాంప్లెక్సు నిర్మించాలన్న ప్రతిపాదన చాలాకాలంగా ప్రతిపాదనల దశలోనే ఉండిపోయింది. తగరపువలస బైపాస్‌రోడ్డు, గోస్తనీ శివాలయం వద్ద కూడలి ప్రాంతాల్లో మూడు నిర్మించారు. మరో రెండు నిర్మాణ దశలో ఉన్నాయి. రెండు మరుగుదొడ్లు మూడు మూత్రశాలలను ఒక యూనిట్‌గా నిర్మిస్తున్నారు. వీటిని నిర్వహించడానికి పారిశుధ్య విభాగం నుంచి సిబ్బందిని నియమిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే ప్రజలకు ఉపయోగపడే విధంగా కూడలి ప్రాంతాలలో వీటిని నిర్మించారు. ఆర్టీసీ కాంప్లెక్సు కోసం కేటాయించిన స్థలం నిర్మించాలని గతంలో ప్రతిపాదనలను తయారు చేశారు. కానీ కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం నిర్మించిన ప్రజామరుగుదొడ్ల వల్ల చాలా ఉపయోగం ఉంటుందని అంటున్నారు. కాగా వీటి నిర్వహణ విషయంలో చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. నిర్మాణం పూర్తయినవాటిని త్వరగా ప్రారంభించి వినియోగంలోకి తీసుకుని రావాలని కోరుతున్నారు.



తగరపువలస బైపాస్‌రోడ్డులో ప్రజామరుగుదొడ్డు

సినిమా గైడ్

తగరపువలస
తాతా: మాయా మహల్

చిట్టివలస
సప్తగిరి: ఫిదా
గణేష్: గౌతమ్ నంద

మధురవాడ
దుర్గ: నక్షత్రం



కుంకుమార్చనలో అర్చకస్వాములు

సింహవల్లీ తాయార్‌కు లక్షకుంకుమార్చన

సింహాచలం: శ్రావణ మాస చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని సింహాచల వరాహలక్ష్మీనృసింహస్వామి ఆలయ బేడామండపంలోని సింహవల్లీ తాయార్‌కు లక్ష కుంకుమార్చనలు నిర్వహించారు. లక్షకుంకుమార్చనలో దేవాలయ అధికారులు నిర్ణయించిన రూ.2500లు చెల్లించిన భక్తులు పాల్గొని పూజలు చేశారు. అమ్మవారి ఉత్సవమూర్తిని ఆలయ బేడామండపంలో ప్రత్యేక ఆసనంపై ప్రతిష్ఠించారు. ఆలయ అర్చకులు గొడవర్తి సింహగిరి సారథ్యంలో కుంకుమార్చనల్లో పాల్గొన్న ఎనిమిది జంటల గోత్రనామాలతో సంకల్పం చెప్పారు. విశ్వక్సేనారాధన, పుణ్యాహవానములతో లక్ష కుంకుమార్చనకు శ్రీకారం చుట్టారు. పదిమంది అర్చకస్వాములు అమ్మవారికి కుంకుమతో పూజలు చేశారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు వేదాశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలను, అమ్మవారి పూజా కుంకుమను సమర్పించారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

లక్ష్మీదేవికి లక్ష కుంకుమార్చన

భీమునిపట్నం: భీమిలి పద్మావతి, గోదా సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శ్రావణమాస ప్రత్యేక పూజాకార్యక్రమాలు శుక్రవారంతో ఘనంగా ముగిసాయి. శుక్రవారం ఆలయ ప్రధానార్చకులు గుదిమెళ్ల వెంకట అప్పలాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం స్వామికి క్షరాభిషేకము జరిగింది. అనంతరం, అమ్మవారి భక్తి, శ్రద్ధలతో లక్ష కుంకుమార్చన పూజలు నిర్వహించారు. పూజల్లో అధికసంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. ఆలయ సంక్షేమ సంఘం అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి గాడు అప్పలనాయుడు, రేలంగి వెంకట అప్పలనరసయ్య, ఆదిమూలం నాగరాజు పర్యవేక్షణలో శ్రావణమాస ప్రత్యేక పూజలు జరిగాయి.

విద్యార్థులకు ఎమ్మార్ టీకాలు

భీమునిపట్నం(రూరల్): భీమిలి మండలంలో వివిధ పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా టీకాలు వేసే కార్యక్రమం ప్రారంభించారు. వైద్యసిబ్బంది వివిధ పాఠశాలలను సందర్శించి పిల్లలకు టీకాలు వేస్తున్నారు. ఇప్పటివరకు రెండువేల మందికి ఈ టీకాలు వేసినట్టు చెప్పారు. తాళ్లవలస సంగివలస, దుక్కపాలెం, ఏతపేట, గొల్లలపాలెం, నగరపాలెం గ్రామాల్లో విద్యార్థులకు ఎమ్మార్ టీకాలను వేశారు. బాల్యంలో వచ్చే అయిదు రకాల వ్యాధులు రాకుండా టీకాలు పనిచేస్తాయని వైద్య సిబ్బంది చెప్పారు. పాఠశాలలకు గైర్హాజరైన విద్యార్థుల కోసం మళ్లీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారి పేర్లు సేకరిస్తున్నామని పేర్కొన్నారు. కాగా పాఠశాలల్లో నిర్వహించే శిబిరాలకు గ్రామంలో ఉన్న చిన్నపిల్లలను కూడా రప్పించి టీకాలు వేశారు.

చురుకుగా వ్యవసాయ పనులు

భీమిలిలో 254 హెక్టార్లలో వరి నాట్లు
110 హెక్టార్లలో మొక్కజొన్న సాగు

భీమునిపట్నం: పట్టణంలో రెండురోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులు వ్యవసాయపనులు ప్రారంభించారు. మరో నాలుగైదురోజులు ఇదేవిధంగా వర్షాలు కురిస్తే చెరువుల్లో నీరు నిండుకుని దమ్ములు ప్రారంభమవుతాయని భీమిలి డివిజన్ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు చదువుల సుబ్రహ్మణ్యం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్‌కు నారుమడి సిద్ధంగా వున్నందున ఈ వర్షాలు ఉపయోగకరమని అన్నారు. పద్మనాభం, ఆనందపురంలలో అధి కంగా వర్షాలు కురిసాయన్నారు. భీమిలి మండలంలో వరి సాధారణ విస్తీర్ణం 652 హెక్టార్లకు 254 హెక్టార్లలో నాట్లువేశారని, మిగిలిన భూమికి నారుమడికి సిద్ధంగా వుందన్నారు. ఆనందపురంలో 818హెక్టార్లకు 120 హెక్టార్లు, పద్మనాభంలో 2162 హెక్టార్లకు 312 హెక్టార్లలో నాట్లు వేశారని తెలిపారు. భీమిలిలో మొక్కజొన్న 110 హెక్టార్లకు 119 హెక్టార్లలో పంటవేసినట్టు తెలిపారు. ఆనందపురంలో 27కి పది హెక్టార్లలోను, పద్మనాభంలో 49కి 47 హెక్టార్లలో మొక్కజొన్న పంటవేసారన్నారు. రైతులకు సదుపాయంగా మినుములు, పెసల విత్తనాలకు ఇండెంట్ పెట్టామని మరో నాలుగైదు రోజుల్లో విత్తనాలు వస్తాయని తెలిపారు. భీమిలి మండలంలో తాటితూరు, సంగివలస, టి.నగరపాలెం, కాపులుప్పాడ, పద్మనాభంలో మద్ధి, విలాస్కాన్‌పాలెం, పొట్నూరు, బాందేవపురం, అనంతవరం, పాండ్రంగి, ఏనుగులపాలెం, ఆనందపురంలో బోని ,తర్లువాడ, భీమందొరపాలెం తదితర గ్రామాల్లో ఉడుపులు జరుగుతున్నాయని చెప్పారు.



వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు

21, 23 తేదీల్లో ఉపాధ్యాయులకు వీడియో కాన్ఫరెన్స్: ఎంఈవో

భీమునిపట్నం(రూరల్): ఉపాధ్యాయులకు విద్యాబోధన ఇతర అంశాలపై విద్యాశాఖ ఈనెల 21, 23 తేదీలలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తోందని ఎంఈవో బాలామణి తెలిపారు. ప్రతి మండలంలో ఉన్న పాఠశాలల సముదాయ కేంద్రాల్లో ఈ కాన్ఫరెన్సను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. 21న ప్రాథమికస్థాయి ఉపాధ్యాయులకు 23న ప్రాథమికోన్నత స్థాయి ఉపాధ్యాయులకు కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారని ఉపాధ్యాయులు ఆన్‌డ్యూటీపై హాజరుకావాలని ఎంఈవో బాలామణి కోరారు.

ప్రత్యేక నేత్ర వైద్య శిబిరం రేపు

భీమునిపట్నం: భీమిలి పాతబస్టాండ్‌లో ప్రభుత్వ పింఛనుదారుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఈనెల 20న నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు సంఘం అధ్యక్షుడు జి.అప్పలనరసయ్య తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే శిబిరంలో విజయనగరం పుష్పగిరి కంటి ఆస్పత్రి వైద్యాధికారులు, సిబ్బంది ఉచిత సేవలు అందిస్తారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉద్యోగ విరమణ పొందిన వారు ఈ సేవలు పొందవచ్చని తెలిపారు.



భూలోకమాత ఉత్సవాలు ప్రారంభిస్తున్న దృశ్యం

భూలోకమాత ఉత్సవాలు ప్రారంభం

ఆనందపురం: ఆనందపురంలోని భూలోకమాత ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మీసాల అప్పలనాయుడు, ఎల్‌వీ పాలెం సర్పంచ్ లొడగల రమణ, ఉపసర్పంచ్ కంచుబోయిన రమణ, మాజీ ఉపసర్పంచ్ కంచుబోయిన అప్పలరాం తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అప్పలనాయుడు మాట్లాడుతూ ఉత్సవాలను మూడు దశాబ్దాలుగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాదికూడా వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఎల్‌వీ పాలెం సర్పంచ్ రమణ మాట్లాడుతూ ఉత్సవాల్లో భక్తులందరూ పాల్గొనాలని కోరారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు కిలారి రాము, ఈగల ఎర్రయ్య, కంచిబోయిన నర్సింగరావు, లొడగల సన్యాసిరావు, అప్పలనాయుడు, గౌరి, అప్పలరాజు పాల్గొన్నారు.


సుశిక్షితులైన మానవ వనరులతోనే

విద్యుత్ పంపిణీ నష్టాల తగ్గింపు

ఇంధన పొదుపు, సంరక్షణ జాతీయ సదస్సులో వక్తలు

పాల్గొన్న 25 రాష్ట్రాలు, 5 కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): సుశిక్షితులైన మానవ వనరులతోనే విద్యుత్ పంపిణీ నష్టాలు తగ్గించగలమని వక్తలు అన్నారు. ఇంధన పొదుపు, సంరక్షణ అనే అంశంపై దేశంలో 25 రాష్ట్రాలు, 5 కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతినిధులతో విశాఖ పట్నంలో ఏర్పాటు చేసిన జాతీయ సదస్సు శనివారం ముగిసింది. దీనికి హాజరైన పలువురు నిపుణులు విలువైన సూచనలు చేశారు.



త్వరలో బిల్డింగ్ కోడ్

దేశంలో త్వరలోనే బిల్డింగ్ కోడ్ అమలు చేయనున్నాము. కొత్తగా నిర్మించే భవనాలు ఇంధన వినియోగం పరంగా ఏ విధంగా వుండాలనే దానిపై మార్గదర్శకాలు ఇస్తాం. ఎనర్జీ ఆడిట్ జరిగేలా చూస్తాము. దీనిని పట్టణాభివృద్ధి ప్రజా పనుల శాఖ పరిధిలోకి తీసుకువస్తాం. పాఠశాలల్లోను ఇంధన పొదుపుపై అవగాహన కార్యక్రమాలు ప్రారంభిస్తాం. ప్రకటించారు. అక్కడి నుంచి విద్యార్థులు ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు చెబితే తప్పకుండా అనుకున్న లక్ష్యాలు సాధించ గలుగుతాం.

అభయ్ భాక్రే, డైరెక్టర్ జనరల్, బీఈఈ



హీటింగ్ అప్లయెన్స్‌స్‌పై దృష్టి

మేఘాలయ రాష్ట్రం చాలా చిన్నది. అక్కడ అంతా కలిసి 32 లక్షల మంది జనాభా వుంటారు. 70శాతం అడవులే వున్నాయి. అక్కడ ఎల్ఈడీ బల్బులు దొరకడం కష్టంగా వుంది. డిమాండ్‌కు తగినంత సరఫరా లేదు. హీటింగ్ అప్లయెన్సెస్ మీద బీఈఈ దృష్టి సారించాలి. వాటిలోను స్టార్ రేటెడ్ పరికరాలు తయారు చేసేలా ప్రోత్సహించాలి.

ఎంఎస్.రావు, ప్రిన్సిపల్ సెక్రటరీ, మేఘాలయ

భారత ఇంధన శాఖ చాలా శక్తిమంతమైనది



ప్రపంచంలో భారతదేశం ఇంధన శాఖ చాలా శక్తిమంతమైనది. విశాఖపట్నంలో హుద్‌హుద్ తుపాన్ వచ్చినపుడు కేవలం రోజుల వ్యవధిలో సరఫరా పునరుద్ధరిం చారు. విద్యుత్ సరఫరా సక్రమంగా జరగాలంటే ప్రతి గ్రామానికి ఒక లైన్‌మెన్ వుండాలి, మన వద్ద 15 గ్రామాలకు ఒకరు మాత్రమే వున్నారు. శిక్షణ పొందిన వారు వుంటే పంపిణీ నష్టాలు బాగా తగ్గించగలుగుతాం. విద్యుత్‌వ్యయంలో కేవలం 20 శాతమే జీతాలు, ఇతర వ్యయాలకు ఖర్చు చేస్తున్నారు. మిగిలిన 80శాతం ఒప్పందాల మేరకు చెల్లింపులు జరుగుతున్నాయి. కొనుగోళ్ల వ్యయం తగ్గించాలి, వాస్తవాలకు దగ్గరగా ధరలు వుండేలా చూడాల్సిన బాధ్యత వుంది. పొదుపు, సమర్థతకే బీఈఈ పరి మితం కాకూడదు కాలుష్యం తగ్గింపుపైన దృష్టి సారిం చాలి, ఈ విషయంలో పార్లమెంటుకు సూచనలు చేయాలి.

జస్టిస్ భవానీ ప్రసాద్, ఏపీఈఆర్‌సీ చైర్మన్



రూ.4 కోట్లు ఆదా

దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువగా ఇంధన సంరక్షణ పథకాలు అమలవుతున్నాయి. ఈవిష యాలు ఇతర రాష్ట్రాల వారు తెలుసుకో వాలనే ఉద్దేశంతోనే సదస్సు విశాఖపట్నంలో ఏర్పాటు చేశాం. జీవీఎంసీలో వేసిన ఎల్ఈడీ వీధిదీపాల వల్ల ఏడాదికి రూ.4 కోట్లు ఆదా అవుతోంది. దేశంలో ఏపీ తరువాత రాజస్థాన్, గుజరాత్ ఇలాంటి పథకాలు చేపడుతున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ దేశానికే ఆదర్శవంతంగా వుంది.

చంద్రశేఖర రెడ్డి, సీఈవో, ఏపీ ఇంధన సంరక్షణ సమితి



ఏడాదికి రూ.200 కోట్ల పొదుపు

ఏపీ ఈపీడీసీఎల్ ఇంధన పొదుపులో అగ్రస్థానంలో వుంది. విశాఖలో 90వేల ఎల్ఈడీ వీధిదీపాలను ఏర్పాటు చేశాం. 40లక్షల గృహాలకు 80 లక్షల ఎల్ఈడీ బల్బులను సరఫరా చేశాం. విద్యుత్‌ను పొదుపు చేసే వ్యవసాయ పంపు సెట్లను రాజానగరంలో 3,500 పంపిణీ చేశాము. వీటి వల్ల 30శాతం విద్యుత్ ఆదా అవుతోంది. ఈపీడీసీఎల్ పరిధిలో 400 మిలియన్ యూనిట్లు ఆదా అవుతోంది. దీని వల్ల ఏడాదికి రూ.200 కోట్లు మిగులుతోంది.

ఎంఎం.నాయక్, ఈపీడీసీఎల్ సీఎండీ

అనర్హులకు పట్టాభిషేకం!

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ భూముల్లో (వంద గజాలలోపు) ఎంతోకాలంగా నివాసం వుంటున్న పేదలకు పట్టాలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నగర పరిధిలో తొలి విడత 30,686 మంది లబ్ధిదారులకు 19.05 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించింది. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ఈ భూముల విలువ సుమారు రూ.4,763 కోట్లు. రెండో విడత 21,225 మందికి 16.04 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన భూమికి పట్టాలు పంపిణీ చేసింది. వాటి విలువ సుమారు రూ.3,606 కోట్లు. మొత్తం ఏడు నియోజకవర్గాల్లో 51,911 మంది నిరుపేదలకు ప్రభుత్వం పట్టాలు అందజేసింది.

జీవో ఏం చెబుతోందంటే...

2014 జనవరి ఒకటికి ముందు పేదలు ఆక్రమించు కున్న భూములను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం జీవో నంబర్ 296ను జారీచేసింది. ఈ జీవో ప్రకారం స్థలాలను ఆక్రమించుకున్నవారు ఇంటి పన్ను, విద్యుత్ బిల్లు ఆధారంగా ఈ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకుంటే..ప్రైవేటు ఏజెన్సీ వ్యక్తులు వచ్చి జియో ట్యాగింగ్, సర్వే నంబర్లు, ఆధారాలు పరిశీలించి రెవెన్యూ అధికారులకు నివేదిక సమర్పిస్తారు. వాటిని వీఆర్వో, ఆర్డీవో ఆమోదించాక పట్టాల జారీ మొదలవుతుంది. ఇక్కడే నాయకులు, అధికారులు చక్రం తిప్పారు.

ఖాళీ భూములను క్రమబద్ధీకరించారు

నగరంలోని అనేక ప్రాంతాల్లో ఖాళీ భూములకు సైతం పట్టాలు మంజూరు చేసేశారు. రాజకీయ పలుకుబడి వున్నవారికి, ప్రజాప్రతినిధులకు అనుచరులుగా వున్నవారికి రూ.లక్షల విలువ చేసే ప్రభుత్వ భూములను ధారాదత్తం చేశారు. పార్టీ కోసం కష్టపడేవారికి పదవుల కంటే..ఇలా ఆర్థిక లాభం చేకూరిస్తే జీవితకాలం గుర్తుంచుకుంటారని భావించారో.. ఏమో...పట్టాల మంజూరులో కొంతమంది నేతలు అడ్డగోలుగా వ్యవహరించారు. ఖాళీ స్థలాలకు సమీపంలోని ఇంటి పన్నులు, విద్యుత్ బిల్లుల జెరాక్సులు జత చేసి, జియో ట్యాగింగ్ చేసే ప్రైవేటు సిబ్బందికి ముడుపులు సమర్పించి పట్టాలు మంజూరయ్యేలా చేశారు. ఈ వ్యవహారంలో అధికార పార్టీ నేతలు, వారి బంధువులు భారీగా లాభపడ్డారు. కొన్ని ప్రాంతాల్లో విపక్షాల నేతలు కూడా రెవెన్యూ సిబ్బంది సహకారంతో పట్టాలు తెచ్చుకోగలిగారు.



నాలుగు రోజుల్లో వెలసిన షెడ్డు..

ఇక భూములేం మిగులుతాయి?

విశాఖ లాంటి స్మార్ట్ సిటీలో ప్రభుత్వ భూములన్నీ ఇలా అడ్డగోలుగా పంచుకుంటూపోతే రాబోయే రోజుల్లో అంగుళం స్థలం కూడా మిగలదు. పేదల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం జారీచేసిన జీవోను సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులే తమ వారికోసం దానికి తూట్లు పొడుస్తుంటే...ఇక ప్రభుత్వ స్థలాలకు ఎవరు రక్షణ కల్పిస్తారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇప్పటివరకు జారీచేసిన పట్టాలకు సంబంధించి సమర్పించిన డాక్యుమెంట్లను పూర్తిస్థాయిలో నిజాయితీ గల వ్యక్తులతో పరిశీలన చేయించగలిగితే ఎన్నో అడ్డగోలు వ్యవహారాలు వెలుగుచూస్తాయనడంలో సందేహం లేదు.

కల్యాణ మండపం కోసం..

గ్రేటర్ విశాఖ 46వ వార్డు వెదురువానిపాలెంలో సుమారు రూ.80 లక్షల విలువైన 500 గజాల ప్రభుత్వ స్థలాన్ని గత ప్రభుత్వ హయాంలో కల్యాణ మండపం కోసం కేటాయించారు. స్థానికుల కథనం ప్రకారం ఆ స్థలం సర్వే నంబర్ 12/7బిలో వుండగా, అదే స్థలానికి ముగ్గురు వ్యక్తుల పేరిట ఇటీవల పట్టాలు మంజూరుచేశారు. ఆ పట్టాల్లో సర్వే నంబర్ 17/1, 17/3గా పేర్కొన్నారు. వాస్తవానికి ఇక్కడ ఎటువంటి కట్టడాలు గతంలో లేవు. కొన్నేళ్ల క్రితం కొన్ని పాకలు వేసి వదిలేశారు. వాటికి ఎటువంటి ఆస్తి పన్నుగానీ, విద్యుత్ కనెక్షన్ గానీ లేవు. మరి అటువంటి స్థలానికి పట్టాలు ఏ విధంగా మంజూరుచేశారో అధికారులకే తెలియాలి. పైగా పట్టాలు పొందినవారు అధికార పార్టీ నేతలతో సన్నిహిత సంబంధాలు కలిగివున్నవారు. అంతేకాకుండా..ప్రభుత్వ ఉద్యోగాలు, వ్యాపార, వాణిజ్య సముదాయాలు వున్నవారు కావడం గమనార్హం. దీనిపై స్థానికులు కొందరు ఫిర్యాదుచేస్తే..అధికారులు చర్యలకు మీనమేషాలు లెక్కిస్తున్నారు. దీంతో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేశారు. అయినప్పటికీ చర్యలు లేకపోవడంతో మళ్లీ ఫిర్యాదు చేస్తే..ఆ అధికారి అన్న మాటలు విని విస్తుపోయారు. 'ఆ విషయంలో అయితే మీ ఎమ్మెల్యేను కలవండి. మా వద్దకు రావద్దు' అని స్పష్టంగా చెప్పారని ఫిర్యాదుదారులు వాపోయారు. గత వారం వరుసగా నాలుగు రోజులు సెలవులు రావడంతో ఆ స్థలంలో షెడ్డు నిర్మించేశారు. అలాగే వేపగుంట సర్వే నంబర్ 22లోనూ అదేవిధంగా ఖాళీ స్థలాలకు పట్టాలు మంజూరుచేశారు. ఆయా స్థలాల్లో ఇటీవలే నిర్మాణాలు చేపట్టారు. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ప్రతి వార్డులోనూ ఈ విధంగా పలుకుబడితో పట్టాలు పొందిన వారి వివరాలు లెక్క తీస్తే..అధికారులకే కళ్లు బైర్లు కమ్ముతాయని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

ఇదో రకమైన కుంభకోణం..

విశాఖలో భూ కుంభకోణాలు అనేక కోణాల్లో వెలుగుచూస్తున్నాయి. రికార్డుల ట్యాంపరింగ్‌తో పాటు ప్రభుత్వ జీవోలను ఆధారంగా చేసుకుని భూకుంభకోణాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా ఈ అక్రమాలపై విచారణ చేపట్టి అడ్డగోలుగా పొందిన పట్టాలను రద్దు చేయకుంటే..విశాఖలో ఖాళీ భూములు మిగలడం కష్టం.



సర్వే అధికారులతో మాట్లాడుతున్న ఇరువాడ రైతులు

జాతీయ రహదారి సర్వేను

అడ్డుకున్న ఇరువాడ రైతులు

పరిహారం విషయం తేల్చాకే సర్వే చేయాలంటూ డిమాండ్

మూడు రెట్లు పరిహారం చెల్లించాలని కోరిన రైతులు

సర్వే చేయకుండానే వెనుదిరిగిన అధికారులు

సబ్బవరం,రూరల్: అనకాపల్లి-ఆనందపురం జాతీయ రహదారి ఆరు రోడ్ల విస్తరణకు శుక్రవారం ఇరువాడ గ్రామంలో చేపట్టిన సర్వేను రైతులు అడ్డుకున్నారు. పరిహారం సంగతి తేల్చాకే భూములను సర్వే చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా భూములు కోల్పోయిన రైతులకు పరిహారంగా ఒకటికి మూడు రెట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ సాగు భూములకు గ్రామానికి మధ్యగా హైవే నిర్మాణం జరుగుతున్నందున పొలాల్లోకి వెళ్లేందుకు డైవర్షన్ కాని, వంతెన కాని ఏర్పాటు చేయాలని కోరారు. సరుగుడు తోటకు పరిహారం ఇవ్వడం లేదని అధికారులు చెబుతున్నారని, ఇరువాడలో రైతులు అధిక విస్తీర్ణంలో తోటలు వేసినందున వాటికి కూడా సరైన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సర్వే పూర్తి చేసిన తరువాత డిమాండ్లు పరిష్కరిస్తారన్న నమ్మకం లేదని, తక్షణమే పరిహారం సంగతి తేల్చి స్పష్టమైన హామీ ఇచ్చిన తరువాతే సర్వే చేయాలని గ్రామ సర్పంచ్ బలిరెడ్డి ఎర్నాయుడు, రైతులు అప్పారావు, సత్యం, గెద్దం సూర్యనారాయణ, ఉల్లి పెంటయ్య తదితరులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్-16 సర్వే డీటీ డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు పనులు అడ్డుకున్నందున సర్వే విరమించామన్నారు. విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియచేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ భాస్కరరావు, సర్వేయర్ హరీష్, ఎల్ఎస్.నాయుడు, రైతులు దాడి నర్సింగరావు, దాడి గోపాల్, గెద్దం బంగారయ్య, సియాద్రి అప్పారావు, నెల్ల కొండలరావు,గొర్లి సింహాచలం, సన్నిబాబు, సైదు నాయుడు పాల్గొన్నారు.

గీతం పరిశోధకురాలికి యూరోపియన్ అవార్డు



శాంతిలత

సాగర్‌నగర్: గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బయో కెమిస్ట్రీ బయోఇన్ఫర్మేటిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శాంతి లత పొందంగి ప్రతిష్ఠాత్మక యూరోపియన్ అవార్డుకు ఎంపికయ్యారు. యూరోపియన్ మాలిక్యులర్ బయాలజీ ఆర్గనైజేషన్ డాక్టర్ శాంతి లతను బర్సరీ అవార్డుకు ఎంపిక చేసినట్టు ప్రకటించింది. డాక్టర్ శాంతి లత రొమ్ము కేన్సర్‌పై రెండు విశిష్టమైన కేన్సర్‌సెల్‌లైన్స్‌ను పరిశోధనలో గుర్తించారు. సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు క్రొయేషియాలో జరగనున్న అంతర్జాతీయ సదస్సులో డాక్టర్ శాంతిలత స్టెమ్‌సెల్ ఇన్ బ్రెస్ట్ కేన్సర్ స్టెమ్‌సెల్స్ అంశంపై అధ్యయన ఫలితాలను వెల్లడించనున్నారు. మనదేశం నుంచి యూరోపియన్ అవార్డుకు ఎంపికైన ఏకైక పరిశోధకురాలు శాంతి లత. ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి శాంతిలతను అభినందించారు.

భజన గురువుల రెండో విడత శిక్షణ ప్రారంభం



సింహాచలం: భజన గురువుల శిక్షణ రెండో విడత శుక్రవారం సింహగిరి నృసింహ మండపంలో ప్రారంభమైంది. హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమరసత సేవా ఫౌండేషన్‌కు చెందిన ప్రత్యేక శిక్షకులు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన భజన గురువులకు శిక్షణ ప్రారంభించారు. ఈ శిక్షణలో అనకాపల్లి, కశింకోట, కె కోటపాడు, నర్సీపట్నం గ్రామీణ ప్రాంతాల్లోని భజన గురువులు తొలి రోజు 20మంది పాల్గొన్నారు. పాల్గొన్న భజన గురువులకు రవాణా ఖర్చుల నిమిత్తం రోజుకు రూ.100లు చొప్పున, శిక్షణ ఇచ్చిన ప్రత్యేక అధ్యాపకులకు నెలకు రూ.15వేలు చొప్పున దేవాదాయ శాఖ అందజేస్తుంది.

ఘనంగా ఎన్ఎస్‌టీఎల్ ల్యాబ్ రైజింగ్ డే

ఎన్ఏడీ జంక్షన్ : ఎన్ఎస్‌టీఎల్ 48వ ల్యాబ్ రైజింగ్ డే వేడుకలను శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తూర్పు నావికా దళం చీఫ్ వైస్ అడ్మిరల్ హెచ్ సీఎస్ బిస్త్ జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్‌టీఎల్ సాధించిన విజయాలను కొని యాడారు. ఎన్ఎస్‌టీఎల్ సంచాలకులు ఓఆర్ నందగోపన్ మాట్లాడుతూ ఎన్ఎస్‌టీఎల్ అభివృద్ధికి కారణమైన శాస్త్రవేత్తలు, ఉద్యోగుల కృషిని అభినందించారు. ల్యాబ్ రైజింగ్ డే సంద ర్భంగా శాస్త్రవేత్తలకు, ఉద్యోగులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు ఎన్ఎస్‌టీఎల్ ప్రథమ మహిళ లలితానందగోపన్ బహుమతులు అందజేశారు. ఎన్ఎస్‌టీఎల్ ల్యాబ్ సైంటిస్ట్ ఆఫ్ ది ఇయర్ అవార్డును వీవీఎస్ భాస్కరరాజు, బోది సత్యరావు అందుకున్నారు.



జ్యోతి ప్రజల్వన చేస్తున్న బిస్త్

'సీఎస్ఆర్ ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేయాలి'

మహారాణి పేట: కేజిహెచ్‌లో నిర్మి స్తున్న సీఎస్ఆర్ ప్రాజెక్టు పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పనులను పరిశీలిం చారు. రెండో దశ నిర్మాణా పనులకు కా వల్సిన నిధుల కోసం త్వరలో సమావే శం ఏర్పాటుచేయాలని సూపరింటెండ్‌కు సూచించారు. అనంతరం ఆస్పత్రిలోని మెడాల్ డయాగ్నసిస్ కేంద్రంలో తన కుడి భుజానికి ఎంఆర్ఐ స్కాన్ చేయించుకున్నారు.


స్కాన్ చేయించుకున్న కలెక్టర్

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్‌గా హైమావతి

అక్కయ్యపాలెం: రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నేచర్ క్రియాశీలత సంస్థ కార్యదర్శి గంటా హైమావతి నియ మితులయ్యారు. ఈ మేరకు ఆ శాఖ ముఖ్యకార్యదర్శి సునీత ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా ఇతర సభ్యులుగా వివిధ జిల్లాల కు చెందిన పీవీవీ ప్రసాద్, వీఎస్‌వీ కృష్ణాకుమార్, వి.గాంధీబాబు, కేశలి అప్పారావు, వై.రాజేశ్వరమ్మ, పి.పద్మలత నియమితులయ్యారు.

విభిన్న ప్రతిభావంతులకు వసతి గృహాల్లో ప్రవేశాలు

అక్కయ్యపాలెం : విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న వసతి గృహాల్లో వికలాంగ విద్యార్థులకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామని ఆ శాఖ సహాయ సంచాలకుడు పి.వెంకటేశ్వరరావు తెలిపారు. పెందుర్తి, పెదవాల్తేర్‌లోని వసతి గృహాల్లో ఒకటి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న విభిన్న ప్రతిభావంతులకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన వారు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆసక్తి కలిగిన వారు ధృవపత్రాలతో ఆయా వసతి గృహాల వార్డెన్లను సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 94903 86003, 98853 95671 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

22, 23న హౌసింగ్ బోర్డు ఇళ్లు, స్థలాల వేలం

వెంకోజిపాలెం: హౌసింగ్‌బోర్డు ఆధీనంలో ఉన్న ఇళ్లు, స్థలాలకు సం బంధించి ఈ నెల 22, 23 తేదీల్లో వేలంపాట నిర్వహిస్తున్నామని సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.నరసింహామూర్తి తెలిపారు. హెచ్‌బీ కాలనీ జంక్ష న్ వద్ద ఉన్న సంస్థ కార్యాలయంలో వేలం పాట జరుగుతుంది. పెందుర్తి దరి కృష్ణరాయపురం, మధురవాడలోని 12 ఎంఐజీ, హెచ్ఐజీ ఇళ్లకు 22వ తేదీన, అదేవిధంగా పెందుర్తి దరి కృష్ణరాయపురం, మధుర వాడ, పోతినమలయ్యపాలెం ప్రాంతాలలోని 12 ఖాళీ స్థలాలకు 23న వేలం నిర్వహిస్తారు. ఆసక్తి ఉన్నవారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏపీ హౌ సింగ్ బోర్డు, విశాఖపట్నం పేరిట తీసిన రూ.25 వేల డీడీతో వేలంలో పాల్గొనాలని కోరారు. వివరాలకు డీఈలు 98499 08838, 96522 34011 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

CLASSIFIEDS

BEATY CARE

★ **Shades బ్యూటీపార్లర్** బ్యూటీషియన్ కోర్సు నేర్పించి జాబ్ ఇప్పించబడును. ఆపరేషన్ లేకుండా హెయిర్ అమర్చబడును, థెరపి కోర్సు నేర్పబడును @ 8008100418

AJV_3385

BUSINESS OFFER

LOANS

★ DHPPL NBFC Company registered by RBI .Provides Agriculture, Business, Project, Personal, Education, Mortgage Loans, **Contact:7087000606**

AJH_281

బంగారం కొనబడును

బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును (స్పాట్ పేమెంట్, నోచార్జెస్), Cont: 8790624566.

AJC_397076

ELECTRONICS

TV REPAIRS

★ **ఒక్క ఫోన్ కాల్‌తో** మీ ఇంటివద్దనే Ex. ఇంజనీరుచే TV, LCD, LED, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్స్, స్పాట్ రిపేరు 3 Yrs. వారంటీ, *Old TV's, LED's, LCD's కొనబడును. S.S.V ఎలక్ట్రానిక్స్ ✆ 9394235623, 9291488856

AJV_394573

MOSQUITO SCREENS

★ **Netlon / Fiber** Mesh @ 17.90 Alluminium Frame, Rollupsliding Mesh with Saint Gobain / SS Mesh also available. Cont.: 9849112328

AJV_383989

REAL ESTATE

FLATS FOR SALE

★ **1 BHK** MIG Flat at APHB Colony, Pedagantyada First Floor Flat for Sale and Ready for occupation. Cont.: 81437 62449

AJV_394670

★ **2 & 3 BHK** All facings, under construction, Ready to Occupy flats available. Madhurawada, Kommadi, PM Palem, Sagarnagar. 80% Loan available. Cont: 9849741114, 9966584353.

AJV_394737

★ **Hyd - Banjara Hills** (R.No.10) 3 BHK 2000 sft. N/F, G/F with cupboards. 29 yrs. Old @ Naveen Nagar, Taj Krishna Hotel Beside Rs. 75 Lakhs. Ph: 9885180930

AJV_394617

HOUSE FOR SALE

★ **Individual House** LIG, PM Palem, N/F, Newly Construction with Pillars, Ground & First Floor, 2 B/R with Borewell (No Mediators). Cont.: 9703668200

AJV_394582

PLOT FOR SALE

★ **సబ్బవరం, కొత్తవలసకు** దగ్గరలో కేవలం రూ.2.99/- లక్షలకే అన్ని సదుపాయాలతో గోల్డ్‌స్టార్ జంక్షన్ వద్ద వుడా అనుమతులతో ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకు లోను. సంప్ర॥ 7780217788

AJV_403152

☞ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సెల్ : **95051 83218**

AJB_427

PLOTS IN EMI SCHEME

MONTHLY INSTALMENTS available for Plots in well developed Gated Community Layout attached to Petro, IMU, MIT and other upcoming Universities at Educational Hub, Sabbavaram

73311 67847

LEASE / RENT

★ **శీలానగర్,** వేంకటేశ్వర కాలనీలో 10,000Sft., E/F స్కూల్స్, కాలేజి, హాస్టల్స్, హాస్పటల్స్, బ్యాంక్స్ & ఏదైనా కమర్షియల్ కొరకు ఇవ్వబడును. ✆ 9000329777

AJV_394677

COMMERCIAL

★ **Anakapalle** New Building available Rent for Shops, Showrooms, Offices, Banks with Lift & Parking each floor 2800 sft. Total 4 Floors. Near Main Road Jn., Anakapalle. Cont.: 09884671909

AJV_394675

SITUATION VACANT

WANTED

★ **హార్డ్‌కోర్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.** కనీసం 1 సం. అనుభవం మరియు లైట్ వెహికల్, హెవీ వెహికల్ డ్రైవర్స్ అర్జెంటుగా కావలెను. సంప్ర : 9849215462.

AJV_ 394572

ఆర్మీలో ఉద్యోగాలు

★ October లో జరిగే Army CRPF, CISF, BSF, SSB, Railway Police Selection Job Coaching ఇవ్వబడును. Ground Test Fail అయితే Fee Return. Qual : 10th Pass, Age : 17 1/2 Yrs. Soldier Defence Academy, Kazipet, Wgl. Cell : 9000271451

AJW-5943

GULF కి అర్జంట్ జాబ్స్

C/M ENG/SUP/ సర్వేయర్స్/ PRO. మేనేజర్స్, అక్కౌంటెంట్స్, Chefs, సేఫ్టీ ఆఫీసర్స్, సేల్స్ ఎక్స్‌క్యూటీస్, FAB/Mach - సూపర్‌వేజర్స్, టర్నర్స్, వెల్డర్స్, మెసన్స్, డీజిల్/ పెట్రోల్/ AC/ హైడ్రోలిక్ / మెకానిక్స్, L/H డ్రైవర్స్, ఎలక్ట్రీషన్స్, M/F నర్సస్, టైలర్స్, ప్లంబర్స్, పెయింటర్స్, కంప్యూటర్ Opts. All Jobs కి వెంటనే సంప్ర॥ SRK ఎంటర్‌ప్రైజస్, 9849598927

AJD:

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

For Classifieds Contact : 9985406698













ఇంట్లో పూలహంగులు

భలే మంచి పూలకుండీలు

- ఇంటి అందాన్ని రెట్టింపుచేస్తున్న వైనం
- చిన్నా, పెద్దవాటికి భలే క్రేజీ
- అందంతోపాటు ఆహ్లాదం కోసం వినియోగం
- ఖర్చుకు వెనుకాడకుండా కొంటున్న వినియోగదారులు

ఇల్లు చిన్నదైనా, పెద్దదయినా ఇంటీరియర్ అందంగా ఉండాలని ఇప్పుడు ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇళ్లతోపాటు వ్యాపార సంస్థలు, హోటళ్లు, సినిమా థియేటర్లు, కార్యాలయాలు, ఆసుపత్రులు, ఆలయాల్లో పూలకుండీలు ఒక భాగమై పోయాయి. ఒకప్పుడు ఇంటి బయట వినియోగించే ఫ్లవర్ వాజ్‌లు ఇప్పుడు ఇంటిలోపల భాగమైపోయాయి. హాల్, బెడ్‌రూంలతోపాటు వంటగదుల్లోనూ అలంకరణకు వాడుతున్నారు. చిన్నసైజు మొక్కలు వేసి పచ్చదనంతో నింపుతున్నారు. - జగదాంబ సెంటర్

ఇల్లు ఎంత ఖరీదుదైనా ఇంటీరియర్ డెకరేషనే ఇంటికి అందం తెస్తుంది. ఒకప్పుడు రంగుల హంగుల హంగులు, ఫర్నీచర్ తప్ప మరో వస్తువుపై దృష్టిసారించే వారు కాదు. కానీ మారిన ట్రెండ్‌లో ఇప్పుడు ప్రతి ఒక్కరూ ఇంటీరియర్‌పై దృష్టిసారిస్తున్నారు. ఈ డెకరేషన్‌లో పూలకుండీలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఒకప్పుడు ఎర్రమట్టితో చేసినవి, నలుపు రంగు పూల కుండీలు ఉండేవి. తర్వాత పింగాణీ పూల కుండీలు వచ్చాయి. అనంతరం ప్లాస్టిక్, గాజు ఫ్లవర్ వాజ్‌లు కూడా మార్కెట్‌ను ఏలాయి. నేడు వాటికి బిన్నంగా వివిధ రకాల డిజైన్లతో చిన్నవి నుంచి అతి భారీ పూల కుండీలు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. ప్లాస్టిక్ ఫైబర్‌తోపాటు గాజువి కూడా మార్కెట్‌లో లభ్యమౌతున్నాయి. వివిధ రంగులతోపాటు మనుషులు ముఖాలు, జంతువులు, పక్షుల ఆకారాలు, వివిధ డిజైన్లతో మార్కెట్లలో దొరుకుతున్నాయి. ఇవి చూడగానే ఔరా అనిపించేలా ఉండడంతోపాటు ఇంటికి మరింత అందాలు తెస్తున్నాయి. మరి కొన్ని చోట్ల మనిషి ఎత్తులో ఫ్లవర్ వాజ్‌లు దర్శనమిస్తున్నాయి. పూర్వం ఇంట్లో భారీ సైజు గోదాములు ఉండేవి. నేడు ఫ్లవర్ వాజ్‌లు వాటిని తలపింప చేస్తున్నాయి. ఇళ్లు, హోటళ్లు, ఆసుపత్రులు, వ్యాపార సంస్థలు, ఆలయాలు వద్ద వీటిని ఏర్పాటు చేస్తున్నారు.






ఆహ్లాదకర చిహ్నం

ఇంటి బయట కంటే లోపల ఉంచే ఫ్లవర్ వాజ్‌లు ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టిస్తాయి. చూసేందుకు చిన్నసైజు మొక్కలే అయినా కొన్ని ఎండతో పనిలేకుండా నీడలోనే ఎదుగుతాయి. రోజూ కాస్త నీరు పోస్తే సరిపోతుంది. చల్లని వాతావరణంలో ఇవి బాగానే ఉంటాయి. మరికొన్ని ప్లాస్టిక్ మొక్కలు కూడా ఇంటీరియర్‌లో ఉపయోగిస్తున్నారు. అందమైన ఫ్లవర్ వాజ్‌లో పచ్చని మొక్కలు, పువ్వులు ఉంచుతున్నారు. ఇవి నిజమైన మొక్కలు తలపింపజూస్తూ ఎంతో అందాన్నిస్తున్నాయి. మార్కెట్‌లో రూ.100 నుంచి వేలాది రూపాయల ఖరీదు చేసే ఫ్లవర్‌వాజ్‌లు అందుబాటులో ఉన్నాయి.











ఖర్చుకు వెనుకాడడం లేదు



ఎల్ఐసీ రోడ్డులో నేను పదిహేనేళ్లుగా మొక్కలు, ఫ్లవర్‌వాజ్‌లు అమ్ముతున్నాను. గతంకంటే ఇప్పుడు వీటి కొనుగోలుకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. ఇంటీరియర్ డెకరేషన్‌పై ఆసక్తి పెరగడమే ఇందుకు కారణం. చిన్న మొక్కలైనా పెద్ద ఫ్లవర్ వాజ్‌లు అడిగి మరీ కొంటున్నారు. ఖర్చు కోసం ఎవరూ వెనుకాడడం లేదు.

- **గంటా వాసు,** వ్యాపారి, ఎల్ఐసీ రోడ్డు

అందం...ఆహ్లాదం



ఫ్లవర్‌వాజ్‌లు ఇంటికి ఎంతో అందాన్ని తెస్తాయి. ఇటీవల కాలంలో ఇంటిలోపల ఉంచేందుకు మొక్కలు అందుబాటులోకి వచ్చాయి. ప్లాస్టిక్ మొక్కలు కూడా దొరుకుతున్నాయి. ఇంట్లో ఎక్కడ ఉంచినా పరిసరాలకు అందం వస్తుంది. ఓ విధంగా ఫ్లవర్ వాజ్‌లు అందంతోపాటు ఆహ్లాదం తెస్తున్నాయి.

- **కోడూరు లావణ్య**









అనుబంధాల వాకిటిలో తీపిచేదుల కలయికే ఫొటో

- జీవితాంతం మనతోపాటు నడిచే స్నేహితుడు
- గడచి పోయిన కాలాన్ని కళ్ల ముందుంచే సాధనం
- మంచి ఫొటోలు మదిని దోచేస్తాయి
- విషాద గీతికలూ హృదయాన్ని కదిలిస్తాయి
- ప్రకృతి ఆరాధకుల తొలి ప్రాధాన్యం ఫొటో

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



జ్ఞాపకం

జ్ఞాపకాల పందిరిలో జీవితకాలం సంతకం పొటో. మనిషి ఉన్నా లేకున్నా జ్ఞాపకం మాత్రం పదిలంగా ఉంటుంది. ఎప్పుడు ఎక్కడ కావాలన్నా గతాన్ని కళ్లముందుంచే సాధనం ఫొటో. కవి ప్రకృతిని ప్రేమిస్తాడు. ఫొటోగ్రాఫర్ ప్రకృతి రమణీయతను ప్రేమిస్తాడు. ఇద్దరూ భావుకులే. ఒకరు సౌందర్యాన్ని పదాలతో బంధిస్తే మరొకరు ఫొటోలతో అనుసంధానిస్తారు. రమణీయమైన దృశ్యాలు ఉంటేనే మనసును హత్తుకునే ఫొటో లభిస్తుంది. ఒకప్పుడు ఫొటోగ్రఫీ ఫ్యాషన్. ఇప్పుడు వేలాది మందికి ఉపాధి మార్గం. ప్రతి రంగంలో వలే ఫొటోగ్రఫీలోనూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వచ్చింది. కాకుంటే ఇది మంచి, చెడు రెండింటికీ దోహదపడుతోంది.

ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం

ఫొటోగ్రఫీ ఒకప్పుడు ధనికుల హాబీ. రాజులు, జమిందార్లు సరదాకోసం ఫొటోగ్రఫీని ఎంచుకునే వారు. అప్పట్లో చేతిలో కెమెరా ఉంటే ఆశ్చర్యంగా చూసే వారు. బ్లాక్ అండ్ వైట్ ఫొటో కోసం కూడా అర్రులు చాచేవారు. కాలంతోపాటు వచ్చిన మార్పుతో ఇప్పుడు ప్రతి ఒక్కరి చేతిలో తప్పనిసరి సాధనం కెమెరా. పిన్ హోల్ కెమెరాతో ఫొటోలు తీసే దశ నుంచి డ్రోన్ కెమెరాల వరకు ఈ రంగం అభివృద్ధి సాధించింది. నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.

కెమెరాల్లో ఎన్నో మార్పులు

పిన్‌హోల్ కెమెరాతో ఫొటోగ్రఫీ ప్రారంభమైంది. తొలిరోజుల్లో ఫొటో కోసం రోజుల తరబడి వేచి ఉండాల్సి వచ్చేది. ఫొటో తీశాక డార్క్‌రూంలో ఎన్‌లార్జి చేసి నలుపు, తెలుపు ప్రింట్‌లు వేసేందుకు కొంత సమయం తీసుకోక తప్పేది కాదు.. కెమికల్స్ తీవ్రత తగ్గించి ఫొటోలు డెవలప్ చేసేవారు. నలుపు, తెలుపు కాలంలో కెమెరామన్ ప్రతిభ, టెక్నిక్ తెలిసేది. చిన్నపాటి లోపం లేకుండా జాగ్రత్తపడేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది. ఈ నిరీక్షణ క్రమంగా గంటలకు తగ్గింది. క్షణాల్లో ఫొటో చేతికి వస్తోంది. నాణ్యత పెరిగినా వాటి జీవన కాలం తగ్గిపోయింది. కెమెరాల ధరలు కూడా లక్షలకు వెళ్లాయి. ప్రస్తుతం కొత్తవెర్షన్ ఫోర్ డీ కెమెరా రూ.4 లక్షల ధర పలుకుతోంది. త్వరలో 5డీ వెర్షన్ మార్కెట్లోకి రావాల్సి ఉంది.









మంచి ఉపాధి రంగం

ప్రారంభంలో రాజులు, సంస్థానాధీశులు ఫొటోగ్రఫీని హాబీగా స్వీకరించే వారు. విదేశాల నుంచి కెమెరా, ఇతర పరికరాలు తెప్పించి ఫొటోలు తీసేవారు. అప్పట్లో వేల నుంచి లక్షలు వెచ్చించే రాజులు వుండేవారు. వేటకు వెళ్లినపుడు కొందరు రాజులు, ఒక భుజాన తుపాకీ, మరో భుజాన కెమెరా వేసుకునేవారట. బొబ్బిలి రాజులు ఫొటోగ్రఫీపై తమకు వున్న మక్కువతో విశాఖలో ఫొటో షాపు ప్రారంభించారు. ఇప్పుడు రాజులు, రాజ్యాలు పోయాయి. ఫొటోగ్రఫీ మాత్రం పోలేదు. సరికదా చిన్న పల్లెటూరికి కూడా విస్తరించింది. వేల మందికి అన్నం పెడుతోంది. ఒకప్పుడు సంతలు, జాతరల్లో ఫొటోలు తీసే స్టూడియోలు వుండేవి. బ్లాక్ అండ్ వైట్ కాలంలో పెద్దగ్రామాల్లో ఫొటో స్టూడియోలు వెలిసాయి. రంగుల ప్రపంచం వచ్చిన తరువాత అక్కడ జోరు తగ్గినా వ్యాపారం మాత్రం కొనసాగుతోంది. ల్యాబ్‌లకు ఫిల్మ్‌లు తీసుకు వచ్చే దశ నుంచి చిప్ దశకు చేరుకున్నారు.

ఫొటోగ్రఫీలో రిస్క్ ఉంది

ఫొట్రొగఫీలో ఎన్నో రకాలున్నాయి. ఫ్యాషన్ అండ్ మోడల్ ఫొటోగ్రఫీ ఖరీదైంది. వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రఫీ అత్యంత ప్రమాదకరమైనదే కాకుండా సాహసోపేతమైంది. ఒక్క ఫొటో కోసం గంటలు, రోజులు వేచి ఉండాల్సి రావచ్చు. ఈ సమయంలో పురుగులు, పాములు, జంతువుల నుంచి ప్రమాదం పొంచి ఉంటుంది. చాలరోజుల క్రితం రాజస్థాన్‌లో గోర్పడే అనే ఫొటోగ్రాఫర్ గెద్దల ఫొటో తీస్తుండగా ఓ గెద్ద అతని కన్నుపై దాడిచేసింది. దీంతో అతని ఒక కన్ను చూపు పోయింది. పారిశ్రామిక, నేచర్, జనరల్ ఫొటోగ్రఫీ మరికొన్ని విభాగాలు.



ఏపీలో ఫొటోగ్రఫీ కోర్సు లేదు

ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ జెఎన్‌టీయూలో ఫొటోగ్రఫీ డిప్లొమా ఉండేది. ఇప్పుడు దానిని మూడేళ్ల డిగ్రీ కోర్సుగా అప్‌గ్రేడ్ చేశారు. కొత్త రాష్ట్రంలో మాత్రం డిప్లమో/డిగ్రీ కోర్సులు అందించే విద్యా సంస్థలు లేవు. కానీ అనేక మంది కెమెరాలు పట్టుకుని పెళ్లిళ్ల నుంచి ఫ్యాషన్ షోల వరకు హడావుడి చేస్తుంటారు.









విశాఖ స్వర్గధామం

ఫోటోలకు విశాఖ మంచి స్వర్గ ధామం. ఓ వైపు సముద్రం, మరోవైపు మైదానం, ఇంకోవైపు కొండలు ఉన్న జిల్లా ఇది. గిరిజన సంప్రదాయాలు, కాస్మపాలిటన్ కల్చర్, గ్రామీణ వాతావరణం... ఇలా మిశ్రమ కల్చర్ ఇక్కడి ప్రత్యేకత.



1930లో విశాఖ కెమెరా క్లబ్

విశాఖలో 1930 నుంచే కెమెరా యాక్టివిటీ వచ్చింది. 1930కి ముందు విశాఖ కెమెరా క్లబ్ స్థాపించారు. కొన్నాళ్లు పనిచేశాక మూత పడింది. తిరిగి 1990లో దీన్ని పునః ప్రారంభించారు. దేశంలోని ప్రాచీన క్లబ్‌ల్లో ఇది ఒకటి. ఏటా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తోంది. విశాఖలో శ్రీప్రకాష్ విద్యానికేతన్ కూడా ఏటా విద్యార్థులకు పోటీలు నిర్వహించడంతోపాటు ఈ రంగంలో నిష్ణాతులతో చర్చా గోష్టులు నిర్వహిస్తోంది.

సినిమా గైడ్




- **ఆనందోబ్రహ్మ :** విమ్యాక్స్-2, శారద, శ్రీకన్య, సత్యం (గోపాలపట్నం)
- **ప్రతిక్షణం :** శ్రీ వెంకటేశ్వర, పరమేశ్వరి (కంచరపాలెం), శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **అనబెల్ :** మెలోడి, రమాదేవి (ఇంగ్లీష్)
- **లై :** వెంకటేశ్వర, సంగం, లక్ష్మీనరసింహా స్క్రీన్-2 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)
- **నేనే రాజు నేనే మంత్రి :** జోతి, విమ్యాక్స్-3, శ్రీరామ, కామేశ్వరి (2 ఆటలు), ఊర్వశి (గోపాలపట్నం), సుకన్య (గోపాలపట్నం)
- **జయ జానకి నాయక :** విమ్యాక్స్-1, శరత్, కామేశ్వరి (2 ఆటలు), శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం)
- **ఫిదా :** జగదాంబ, కిన్నెర, సౌజన్య (గోపాలపట్నం)
- **గౌతమ్‌నంద :** లీలామహల్
- **గోకుల్ :** నిన్ను కోరి

రైతు బజార్‌లో ధరలు


ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం (కొత్తది)	48	గోరుచిక్కుడు	24
ఆగాకర	90	చేమదుంపలు	26
ఆగాకర(హైబ్రీడ్)	34	కంద	30
చిలకడదుంప	24	కాకరకాయలు	18
ఆనప	10	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటల్స్	34
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	20	బంగాళాదుంపలు	11
బెండకాయలు	26	ఉల్లిపాయలు	28
బరబాటి	32	ఉల్లిపాయలు (దేశీవాళి)	26
బీన్స్	48	టమాటా	50
బీన్స్ పిక్కలు	52	టమాటా(హైబ్రీడ్)	50
బీట్‌రూట్	22	మునగకాయలు (కిలో)	40
వంకాయలు (తెలుపు)	26	కర్రపెండలం	20
వంకాయలు (నలుపు)	26	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	36	చిక్కుడు	40
క్యారట్	24	దేవుడు చిక్కుడు	66
క్యాబేజీ	18	పచ్చబఠాని	64
క్యాబేజీ (అరకు)	19	వెల్లుల్లి	55
కాప్సికమ్	44	కాలీఫ్లవర్	32
దొండకాయలు	26	మిర్చి (నలుపు)	34
దోసకాయలు	18	మిర్చి (తెలుపు)	24
కీరదోస	18	మిర్చి (బజ్జీ)	38
		ముల్లంగి	14

చికెన్ ధరలు




	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	89.00	87.00
విత్ స్కిన్	125.00	144.00
స్కిన్ లెస్	147.00	154.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)



విశాఖపట్నం	362
విజయనగరం	366
శ్రీకాకుళం	366

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182
విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

999 @ రూ.2.55 లక్షలు

- అనకాపల్లిలో రికార్డు స్థాయి ధర
- డీటీసీ కార్యాలయంలో అదే నంబర్ రూ.1.97 లక్షలు
- గాజువాకలో ప్రభుత్వం నిర్ణయించిన ధరకే..
- ఫ్యాన్సీ నంబర్ల కేటాయింపులో మాయాజాలం
- నేడు మరిన్ని ఫ్యాన్సీ నంబర్లకు వేలం..

విశాఖపట్నం, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని మూడు రవాణా కార్యాలయాల్లో శుక్రవారం నిర్వహించిన వివిధ ఫ్యాన్సీ నంబర్ల వేలంలో క్రేజీ నంబర్ ఏపీ 31 డీజీ 0999 రూ.2.55 లక్షల రికార్డు ధర పలికింది. ఈ నంబరు కోసం పలువురు పోటీ పడడంతో అనకాపల్లి ఆర్టీవో ఏహెచ్ ఖాన్ పర్యవేక్షణలో వేలం నిర్వహించడం అత్యధిక ధర పలికింది. డీటీసీ కార్యాలయంలో ఏపీ 31 డీఎఫ్ 0999 నంబరుకు ప్రభుత్వ నిర్దేశించిన ధర రూ.50 వేలు కాగా, మొత్తం 1.97 లక్షలకు వెళ్లింది. వివిధ ఫ్యాన్సీ నంబర్ల కోసం జిల్లాలో పోటీ భారీగా వుండగా, గాజువాక ఆర్టీఏ కార్యాలయంలో మాత్రం పరిస్థితి అందుకు విరుద్ధంగా కనిపిస్తున్నది. రూ.లక్షలు పలికే నంబర్ల ఇక్కడ రెండు రోజులుగా ఒకే దరఖాస్తులతో పూర్తి కావడం వెనుక అధికారుల పూర్తి సహకారం వున్నట్టు స్పష్టమవుతోంది.

రవాణా శాఖ అధికారులు ఇటీవల చేస్తున్న సంస్కరణలు ఇక్కడ పూర్తి స్థాయిలో అమలు కావడం లేదా? అన్న సందేహం వ్యక్తమవుతున్నది. వివిధ ఫ్యాన్సీ నంబర్లను పరిశీలిస్తే.. ఈ విషయం అవగతమవుతున్నది. ఇక్కడ నిర్వహించిన పలు ఫ్యాన్సీ నంబర్లన్నీ కేవలం ఒకే దరఖాస్తుతో దక్కించుకోవడం విశేషం. గాజువాకలోని సీరీస్ ఏపీ 31 డీహెచ్ 0999 నంబరు ప్రభుత్వం నిర్దేశించిన ధరకే వాహనయజమాని దక్కించుకోవడం గమనార్హం. అదే నంబరు కోసం వాహన యజమానులు భారీగా ఎగబడతారు. ఎన్ని లక్షలు వెచ్చించైనా దక్కించుకునేందుకు ఆసక్తి చూపుతారు. శుక్రవారం నాడు నిర్వహించిన వేలంలో అదే నంబరు డీటీసీ కార్యాలయంలో 1.97 లక్షలకు, అనకాపల్లిలో రూ.2.55 లక్షలకు వెళ్లడమే అందుకు నిదర్శనం. గురువారం రవాణా శాఖ ప్రధాన కార్యాలయంలో 0009 నంబరు కోసం ఇద్దరు ఎంపీలు పోటీ పడగా చివరి క్షణంలో ఒకరు డ్రాప్ కావడంతో సింగిల్ దరఖాస్తుతో దక్కించుకోగలిగారు. అలాగే గాజువాక ఆర్టీఏ కార్యాలయంలో ఫ్యాన్సీ నంబర్లు 1111, 1116, 2222, 2799, 3636, 3699, 4567 నంబర్లను ఒకే దరఖాస్తుతో దక్కించుకోవడం విశేషం. శనివారం నిర్వహించే వేలంలో ఏ మేరకు అధికారులు చక్రం తిప్పుతారో వేచి చూడాలి.

మూడో రోజు రూ.7.6 లక్షల ఆదాయం..

డీటీసీ కార్యాలయంలో నిర్వహించిన వివిధ ఫ్యాన్సీ నంబర్ల ద్వారా రూ.7.6 లక్షల ఆదాయం లభించింది. ఏపీ 31డీఎఫ్ 0999 నంబరుకు అత్యధికంగా 1.97 లక్షల ధర పలికింది. అలాగే 1111 నంబరు రూ.1.38 లక్షలకు, 3366 నంబరు రూ.61,300కు, 2222 నంబరు రూ.70,500కు, 2799 నంబరు రూ.46 వేలకు, 4545 నంబరు రూ.45 వేలకు, 3699 నంబరు 37,400కు 4444 నంబరు రూ.30 వేలకు, 1116 నంబరు రూ.20 వేలకు వేలం ద్వారా కేటాయించారు. మొత్తం 16 నంబర్ల ద్వారా ఈ ఆదాయం సమకూరింది. గాజువాకలో పది నంబర్లకు వేలం నిర్వహించగా అత్యల్పంగా 2.5 లక్షల ఆదాయం లభించింది.

పోలీసు బందోబస్తు...

గురువారం ఫ్యాన్సీ నంబర్ల కోసం ఇరు వర్గాలు కార్యాలయంలో కేకలు వేసుకోవడంతో ఎయిర్‌పోర్టు జోన్ పోలీసులు అప్రమత్తమయ్యారు. గొడవలకు తావు లేకుండా శుక్రవారం పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే ఘర్షణలకు తావులేదని డీటీసీ ఎస్.వెంకటేశ్వరరావు స్పష్టం చేయడంతో కొంత సమయం తర్వాత వెనుదిరిగారు.

నేడు వేలం వేయనున్న నంబర్లు..

9999, 5555, 6666, 7777, 8888, 3456, 4455, 4599, 5678, 6336, 6633, 6789, 7227, 7722, 8118, 8811, 9009, 9099 శనివారం ఫ్యాన్సీ నంబర్లు అధికంగా వుండడంతో పోటీ తీవ్రంగా వుండే అవకాశాలు వున్నాయి. ఈ లెక్కన శనివారం రికార్డు స్థాయి ఆదాయం లభించే సూచనలు కనిపిస్తున్నాయి.

డబ్బు డిమాండ్ చేస్తున్నాడని చంపేశారు



పోలీసులు అరెస్టు చేసిన ముగ్గురు నిందితులు

- యువకుడి హత్య కేసులో ముగ్గురి అరెస్ట్
- గంజాయి లావాదేవీలే సంఘటనకు కారణం
- మరికొంతమంది అనుమానితులపై నిఘా: ఏఎస్పీ

నర్సీపట్నం, ఆగస్టు 18 : విశాఖ జిల్లా నర్సీపట్నం నడిబొడ్డున ఈనెల 14వ తేదీ సాయంత్రం జరిగిన మాదల రఘువర్మ అనే యువకుడి హత్య కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను పోలీసులు శుక్రవారం సాయంత్రం అరెస్టు చేశారు. నర్సీపట్నం ఏఎస్పీ ఐశ్వర్య రస్తోగి విలేఖరులకు వెల్లడించిన వివరాల ప్రకారం గంజాయి వ్యాపార లావాదేవీలతో పాటు బెదిరిస్తూ తరచుగా డబ్బు డిమాండ్ చేస్తున్న కారణంగానే రఘువర్మను పథకం ప్రకారం హత్య చేశారన్నారు. ఇందుకు సంబంధించి నర్సీపట్నం ఎస్సీ కాలనీకి చెందిన మర్రా చిన్ని అలియాస్ బోడా (24), రోలుగుంట మండలం ఎం.కొత్తపట్నం గ్రామానికి చెందిన శరమండ నారాయణమూర్తి (21), నర్సీపట్నం మండలం గురందొరపాలెం గ్రామానికి చెందిన వేపాడ రమణ (24)లను శుక్రవారం సాయంత్రం అరెస్టు చేశామన్నారు. వీరి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన స్టీలు కత్తి, సంఘటన అనంతరం పరారయ్యేందుకు వాడిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

ఎం.కొత్తపట్నం గ్రామానికి చెందిన నారాయణమూర్తి తరచుగా విశాఖ ఏజెన్సీ నుంచి గంజాయి రవాణా చేసేవాడని ఈ వ్యవహారంలో గొలుగొండ మండలం ఏటిగైరంపేట గ్రామానికి చెందిన మాదల రఘువర్మతో కూడా లావాదేవీలు వున్నాయన్నారు. ఇప్పటికీ ఇరవైసార్లుకు పైగా గంజాయి సరిహద్దులు దాటించారన్నారు. ఇదే విషయమై పదిహేను రోజుల కిందట నర్సీపట్నం రూరల్ సీఐ వీరిని హెచ్చరించారన్నారు. అయితే మొదట్లో కలిసి పనిచేసిన నారాయణమూర్తి, రఘువర్మ మధ్య తరువాత విభేదాలు తలెత్తాయన్నారు. గంజాయి రవాణా చేస్తున్న నారాయణమూర్తి వాహనాలను రఘువర్మ అడ్డుకుంటూ భయపెట్టి డబ్బు డిమాండ్ చేసేవాడని ఏఎస్పీ చెప్పారు. ఈ నేపథ్యంలో వీరివురి మధ్య నెలరోజుల క్రితం ఒకసారి, పది రోజుల క్రితం మరొకసారి గొడవలు జరిగాయన్నారు. దాంతో నారాయణమూర్తి తనకు బంధువైన నర్సీపట్నం ఎస్సీ కాలనీకి చెందిన మర్రా చిన్ని అలియాస్ బోడాకు విషయం చెప్పి రఘువర్మ బెదిరింపుల నుంచి తనకు రక్షణ కల్పించాలని కోరాడన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 14వ తేదీ ఉదయం నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో తారసపడిన రఘువర్మతో నారాయణమూర్తి గొడవపడ్డాడని, ఇదే విషయం పట్టణంలోని ఒక హోటల్‌లో స్నేహితులతో పార్టీ చేసుకుంటున్న మర్రా చిన్నికి ఫోన్ చేసి చెప్పాడన్నారు. దాంతో మర్రా చిన్ని అలియాస్ బోడా, నారాయణమూర్తితో పాటు గురందొరపాలేనికి చెందిన వేపాడ రమణలు నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో మాటువేసి సాయంత్రం 4.30 గంటల సమయంలో అక్కడికి వచ్చిన రఘువర్మపై దాడి చేశారన్నారు. చిన్ని అలియాస్ బోడా తన వెంట తీసుకువెళ్లిన స్టీలు కత్తితో పొడిచాడని ఏఎస్పీ తెలిపారు. అయితే కత్తిపోటు కారణంగా రఘువర్మ లివర్ పంక్చర్ కావడంతో కొద్దిసేపటికే అతడు మృతి చెందాడన్నారు. అనంతరం వేపాడ రమణ ద్విచక్ర వాహనాన్ని డ్రైవ్ చేయగా మొత్తం ముగ్గురు కలసి సంఘటనా స్థలం నుంచి పరారయ్యారన్నారు. కొంతమంది తమకు పంపిన వీడియో క్లిప్పింగ్‌లో కూడా ఈ విషయం నిర్ధారణ అయిందని ఏఎస్పీ చెప్పారు. హత్యకు గురైన మాదల రఘువర్మపై గొలుగొండ పోలీస్ స్టేషన్‌లోనూ, హత్యకు పరోక్ష కారకుడైన శరమండ నారాయణమూర్తిపై కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లోనూ గతంలోనే గంజాయి రవాణా కేసులు నమోదయ్యాయన్నారు. ఈ హత్య కేసు నేపథ్యంలో నర్సీపట్నం, నర్సీపట్నం రూరల్, రోలుగుంట పోలీస్ స్టేషన్‌ల పరిధిలో గల కొంతమంది అనుమానితులపై నిఘా వుంచామని ఏఎస్పీ చెప్పారు.

కారు ఢీకొని బీమా కంపెనీ అధికారి మృతి



సీతంపేట : కారు ఢీకొని ఇన్సూరెన్స్ కంపెనీ అధికారి మృతి చెందారు. అక్కయ్యపాలేనికి చెందిన ఎ.శ్రీనివాస్ యునైటెడ్ ఇండియన్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఏవోగా పని చేస్తున్నారు ఆయన ద్విచక్రవాహనంపై శుక్రవారం సాయంత్రం అక్కయ్యపాలెం నుంచి గురుద్వార్ వెళుతుండగా పోర్టు స్టేడియం వద్ద జాతీయ రహదారిపై వెనుక నుంచి వచ్చిన కారు శ్రీనివాస్ వాహనాన్ని ఢీకొంది. దీంతో తీవ్ర గాయాల పాలై శ్రీనివాసరావు అపస్మారక స్థితికి చేరుకున్నారు. స్థానికులు ఆస్పత్రికి తరలించేలోగా శ్రీనివాస్ మృతి చెందారు. నాలుగో పట్టణ పోలసులు మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఎస్ఐ శివ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన స్థలం

వెల్లంకిలో 1.25 ఎకరాలు డబుల్ రిజిస్ట్రేషన్

- నిందితుడిపై చర్యలకు సీపీ ఆదేశాలు

విశాఖపట్నం, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : ఆనందపురం మండలం వెల్లంకిలో సర్వే నంబరు 238లో 10 ఎకరాలకు జీపీఏ పొందిన పీవీ ప్రతాప్ అందులో కొంత స్థలాన్ని డబుల్ రిజిస్ట్రేషన్ చేయడంతో బాధితుల ఫిర్యాదు మేరకు ఆయనపై చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ యోగానంద్ ఆదేశించారు.

ప్రతాప్ దగ్గర 1.25 ఎకరాల భూమిని నగరానికి చెందిన ధూళిపూడి విజయలక్ష్మి కొనుగోలు చేసుకొని 2003లోనే రిజిష్టర్ చేసుకున్నారు. ఆ తరువాత భూములు ధరలు పెరగడంతో ప్రతాప్ ఆ భూమిని వేరొకరికి విక్రయించడానికి ప్రయత్నించారు. విషయం తెలియడంతో విజయలక్ష్మి పత్రికాప్రకటన ద్వారా కొనుగోలుదారులను హెచ్చరించారు. ఆ భూమిపై హక్కులు తమకే వున్నాయని స్పష్టం చేశారు. దాంతో ప్రతాప్ భీమిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి, విజయలక్ష్మికి విక్రయించిన డాక్యుమెంట్ సేల్ డీడ్‌ను రద్దు చేశారు. ఆ తరువాత ఆ భూమిని తన భార్యకు బహుమతిగా ఇచ్చినట్టు రిజిష్టర్ చేశారు. ఆ తరువాత దానిని వేరొకరికి విక్రయించేశారు.

జీపీఏగా వున్నవారు ఆ ఆస్తులను బహుమతులుగా ఇవ్వడం కుదరదని, అందువల్ల ఆ భూమిపై భార్యకు హక్కులు లేవని, దాన్ని కొన్నవారికి కూడా హక్కు రాదని విజయలక్ష్మి ఆనందపురంలో పోలీస్ కేసు పెట్టారు. రిజిస్ట్రేషన్ కోసం ప్రతాప్ ఫోర్జరీ చేసిన పత్రాలను ఆధారాలతో సహా సమర్పించారు. దీనిపై సీపీకి కూడా ఫిర్యాదు చేయడంతో కావాలని మోసం చేయడానికి ప్రయత్నించినందున వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

- పకడ్బందీగా అమలుకు చర్యలు
- ఐఐటీ, ఉన్నత కోర్సుల్లో ప్రవేశానికి నైపుణ్యం అందించేలా బోధన
- పేద విద్యార్థులు సైతం ఉన్నత విజయాలు సాధించడమే కోర్సు లక్ష్యం
- కొన్ని ఇబ్బందులు అధిగమిస్తే.. చక్కని ఫలితాలు సాధ్యం


కోర్సును అభ్యసిస్తున్న విద్యార్థులు

ఫౌండేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ

కంచరపాలెం : పాఠశాల స్థాయి నుంచే ఐఐటీ, ఆ తరహా ఉన్నత కోర్సుల పట్ల పేద విద్యార్థులకు అవగాహన కల్పించి వారిలో మరింత నైపుణ్యం పెంపొందించేందుకు జీవీఎంసీ పాఠశాలల్లో కెరీర్ ఫౌండేషన్ కోర్సు (సీఎఫ్‌సీ)ను ప్రారంభించారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ దేశంలో ఎక్కడా లేని విధంగా జీవీఎంసీ పరిధిలో గల ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలల్లో 2015 వేసవిలో ఈ కోర్సులను ప్రారంభించారు. కొన్ని ఇబ్బందులు ఉన్నా ఈ కోర్సు బోధన వల్ల ప్రయోజనం ఉందనే అభిప్రాయాన్ని పలువురు వ్యక్తంపరుస్తున్నారు.

జీవీఎంసీ పరిధిలో ఐఐటీ ఫౌండేషన్ కోర్సుపై విద్యార్థుల ఆసక్తి

నగర పరిధిలో..

విశాఖ నగర పరిధిలో 31 జీవీఎంసీ పాఠశాలల్లో ఈ కోర్సును ప్రారంభించారు. వీటిలో నాలుగు ప్రాథమికోన్నత పాఠశాలలు కాగా, మిగిలినవి 27 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ 31 పాఠశాలల్లో దాదాపు 4620 మంది విద్యార్థులు ఈ కోర్సుల్లో శిక్షణను పొందుతున్నారు. ఆయా పాఠశాలల్లో ఉదయం, సాయంకాల సమయాల్లో ప్రత్యేక తరగతులను గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఇంగ్లీష్ తదితర సబ్జెక్టుల్లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందిస్తున్నారు. తద్వారా వారిలో దాగిఉన్న అంతర్గత నైపుణ్యాలను వెలుగులోకి తీసుకురావడం ద్వారా పోటీ ప్రపంచానికి ధీటుగా రూపొందించడమే కెరీర్ ఫౌండేషన్ కోర్సును నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా ముద్రించిన మెటీరియల్‌ను అందిస్తున్నారు. ప్రతి వారంతం టెస్టులను నిర్వహించి వారి సామర్థ్యాలను గణించి లోపాలను సరిచేస్తుంటారు.

అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ కోర్సు ద్వారా మరింత నైపుణ్యం

కెరీర్ ఫౌండేషన్ కోర్సులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మరింత నాణ్యమైన సబ్జెక్టును అందించేందుకు అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ కోర్సు (ఏఎఫ్‌సీ)ను కూడా జీవీఎంసీ ప్రారంభించింది. నగరంలోని జీవీఎంసీ మల్కాపురం, ఆర్పీపేట ఉన్నత పాఠశాలల ప్రాంగణంలో ఈ కోర్సులు నిర్వహిస్తున్నారు. సీఎఫ్‌సీ కోర్సులను అభ్యసిస్తున్న ఆరు నుంచి తొమ్మిది తరగతుల విద్యార్థులకు ఏటా ప్రత్యేక ప్రవేశ పరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా ఏఎఫ్‌సీ లో ప్రవేశాలను కల్పిస్తారు. జీవీఎంసీ పరిధిలో గల అన్ని పాఠశాలల నుంచి 350 మంది విద్యార్థులు ఈ కోర్సులో ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు.

అనుభవజ్ఞులతో బోధన

కెరీర్ ఫౌండేషన్ కోర్సును బోధనకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించారు. బీఈడీ పూర్తి చేసిన పీజీ, గ్రాడ్యుయేషన్, బీఈడీలు పూర్తి చేసిన నిరుద్యోగ యువతను అవుట్ సోర్సింగ్ విధానంలో జీవీఎంసీ నియామకం చేపట్టింది. ప్రస్తుతం 350 మంది బోధన సిబ్బంది ఉండగా, వీరిలో 150 మంది అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఉన్నారు. ఒక్కో పీరియడ్‌కు రూ.250 చెల్లిస్తున్నారు.

సకాలంలో అందని వేతనాలు

కాగా, ఇంత మంచి ఉద్దేశంతో నిర్వహిస్తున్న కోర్సు నిర్వహణకు కొన్ని ఇబ్బందులూ ఎదురవుతున్నాయి. ముఖ్యంగా.. బోధకులకు సకాలంలో వేతనాలు చెల్లించడం లేదు. నెలల తరబడి బకాయిలు ఇవ్వడం లేదు. అసలే.. తక్కువ వేతనం, దీనికి తోడు వేతనాలు ఆలస్యం అవుతుండడంతో బోధకుల్లో కొంత నిరాసక్తత నెలకొంటున్నది. వేతనాల కోసం ప్రత్యేక అభ్యర్థనలు, పోరాటాలు చేయాల్సి వస్తున్నదని, ఇది కొంత ఇబ్బందిగానే ఉందని బోధకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేక ఆసక్తితో బోధిస్తున్నారు.



మా పాఠశాలలో కెరీర్ ఫౌండేషన్ కోర్సును బోధిస్తున్న ఉపాధ్యాయులు ఉదయం, సాయంకాలం ప్రత్యేక శ్రద్ధతో చెబుతున్నారు. సంబంధిత సబ్జెక్టుల్లో ముఖ్యమైన అంశాలను చక్కగా బోధిస్తుండడంతో ఆసక్తిగా నేర్చుకోగలుగుతున్నాను. పాఠాలు సులభంగా అర్థం చేసుకోగలుగుతున్నాను. ఈ కోర్సులో చేరడంతో నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది.

కె.అరవింద్ కుమార్, ఆరో తరగతి

గణితం బాగా నేర్చుకుంటున్నా...



నేను గతంలో గణితం అంటే భయపడేదాన్ని. సీఎఫ్‌సీలో ప్రతి అంశంపై చక్కగా, వివరంగా చెప్పడంతో గణితంపై ఆసక్తి పెరిగింది. ఉదయం, సాయంకాలం అందిస్తున్న శిక్షణకు రెగ్యులర్‌గా హాజరవుతున్నాను. కోర్సును పూర్తి చేయడం ద్వారా నైపుణ్యం పెంపొందించుకుని ఐఐటీ సీటు సాధించగలననే నమ్మకం కలుగుతున్నది.

- కె.లావణ్య, ఆరో తరగతి విద్యార్థిని, ఆర్పీపేట

మెరుగైన శిక్షణ అందిస్తున్నాం



ఉన్నత ఆశయంతో ప్రారంభించిన ఫౌండేషన్ కోర్సు ద్వారా మెరుగైన శిక్షణ అందించే యత్నం చేస్తున్నాం. ఈ క్రమంలో వేతనాల విడుదల విషయంలో కొంత జాప్యం ఉన్నప్పటికీ ఈ సమస్య త్వరలోనే పరిష్కరించి సకాలంలో అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి దశలోనూ ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నాం.

- సుబ్బారావు, సీఎఫ్‌సీ కో-ఆర్డినేటర్

బీఈడీ కౌన్సెలింగ్‌కు యాజమాన్యాల నిరాసక్తత

సగం కళాశాలల వివరాలే అప్‌లోడ్

అభ్యర్థులు లేకపోవడంతో సీట్ల భర్తీ ప్రశ్నార్థకం

(ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం)

ఒకప్పుడు ఆంధ్ర సివిల్స్‌గా పేరుగాంచిన బీఈడీ కోర్సు రద్దు దిశగా సాగుతున్నదేమోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సీట్లకు తగినంత మంది ఎడ్‌సెట్ పరీక్ష రాయకపోవడంతో అభ్యర్థుల లభ్యత ప్రశ్నార్థకంగా మారింది. దీంతో బీఈడీ కళాశాలలు నిర్వహణ పరిస్థితి ఏమిటి? అనే దానిపై యాజమాన్యాలు మల్లగుల్లాలు పడుతున్నాయి. త్వరలో నిర్వహించనున్న బీఈడీ కౌన్సెలింగ్‌కు కళాశాలల వివరాలు అప్‌లోడ్ చేయాలని ఉన్నత విద్యామండలి దాదాపు నెలన్నర క్రితం ప్రకటన విడుదల చేసింది. ప్రతి కళాశాలకు యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ ఇచ్చింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలో విశాఖ, విజయనగరం జిల్లాల్లో వున్న 60కు పైగా బీఈడీ కళాశాల యాజమాన్యాల్లో 50 మంది వరకు స్పందించాయి. ఏయూ పరిధిలో 50 కళాశాలలు స్పందించినా... నిబంధనల మేరకు ఉన్నత విద్యామండలికి వివరాలు పంపడంలో పలు కళాశాలలు ఆసక్తి చూపలేదు. దీంతో అటువంటి కళాశాలలను పక్కనపెట్టిన మండలి, సక్రమంగా వున్న వాటి వివరాలను పరిగణనలో తీసుకుని సదరు జాబితాను ఏయూకు పంపింది. జాబితా మేరకు అన్ని వివరాలతో కూడిన సర్టిఫికెట్లను ఏయూలో నిర్ధారించుకోవాలని కళాశాలలకు ఉన్నత విద్యామండలి సూచించింది. అయితే పలు కళాశాలలు సర్టిఫికెట్ల తనిఖీలకు ముందుకు రాలేదు. రెండు జిల్లాలో రిజిస్టర్ అయిన బీఈడీ కళాశాలల్లో సగం వరకు ఏయూలో సర్టిఫికెట్ల తనిఖీలకు వచ్చాయి. మరో రెండుమూడురోజులు వేచి చూసి ముందుకు వచ్చిన కళాశాలల జాబితాను ఉన్నత విద్యామండలికి పంపాలని ఏయూ అధికారులు నిర్ణయించారు. ఉన్నత విద్యామండలికి పంపిన కళాశాలలనే బీఈడీ కౌన్సెలింగ్‌కు అనుమతిస్తారు. బహుశా ఈ నెలాఖరులో కౌన్సెలింగ్‌కు ఉన్నత విద్యామండలి షెడ్యూల్ ప్రకటించవచ్చు.

సీట్ల భర్తీ ప్రశ్నార్థకం...

ఏపీలో సుమారు 500 కళాశాలల్లో 45 వేల బీఈడీ సీట్లు వున్నాయి. ఏయూ పరిధిలో 60 కళాశాలల్లో ఐదున్నర వేల సీట్లు వున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పది వేల కంటే తక్కువ మందే ఎడ్‌సెట్ రాశారు. వీరిలో కొందరు ఇప్పటికే పీజీ కోర్సుల్లో చేరారు. కోర్సును రెండేళ్లకు పెంచడంతో అనేక మంది చేరేందుకు వెనుకంజ వేస్తున్నారు. నాలుగేళ్ల వరకు ఏపీలో (13 జిల్లాలు) 70 నుంచి 80 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాసేవారు. దానికి తగ్గటుగానే సీట్లకు గిరాకీ వుండేది. రెండేళ్ల కోర్సుగా మార్పులు చేయడంతో అభ్యర్థులు కరువయ్యారు.

ఇంకా డీఎస్సీ నిర్వహణపై ప్రభుత్వం పెద్దగా మొగ్గు చూపకపోవడంతో బీఈడీ కోర్సు చేసేందుకు అభ్యర్థులు కరువయ్యారు. ఈ నేపథ్యంలో గత ఏడాది పొరుగు రాష్ట్రాలు ఒడిశా, చత్తీస్‌గడ్, పశ్చిమ బెంగాల్ నుంచి అభ్యర్థులకు తీసుకువచ్చి ప్రవేశాలు ఇచ్చారు. దీనిపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో కళాశాలలు మల్లగుల్లాలు పడుతున్నాయి. ఫీజుల సంగతి దేముడెరుగు... అభ్యర్థులు లేకపోవడంతో కళాశాలలు నిర్వహణ ఎలా? అనేది యాజమాన్యాల ముందున్న ప్రశ్న. ఇబ్బందుల మధ్య కళాశాలలు నిర్వహణ కంటే మూసివేత లేదా డిగ్రీ కళాశాలలుగా మార్పులు చేయడమా? అనేది తీవ్రంగా ఆలోచిస్తున్నాయి. ఏయూకు అన్ని వివరాలు అందజేసిన కళాశాలలు, అభ్యర్థుల కోసం వేట ప్రారంభించాల్సి వుంది. కౌన్సెలింగ్‌లో హాజరై సీట్లు కేటాయింపు ద్వారా కొంతమేర సీట్లు భర్తీఅవుతాయి. మిగిలిన సీట్లు భర్తీ చేసుకోకపోతే నిర్వహణ సాధ్యం కాదని విజయనగరానికి చెందిన బీఈడీ కళాశాల యజమాని ఒకరు వ్యాఖ్యానించడం గడ్డుస్థితికి అద్దపడుతున్నది.


కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న డీఈవో

అర్ధరాత్రి వరకు టీచర్ల బదిలీల కౌన్సెలింగ్

డీఈవో పూల్‌కు పండిట్లు

విశాఖపట్నం, ఆగస్టు (ఆంధ్రజ్యోతి) : గ్రేడ్-2 తెలుగుపండిట్లు, పీఈటీలకు తిరిగి కౌన్సెలింగ్ శుక్రవారం నిర్వహించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం ప్రారంభించిన కౌన్సెలింగ్‌లో తొలుత తెలుగు పండిట్లకు బదిలీలు చేపట్టారు. డీఈవో జి.నాగమణి, డిప్యూటీ డీఈవో సీవీ రేణుక, అసిస్టెంట్ డైరెక్టర్లు రామరాజు, ప్రేమ్‌కుమార్‌లు కౌనెన్సలింగ్ నిర్వహించారు. తెలుగు పండిట్లకు సంబంధించి మొత్తం 276 మందికి కౌన్సెలింగ్ హాజరు కాగా, వారిలో 156 మందికి బదిలీలు నిర్వహించారు. ఇంకా మరికొందరు సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఇష్టపడక ప్రస్తుతం పనిచేసిన స్థానాల్లో వుండిపోయారు. కాగా 22 మంది డీఈవో పూల్‌కు కేటాయించారు. సాయంత్రం హిందీ పండిట్లకు కౌన్సెలింగ్ మొదలుపెట్టి రాత్రి 11 గంటల నిర్వహించారు. అనంతరం పీఈటీలకు కౌన్సెలింగ్ చేపట్టడంతో అర్ధరాత్రి వరకు బదిలీల ప్రహసనం కొనసాగింది.


కౌన్సిలింగ్‌లో పోస్టింగ్ కోరుకుంటున్న టీచర్లు

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. 'LIMIT' కు సరైన కోడ్?
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు

2. 'ATTENTION' కు సరైన కోడ్?
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు

3. 'LOVE' కు సరైన కోడ్?
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు

4. 'UNIT' కు సరైన కోడ్?
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు

5. MOVE కు సరైన కోడ్?
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు

6. 4, 22, 108, 430, 1288, -----------
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547


7. 8, 3, 2, 3, 10, -------
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96

8. 10, 9, 20, 57, 232, ---------
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150

9. 85, 40, 69, 54, 72, 14, 56, ---------
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30

10. 13, 18, 31, 49, 80, -------
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219

11. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10

12. a - c - cb - ab - cab - ba - ca -
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు

13. a - c - bc - acda - da - ca - cd
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు

14. UZ, OR, IL, EH, -------
ఎ) AF బి) FA సి) EB డి) BE

15. AAZ, BDX, DIT, HPN, -----------
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP

16. క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: --------
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు

17. రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న

19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36

20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG

21. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు

22. పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A, B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

23. A కి Z ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ

24. Q కి K ఏమవుతారు?
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు

25. M కి C ఏమవుతారు?
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన

26. సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు

27. ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు


28. వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు

29. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?

5	9	17
32	63	125
86	171	?


ఎ) 346 బి) 348 సి) 341 డి) 382

30. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) K బి) I సి) E డి) B

32. గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) F డి) E

33. క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) L బి) H సి) D డి) K


34. గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) C బి) A సి) K డి) J

35. కేవలం గాయకులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) I డి) A

36. P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54

37. A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23

38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F

39. FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?
ఎ) H బి) N సి) R డి) F

40. ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45

41. లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై

42. పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు

43. కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు

44. ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

		13) బి	21) సి	29) సి	37) ఎ
1) బి	7) సి	14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
2) ఎ	8) ఎ	15) సి	23) సి	31) బి	39) ఎ
3) సి	9) డి	16) బి	24) డి	32) డి	40) ఎ
4) ఎ	10) బి	17) సి	25) బి	33) ఎ	41) సి
5) ఎ	11) బి	18) డి	26) ఎ	34) సి	42) ఎ
6) బి	12) ఎ	19) సి	27) సి	35) డి	43) సి
		20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 30
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చ్యూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఎఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?

జనరల్ స్టడీస్ - బయాలజీ



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా
2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం
3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త
4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్
5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి
6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు
7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు
8. పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు
9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3
10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు
11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47
12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4
13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు
14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ
15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్
16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం
17. 'మస్కులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు
18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్
19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ
23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ
24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్
25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ
26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు
27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ
28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం
29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుత్నుట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా
30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్
31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70
32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం
33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)
34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు
35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు
36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్
37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్
38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్
41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ
42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్
43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ
44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్
45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్

46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ
48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు
49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ
50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జిఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్‌**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రీ, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152
- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా

ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

మహా ముదురు

... మొదటి పేజీ తరువాయి

ఏసీబీ అధికారులు దాడులు చేసి కేసు నమోదుచేశారు. అది ఇప్పటికీ కొన సాగుతోంది. తాజాగా భూ కుంభకోణంలో అతని పాత్ర వుందని, రూ.550 కోట్ల విలువైన భూములు కాజేశారని సిట్ ప్రకటించడంతో విశాఖపట్నం ఏసీబీ అధికారులు మళ్లీ గణేశ్ కేసు దర్యాప్తును పునఃప్రారంభించారు. పాత కేసుకు బలమైన సాక్ష్యాలు ఏమైనా లభిస్తాయేమోనని వివరాలు సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా వారికి ఆసక్తికరమైన విషయలు తెలిసినట్టు సమాచారం. గణేష్ తన భార్యకు అధికారికంగా విడాకులు ఇచ్చేశారు. ఆ తరువాత ఆమె పేరిట వందల కోట్ల రూపాయల విలువైన ఆస్తులు రిజిష్టర్ చేశారు. అయినా ఇద్దరూ కలిసే వుంటున్నట్టు సమాచారం. అంటే చట్టపరంగా ఇద్దరికీ సంబంధం లేదని చెప్పుకోవడానికే విడాకులు తీసుకున్నారని అర్థమవుతోంది. ఏసీబీ అధికారులు ఆస్తులను స్వాధీనం చేసుకుంటే ఆమె తన భార్య కాదని చెప్పి తప్పించుకోవడానికే ఇలా చేశాడని భావిస్తున్నారు. రెండు నెలల క్రితం గాజువాక సబ్ రిజిస్ట్రార్ వెంకయ్య నాయుడిపై ఏసీబీ అధికారులు దాడులు చేసినప్పుడు కూడా ఇలాంటి భాగోతమే బయటపడింది. ఆయన తన భార్యకు విడాకులు ఇచ్చి, ఆమె చెల్లిని పెళ్లి చేసుకున్నట్టు పేర్కొన్నాడు. అయితే వాస్తవానికి ముగ్గురు కలిసి వుంటున్నారు. విడాకులు ఇచ్చానని చెప్పిన భార్య పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. చట్టం నుంచి తప్పించుకోవడానికి ఈ ఎత్తుగడ వేసినట్టు అధికారులు గుర్తించారు. బాగా సంపాదించిన అవినీతి అధికారులు ఏసీబీలో పనిచేసి రిటైరైన అధికారులు ఇస్తున్న సలహాల మేరకు ఇలాంటి పనులు చేస్తున్నట్టు ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. సర్వేయర్ గణేష్ తన భార్యకు విడాకులు ఇవ్వడమే కాకుండా కొడుకుతో ఆయన భార్యకు (కోడలు) కూడా విడాకులు ఇప్పించినట్టు తెలిసింది. ఆమె పేరిట కూడా ఆస్తులు వున్నాయి. అయితే తన మామ, భర్త తనను వేధిస్తున్నారంటూ ఆమె రెండు రోజుల క్రితం సిట్ అధికారుల ముందుకువచ్చారు. దాంతో ఏసీబీ రంగంలోకి దిగి ఆమె చెప్పిన వివరాల మేరకు కూపీ తీస్తోంది. సర్వేయర్ గణేశ్‌కు మరో మహిళతో సన్నిహిత సంబంధాలు వున్నాయని, ఆమె పేరిట కూడా కొన్ని ఆస్తులు వున్నాయని సమాచారం అందడంతో ఏసీబీ అధికారులు ఆ దిశగా కూడా విచారణ చేస్తున్నారు. ఈ వ్యవహారాలన్నీ కుటుంబానికి సంబంధించినవి కావడంతో అధికారులు రహస్యంగా విచారణ చేస్తున్నారు. విషయాలు బయటకు రాకుండా జాగ్రత్త వహిస్తున్నారు. ఇంకా సంబంధాలు వున్నవారు వుంటే వారు జాగ్రత్తపడతారని, అటువంటివారు తప్పించుకుపోకుండా చూస్తున్నారు.

పోలీసు కస్టడీకి గణేశ్వరరావు?

నేటి నుంచి ఆరు రోజులు విచారణ

విశాఖపట్నం, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): భూ రికార్డుల తారుమారు, ప్రభుత్వ భూముల కబ్జా ఆరోపణలపై అరెస్టయిన విజయనగరం సర్వే ఇన్‌స్పెక్టర్ గేదెల గణేశ్వరరావును పోలీసులు మరోమారు విచారించనున్నారు. జుడీషియల్ కస్టడీలో వున్న గణేశ్వరరావును పోలీసు కస్టడీకి ఇవ్వాలంటూ సిట్ ముఖ్య అధికారి వినీత్‌బ్రిజ్‌లాల్ కోరిన నేపథ్యంలో శనివారం నుంచి ఆరు రోజులపాటు విచారణకు కోర్టు అనుమతించింది. ఏలేరు అతిథిగృహంలో సిట్ అధికారులు, పోలీసులు విచారించి సర్వే శాఖలో అక్రమాలతోపాటు రెవెన్యూ శాఖ ఉద్యోగులతో సంబంధాలపై కూపీ లాగనున్నట్టు తెలిసింది. ఇప్పటికే గణేశ్వరరావు భార్య, ఇద్దరు కుమారులతోపాటు ఆయన అనుచరులను అధికారులు విచారించి కీలకమైన సమాచారాన్ని రాబట్టినట్టు తెలిసింది. గణేశ్వరరావు ద్వారా మరికొంత సమాచారం సేకరించి సర్వే, రెవెన్యూ శాఖలో మరికొందరిపై క్రిమినల్ కేసులు పెట్టే అవకాశముంది.

సర్వే ఏడీలకు నోటీసులు?

విశాఖపట్నం, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): సర్వే శాఖలో సహాయ సంచాలకులుగా పనిచేసిన ముగ్గురికి నోటీసులు జారీచేసేందుకు రంగం సిద్ధమైంది. సర్వే శాఖలో ఎఫ్ఎంబీలు, గ్రామపటాల మాయం, రికార్డుల తారుమారు, నకిలీ రికార్డుల తయారీ వంటి వాటిపై లోతుగా విచారణ జరుపుతున్న సిట్ సూచనలతో ఇప్పటికే పోలీసులు విజయనగరం సర్వే ఇన్‌స్పెక్టర్ గేదెల గణేశ్వరరావును అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఆయన సర్వేయర్‌గా, సర్వే ఇన్‌స్పెక్టర్‌గా విశాఖలో పనిచేసినకాలం (2005 నుంచి 2009 మధ్య)లో సుమారు ఆరుగురు ఏడీలుగా పనిచేశారు. గణేశ్వరరావు అక్రమాలకు అప్పట్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ముగ్గురు ఏడీలను సిట్ విచారించనున్నట్టు తెలిసింది. వివిధ హోదాల్లో వేర్వేరు ప్రాంతాల్లో పనిచేస్తున్న ఆ ముగ్గురు ఏడీలకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ త్వరలో నోటీసులు జారీ చేయనున్నారు. ముగ్గురు ఏడీలకు గణేశ్వరరావుతో మంచి సంబంధాలున్నట్టు సిట్ అధికారుల వద్ద పూర్తి సమాచారం వుంది. జుడీషియల్ కస్టడీలో వున్న గణేశ్వరరావును పోలీసు కస్టడీకి కోరుతూ ఇప్పటికే న్యాయస్థానంలో మెమో దాఖలు చేసిన అధికారులు ముందుగా ముగ్గురు ఏడీలకు నోటీసులు జారీచేసి రెండు వారాల గడువు ఇచ్చి వివరణ కోరనున్నారు.

గణేశ్వరరావు కుటుంబ సభ్యుల విచారణ

గణేశ్వరరావు కుటుంబ సభ్యులను శుక్రవారం మరో విడత సిట్ అధికారులు విచారించారు. ఆయన భార్య, ఇద్దరు కుమారులను ఏలేరు అతిథిగృహంలో అధికారులు సుమారు గంటసేపు విచారించి, కొంత సమాచారం రాబట్టినట్టు తెలిసింది.

24 ఎన్‌వోసీలు 120 ఎకరాలు!

... మొదటి పేజీ తరువాయి

సాగిస్తున్నారు. ఇప్పటికి 24 ఎన్‌వోసీలను పరిశీలించిన అధికారులు ఒక్కొక్క మాజీ సైనికుడి పేరుతో ఐదు ఎకరాలు చొప్పున మొత్తం 120 ఎకరాల ప్రభుత్వ భూమిని అడ్డగోలుగా నకిలీలకు కట్టబెట్టినట్టు నిర్ధారణకు వచ్చారు. ఈ 24 ఎన్‌వోసీల జారీవెనుక అప్పటి రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధుల పాత్రపై కూడా ఆరా తీస్తున్నారు. జిల్లా సైనిక సంక్షేమ శాఖ కార్యాలయంలో కనీసం పేర్లు కూడా నమోదు చేసుకోని వ్యక్తులను మాజీ సైనికులుగా రికార్డుల్లో చూపి నగర పరిధిలోని పోతినమల్లయ్యపాలెం, పరదేశిపాలెం, దేశపాత్రునిపాలెం, కాపులుప్పాడ, భీమిలి ప్రాంతాల్లో పెద్దఎత్తున భూములు తీసుకున్నట్టు ఆధారాలు సేకరించారు. ఈ మేరకు 120 ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకునేలా చర్యలు చేపడుతున్నారు.

అప్పటి మంత్రి ప్రమేయం

గత ప్రభుత్వ హయాంలో మంత్రిగా పనిచేసిన శ్రీకాకుళం జిల్లాకు చెందిన నేత ఒకరు ఐఏఎస్ అధికారులపై ఒత్తిడి తెచ్చి ఎన్‌వోసీలు జారీ చేయించుకున్నట్టు సిట్ విచారణలో తేలిందని సమాచారం. ఎన్‌వోసీల జారీపై సంబంధిత అధికారుల వివరణ తీసుకునేందుకు ఇప్పటికే సిట్ ప్రభుత్వాన్ని అనుమతి కోరినట్టు తెలిసింది. నకిలీ మాజీ సైనికుల పేరుతో భూములు కేటాయించుకొని ప్రస్తుతం అనుభవిస్తున్న వ్యక్తుల గత చరిత్ర, ఆయా భూములు వారికి ఎలా చేరాయనే కోణంలో అధికారులు లోతుగా విచారణ సాగిస్తున్నారు. ముందు వారికి నోటీసులు జారీచేసేందుకు సిద్ధమవుతున్నారు. సైనిక సంక్షేమ శాఖ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోకపోయినా ఇతర జిల్లాల్లో లేదా దేశంలో ఎక్కడివారికైనా వారికి కావాల్సినచోట స్థలం కేటాయించవచ్చుననే వెసులుబాటు ఆధారంగా అడ్డగోలుగా వ్యవహరించిన రెవెన్యూ ఉద్యోగులపై క్రిమినల్ కేసులు నమోదయ్యే అవకాశం ఉంది.

సిటీ డైరీ

- ఉదయం 9:30 గంటలకు ఏయూ సివిల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్‌లో ఉపాధి అవకాశాలపై సదస్సు
- ఉదయం 10 గంటలకు బాబాపు భవన్‌లో డిటెక్షన్ విధానంపై సదస్సు
- ఉదయం 10:30 గంటలకు శ్రీప్రకాష్ విద్యానికేతన్ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం
- ఉదయం 11 గంటలకు విశాఖ మ్యూజియంలో వైజాగ్ ఫొటో జర్నలిస్టు అసోషియేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ ఎగ్జిబిషన్
- మధ్యాహ్నం 3:30 గంటలకు ఏయూ ప్లాటినం జూబ్లీ గెస్ట్‌హౌస్ వ్యవసాయ సంస్కరణలపై సదస్సు
- సాయంత్రం 4 గంటలకు దసపల్లా వేదిక హాల్‌లో కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ మహాజన సభ
- సాయంత్రం 4:30 గంటలకు నోవాటెల్ హోటల్‌లో పార్లమెంటరీ కమిటీ సమీక్ష
- సాయంత్రం 6:30 గంటలకు కళాభారతిలో కూచిపూడి డాన్స్ అకాడమి నృత్య ప్రదర్శన

నేడు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పర్యటన

విశాఖపట్నం(ఆంధ్రజ్యోతి): పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ శనివారం విశాఖలో పర్యటించనుంది. సాయంత్రం 4:30 గంటలకు హోటల్ నోవాటెల్‌లో జలవనరుల శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షలో కమిటీ సభ్యులు పాల్గొని పలు అంశాలపై చర్చిస్తారు.

ఫొటోల మార్ఫింగ్ కేసులో నిందితుడి అరెస్ట్

ఆశీల్‌మెట్ట: న్యాయశాస్త్ర విద్యార్థిని ఫొటోలను మార్ఫింగ్ చేసి అసభ్య చిత్రాన్ని సృష్టించి వాట్సప్‌లలో పలువురికి పంపిన కేసులో ప్రధాన నిందితుడు జి.వి జయబాబు(26)ను హార్బర్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఎన్‌బీఎం లా కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విజయకుమార్ తోటి విద్యార్థిని ఫొటోలు మార్ఫింగ్ చేసి అందరికీ పంపించాడని బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ప్రాథమిక విచారణ జరిపి నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని హార్బర్ సిఐ బంగారుపాప వివరించారు.

విశాఖ మీదుగా హౌరా, కన్యాకుమారి ప్రత్యేక రైలు

విశాఖపట్నం: ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని విశాఖ మీదు గా హౌరా నుంచి కన్యాకుమారికి ప్రత్యేక రైలు నడుపుతున్నట్టు వాల్తేరు డివిజన్ డీసీఎం కో- ఆర్డినేషన్ జి.సునీల్‌కుమార్ తెలిపారు. 05906 నంబర్ గల రైలు శనివారం ఉదయం 6.05 గంటలకు హౌరాలో బయలుదేరి మర్నాడు తెల్లవారుజాము 1.10 గంటలకు విశాఖ చేరి తిరిగి 1.30 గంటలకు బయలుదేరి మర్నాడు (21 వ తేదీ) ఉదయం 9.50 గంటలకు కన్యాకుమారి చేరుతుంది.

విజయనగరంలో ఓపెన్ ఆర్మీ ర్యాలీ

విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి) : డైరెక్టర్ రిక్రూటింగ్, ఆర్మీ రిక్రూట్‌మెంట్ బ్రాంచి విశాఖ ఆధ్వర్యంలో ఇండియన్ ఆర్మీలో వివిధ కేటగిరీలలో చేరేందుకు అక్టోబరు 10 నుంచి 17వ తేదీవరకు విజయనగరంలో ఓపెన్ ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా యువజన సంక్షేమశాఖాధికారి అట్టాడ సిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22 నుంచి సెప్టెంబరు 20వరకు జిల్లా యువజన సంక్షేమ శాఖ కార్యాలయం, సెట్విస్ విశాఖ చిరునామాకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1,8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.




కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.




వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▶..........................
2. SGNI ▶..........................
3. FTLI ▶..........................
4. CPYO ▶..........................

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▶..........................
2. వేశంమాన ▶..........................
3. కాగారారం ▶..........................
4. వాదేయంల ▶..........................

చెప్పగలరా?

ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?


సూక్తి

తెలియని
విషయం గురించి
మాట్లాడటం అంటే -
నీ అవివేకాన్ని
బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి



World Photography Day





స్మైల్ ప్లీజ్

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.



ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైసెఫొరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యూజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పూర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్


టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?
రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.
టీచర్ : !!!!!!!!!!

రంగులు దిద్దండి



క్రాస్ వర్డ్

music sound voice sports
editing reports weather announce



జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1.విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 17 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 17 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 17 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం: ఆగస్టు 28 నుంచి నవంబర్ 30 వరకు ఉన్నాయి. (మధ్యలో సెప్టెంబర్ 2, 5, 19, 23, 27, 28, 29, 30, అక్టోబర్ 1, 7, 14 తేదీల్లో తప్ప)
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : అక్టోబరు 19వ తేదీ ఉన్నాయి
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు నెలలో 21, 22, 23, 24, 25, 26, 27, 28, 30, 31 ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్

ఉష్ణోగ్రత	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	28.6	25.8
విమానాశ్రయం	28.4	26.0

శనివారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ ఆదివారం ఉదయం 7.30 గంటలకు 90, ఎయిర్‌పోర్టులో 89, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 86, ఎయిర్‌పోర్టులో 91 శాతంగా నమోదైంది.

- ఆలయంలో ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలు
- ప్రత్యేక అలంకరణలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు
- భక్తులతో పోటెత్తిన కనకమహాలక్ష్మి ఆలయం

ఆలయాలకు శ్రావణ శోభ



కన్యకాపరమేశ్వరి అమ్మవారు



కిక్కిరిసిన క్యూలైన్లు

వన్‌టౌన్: విశాఖ పాతనగరంలోని వివిధ ఆలయాల్లో శ్రావణ మాస నాల్గవ శుక్రవారం పూజలు ఘనంగా జరిగాయి. శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని ఆలయాల్లో అమ్మవార్లకు విశేష అభిషేకాలు, అర్చనలు చేశారు. కనకమహాలక్ష్మి ఆలయంలో ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి.

విశేష అలంకరణలో కన్యకాపరమేశ్వరి

వన్‌టౌన్‌లోని శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున అమ్మవారికి విశేష పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని బంగారు పూలతో పూజించారు. ఆలయ మండపంలో ప్రత్యేక కుంకుమ పూజలు, శ్రీచక్ర సహిత సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు ప్రత్యేక కుంకుమ పూజలు జరిపించుకున్నారు.



కనకమహాలక్ష్మికి పాలాభిషేకం

కనకమహాలక్ష్మికి విశేష పూజలు

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలోని ఆలయ మండపంలో సామూహిక శ్రావణలక్ష్మి ప్రత్యేక కుంకుమ పూజలు జరిపారు. లక్ష్మీహోమం, పూర్ణాహుతిని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రావణ మాస ఆఖరి శుక్రవారాన్ని పురస్కరించుకుని ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలు చేశారు. ఆలయంలో అమ్మవారికి పాలాభిషేకం, ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో అమ్మవారికి విశేష పంచామృతాభిషేకాలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈవో ఎస్.జ్యోతిమాధవి అన్ని ఏర్పాట్లు చేశారు. అమ్మవారి దర్శనం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

సింహగిరిపై సామూహిక వరలక్ష్మి వ్రతాలు




పూజలు చేస్తున్న భక్తులు

సింహాచలం: సింహాచల వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో శుక్రవారం ఉదయం సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. సింహగిరిపై మాడవీధుల్లోని నృసింహ మండపంలో కాళ్లకూరి సుబ్రహ్మణ్యశర్మ ఈ వ్రతాలు జరిపించారు. సుమారు 1305 మంది మహిళలు ఈ వ్రతాల్లో పాల్గొన్నారు. వ్రతాలు ముగిసిన తరువాత మహిళలకు స్వామివారి ఉచిత దర్శనం కల్పించడంతో పాటు అన్నప్రసాదం అందజేశారు. వ్రతాల్లో పాల్గొనే మహిళలకు కొండదిగువ నుంచి సింహగిరికి, తిరిగి కొండ దిగువకు ఉచిత రవాణా సదుపాయాన్ని దేవస్థానం కల్పించింది.

సామూహిక వరలక్ష్మి వ్రతాలను దేవస్థాన వేద పండితులు వేదుల రవిశంకర ప్రసాద్, వడ్లమాని వేంకటేశ్వర అవధాని, గోదావరి సురేష్ శర్మ ఘనాపాటి, రామాయణం జగన్మోహన శర్మ జరిపించగా దేవస్థానం ఏఈవోలో ఆర్వీవీఎస్ ప్రసాద్, ఎంవీ కృష్ణమాచార్యులు, సత్యవతీదేవి పర్యవేక్షించారు.

కలెక్టరేట్‌లో అందాల బృందావనం

- రూ.10 లక్షలతో పార్కు అభివృద్ధి
- ప్రారంభించిన కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



మహారాణిపేట: కలెక్టరేట్‌కు వచ్చే అర్జీదారులు సేద తీరేందుకు సకల సదుపాయాలతో పార్కును ఏర్పాటు చేశామని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో అభివృద్ధి చేసిన పార్కును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.10 లక్షల వ్యయంతో వుడా, జీవీఎంసీ సహకారంతో పచ్చదనంతో కూడిన పార్కును ఏర్పాటు చేశామన్నారు. దీనితో పాటు కలెక్టరేట్‌లో డ్రైనేజీ వ్యవస్థ, లిఫ్ట్, రోడ్లు తదితర వాటిని ఏర్పాటు చేశామని చెప్పారు. కార్యాలయం వెనుక వైపు ఉన్న స్థలంలో కాన్ఫరెన్స్ హాల్, కమాండ్ ఆండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఆహ్లాదకర వాతావరణం ఉండేలా స్మార్ట్ కలెక్టరేట్‌గా తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వుడా వీసీ బసంతకుమార్, డీఆర్‌ఓ చంద్రశేఖర్‌రెడ్డి, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ పాల్గొన్నారు.



పార్కును ప్రారంభిస్తున్న కలెక్టర్

• పేరుకుపోయిన చెత్త కుప్పలు



జీవీఎంసీ 17వ వార్డుపరిధి చినవాల్తేరు జంక్షన్ పెట్రోలు బంక్ వెనుక పోలీస్ క్వార్టర్స్ ఆవరణలో చెత్త కుప్పలు పేరుకపోయాయి. స్థానికులు తమ ఇళ్ల నుంచి వెలువడిన వ్యర్థాలు, చెత్త ఇక్కడ కుప్పగా వేస్తున్నారు. నెలల తరబడి నుంచి వేస్తుండడంతో పెద్ద కుప్ప పేరుకుపోయింది. చెత్త నుంచి దుర్వాసన వెలువడుతున్నది. దోమల స్వైరవిహారం పెరిగింది. ఈ విషయమై జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం అధికారులకు పిర్యాదు చేశాం. సంబంధిత అధికారులు సత్వరం చర్యలు తీసుకుని చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని కోరుతున్నాం.

- ఆర్.వి.రమణ, సీబీఐ డౌన్

ఎన్నికలు నిర్వహించాలని సీపీఎం వినతి



వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

అక్కయ్యపాలెం: మహానగర పాలక సంస్థ ఎన్నికలు వెంటనే నిర్వహించాలని సీపీఎం నగర కార్యదర్శి బి.గంగారావు కమిషనర్ ఎం.హరినారాయణన్‌ను కోరారు. శుక్రవారం కమిషనర్‌ను పార్టీ మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ, సీపీఎం నగర కార్యదర్శివర్గ సభ్యురాలు బి.పద్మలతో వెళ్లి కలిసి ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఐదున్నరేళ్లుగా ప్రత్యేకాధికారుల పాలనలో కొనసాగడం ప్రజాస్వామ్య విరుద్ధమని చెప్పారు. జీవీఎంసీలో భీమిలి, అనకాపల్లి మున్సిపాలిటీల్లో విలీనంపై హైకోర్టులో ఉన్న కేసులు పరిష్కారం కాకుండానే రాష్ట్ర ప్రభుత్వం విలీన ప్రాంతాలను కూడా కలిసి జీవీఎంసీకి వార్డుల సంఖ్యను నిర్ణయిస్తూ 311 జీఓను విడుదల చేసిందనాన్నరు. ఈ చర్య వలన ఎటువంటి ప్రయోజనం ఉండదని తెలిపారు. ఈ జీఓలో పేర్కొన్న విధంగా చూస్తే భీమునిపట్నంకు మిగిలిన జీవీఎంసీ ప్రాంతానికి కనెక్టవిటీ కూడా లేదని చెప్పారు. మరి కొన్ని గ్రామాలను విలీనం చేస్తే ఇంకొక సమస్య ఏర్పడి కొన్ని సంవత్సరాలు ఎన్నికలు జరగకుండా పోయే అవకాశం ఉందన్నారు. ఈ ఎన్నిక కూడా హైకోర్టు తీర్పుతో జరుగుతుందని తెలిపారు. అందుకోసం విలీనం చేసిన అనకాపల్లి, భీమునిపట్నం మున్సిపాలిటీలను, అయిదు పంచాయితీలను మినహాయించి, పాత జీవీఎంసీకి వెంటనే ఎన్నికలు జరిపించాలని విజ్ఞప్తి చేశారు.



పార్క్‌లో బీచ్‌ల అభివృద్ధిపై అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్, కుళాయిలు పరిశీలిస్తున్న హరినారాయణన్

బీచ్ పార్క్‌లను అందంగా తీర్చిదిద్దాలి

కమిషనర్ హరినారాయణన్ ఆదేశం

ఆశీల్‌మెట్ట: గ్రేటర్ పరిధిలోని బీచ్ పార్క్‌లను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని కమిషనర్ హరినారాయణన్ అన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన ఆర్.కె. బీచ్, వరుణ్‌పార్క్, స్కల్పచర్ పార్క్, కోస్టర్ బ్యాటరీ పార్క్‌లను సందర్శించి పలు సూచనలు చేశారు. చిన్నచిన్న మరమ్మతులుంటే పూర్తిచేసి అవసరమైన చోట పెయింటింగ్ చేయాలన్నారు. ఆర్కేబీచ్‌లో షాపులు తొలగించాలని, బీచ్ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. పాడైన పిల్లల ఆటల పరికరాలకు బాగు చేయించాలని ఆదేశించారు. అన్ని పార్క్‌ల్లో డస్ట్ బిన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. కమిషనర్ వెంట రెండో జోన్ కమిషనర్ పి.నల్లనయ్య, ఏడీహెచ్ దామోదర్, ఈఈ మహేష్, ఏసీపీలు వెంకటేశ్వరరావు, అమ్మాజీ తదితరులున్నారు.

ఆలయాల్లో శ్రావణ శుక్రవారం పూజలు



విజయదుర్గకు పూజలు



కనకమహాలక్ష్మి లక్ష పుష్పార్జన, కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

ఆరిలోవ/పెదవాల్తేరు: శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా పలు ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలునిర్వహించారు. పాతడెయిరీపారం పైడిమాంబ ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు చేశారు. అమ్మవారిని పట్టుచీర కట్టి గులాబీలతో అలంకరించారు. విజయదుర్గ కాలనీలోని అమ్మవారి ఆలయంలోనూ కుంకుమ పూజలు నిర్వహించారు. చినగదిలి నార్త్‌షిర్డీసాయి ఆలయం వరలక్ష్మీ పూజ చేశారు. వెటర్నరీ కాలనీ లక్ష్మీనారాయణ ఆలయంలో దేవేరికి కుంకుమ పూజలు నిర్వహించారు. అలాగే చినవాల్తేరు పరిసర ప్రజల కల్పవల్లి శ్రీకనకమహాలక్ష్మి దుర్గమ్మవారి ఆలయంలో అమ్మవారిని లక్ష పుష్పాలతో అలంకరించారు. పంచామృతాభిషేకం, లక్ష కుంకుమ పూజ, సువాసినులఅర్చనలు, సువర్ణపుష్ప అర్చనలు చేశారు. ఈవో బి.ప్రసాద్, ఆలయ ఛైర్మన్ గణరమేష్ ధర్మకర్తలు ఆనంద్, మురళి, అర్చకుడు వెంకటేశ్వర శర్మ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న పట్టాభిరామ్

వెంకోజీపాలెం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యతను ప్రతి ఒక్క కార్యకర్త స్వీకరించాలని టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి చోడే వెంకటపట్టాభిరామ్ సూచించారు. శుక్రవారం ఎంవీపీ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో పట్టాభిరామ్ మాట్లాడుతూ గడచిన మూడున్నరేళ్లలో టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, పేదలకు కల్పించిన రాయితీలపై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. త్వరలో జరగనున్న జీవీఎంసీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో టీడీపీని గెలిపించేలా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మళ్ల అప్పలరాజు, బైరెడ్డి పోతనరెడ్డి, బి.గోవింద్, బొట్టా వెంకటరమణ, నియోజకవర్గంలోని వార్డు అద్యక్షుడు, నాయకులు పాల్గొన్నారు.

ఎంపీ కార్యాలయం ఎదుట ఉక్కు నిర్వాసితుల ధర్నా

ఆశీల్‌మెట్ట: స్టీల్‌ప్లాంట్ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని కోరుతూ శుక్రవారం ఎంపీ కంభంపాటి హరిబాబు కార్యాలయం ఎదుట ఉక్కు నిర్వాసితుల ఐక్య సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బొంతు అప్పారావు మాట్లాడుతూ సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతినెల 18వ తేదీన చేపట్టే కార్యక్రమంలో భాగంగా చలో ఎంపీ చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఎంపీ హరిబాబు నగరంలో లేకపోవడంతో బీజేపీ నాయకుడు ధనుంజయ్‌కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మిడి అప్పారావు, దుగ్గపు అప్పలరాజు, కరణం జగదేష్, అవతారం, సూరిబాబు వరహాలు, రాజ్యలక్ష్మి, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో గెడ్డలోపడి వ్యక్తి మృతి

ఆరిలోవ: కైలాసనగర్ ప్రాంతానికి చెందిన మతిస్థిమితం లేని వ్యక్తి బమ్మిడి దాలయ్య మృతదేహం బీఆర్‌టీఎస్ రోడ్డును ఆనుకుని ప్రవహిస్తున్న గెడ్డలో ఎల్.వి.ప్రసాద్ ఆసుపత్రి వద్ద శుక్రవారం కనుగొన్నారు. మూడు రోజుల క్రితం అదృశ్యమైన వ్యక్తి శవంగా కనిపించడంతో అతని బంధువులు లబోదిబోమన్నారు. మద్యం మత్తులో కాలువలో పడి చనిపోయి ఉండవచ్చునని మృతుని బంధువులు అనుమానం వ్యక్తం చేశారని హెడ్‌కానిస్టేబుల్ రాము తెలిపారు.

వృద్ధుని ఢీకొట్టిన మోటారు సైక్లిస్ట్

ఆరిలోవ: అదుపుతప్పిన మోటారు సైక్లిస్ట్ 65 ఏళ్ల వృద్ధుడిని ఢీకొట్టడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. ఆరిలోవ పోలీసుల కథనం మేరకు ఆరిలోవ ఆఖరి బస్టాప్ నుంచి ఓ యువకుడు వేగంగా వస్తున్నాడు. వెర్నిదుర్గానగర్ దుర్గాబజార్ వద్ద నడుచుకుని వస్తున్న గంద్రేడు రాజు అనే వృద్ధుడిని ఇతను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వృద్ధుని కాలువిరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే మోటారు సైక్లిస్ట్ ఏపీడీడబ్ల్యూ 7105 బండి వదిలి పారిపోయాడని పోలీసులు తెలిపారు.

మోటారు సైక్లిస్ట్‌ను ఢీకొట్టిన కారు

ఆరిలోవ: పెదగదిలి జంక్షన్‌లో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఓ కారు మోటారు సైక్లిస్ట్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో బండి నడుపుతున్న మంత్రి శివ (20) అనే యువకుడు స్వల్పంగా గాయపడ్డాడు. సింహాచలం నుంచి నగరంలోకి వెళ్తున్న కారు పెదగదిలి నుంచి తోటగరువు వైపు వెళ్తున్న యువకుడిని అదుపుతప్పి ఢీకొట్టింది. క్షతగాత్రుడిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

28 నుంచి ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో శిక్షణ

వెంకోజీపాలెం: ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో ఈనెల 28వ తేదీ నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు కేంద్రం నిర్వాహకురాలు డాక్టర్ ఎ.గాయత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంవీపీ సెక్టార్-4లోని జీవీఎంసి జిమ్ ఎదురుగా ఉన్న ప్లాట్ నంబర్ 130లో రోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు తరగతులు జరుగుతాయన్నారు. వివరాలకు 9581663399 నంబర్‌ను సంప్రదించాలని ఆమె కోరారు.

మట్టిగణపతులపై కొనసాగుతున్న ప్రచారం

వెంకోజీపాలెం: పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలనే పూజించాలని కాలుష్య నియంత్రణ మండలి చేపట్టి ప్రచార జాత శుక్రవారం కొత్తవెంకోజీపాలెం ఆంజనేయస్వామి ఆలయం వద్ద జరిగింది. విభూతి బ్రదర్స్ బృందం పర్యావరణంపై అవగాహన కల్పించారు. నగర ప్రజలు మట్టి వినాయకునికి పూజలు చేసి పర్యావరణాన్ని రక్షించాలని కోరారు.

28న ఓబీసీలతో అమిత్‌షా సమావేశం



మాట్లాడుతున్న రవికుమార్

రామ్‌నగర్: విజయవాడలో ఈనెల 28వ తేదీన బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా పార్టీ ఓబీసీ బ్యారర్లతో సమావేశం నిర్వహిస్తున్నారని, ఈ సమావేశానికి ప్రతినిధులంతా హాజరు కావాలని పార్టీ ఓబీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రవికుమార్ కోరారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉత్తరాంధ్ర ఓబీసీ ఆఫీస్ బేరర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి చేపట్టవలసిన చర్యలపైఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు కోరాడ అప్పారావు, విజయచందర్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

వన్‌టౌన్ / పూర్ణామార్కెట్	8333872166
జగదాంబ సెంటర్	9949131679
డాబాగార్డెన్స్	9705295939
జ్ఞానాపురం/ అల్లిపురం	9440190905
మహారాణిపేట	8341632746
దొండపర్తి	9177967694

శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం 24 గంటలు తెరిచే వుంటుంది. ఫోన్ నంబర్లు : 0891- 2731250, 2711725



హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

● అల్లిపురం జంక్షన్‌లో బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలి

అల్లిపురం నాలుగు రోడ్ల కూడలి బస్టాపు దగ్గర ఒక షెల్టర్‌ను ఏర్పాటు చేయాలి. నిత్యం ప్రయాణికుల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ జంక్షన్‌లో షెల్టర్ లేక పోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్సుల రాక కోసం ఎదురు చూస్తూ విద్యార్థులు, మహిళలు, వృద్ధులు గంటల తరబడి ఎండ, వానల్లోనే నిల్చోనవలసిన పరిస్థితి వచ్చింది. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ జంక్షన్ బస్టాపులో వేచి ఉండే ప్రయాణికుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుంది. వీరంతా రోడ్డుమీదనే నిలిచి ఉంటున్నారు. దీని వల్ల ట్రాఫిక్‌కు కూడా ఇబ్బంది కలుగుతున్నది. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని ఇక్కడ ఒక బస్‌షెల్టర్ ఏర్పాటు చేసి అందులో బెంచీలు వేయాలని కోరుతున్నాం.

– వై.జగన్నాథరావు, అల్లిపురం

క్లిక్.. పోస్ట్

Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

వైభవంగా వరలక్ష్మి వ్రతాలు

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- పలు దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు



కనకమహాలక్ష్మి ఆలయంలో వరలక్ష్మి వ్రతాల్లో పాల్గొన్న భక్తులు

వన్‌టౌన్: పాత నగరంలోని వివిధ ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. శ్రావణ మాస ఆఖరి శుక్రవారం సందర్భంగా అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు, వ్రతాలు జరిగాయి. కనకమహాలక్ష్మి అమ్మవారు, కన్యకాపరమేశ్వరి దేవస్థానాల్లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు, ఆలయ కమిటీ ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రముఖ పురాతన ఆలయాలకు భక్తుల తాకిడి ఎక్కువగా ఉంది.

దుర్గాలమ్మ ఆలయంలో..

పూర్ణామార్కెట్ వద్ద ఉన్న శ్రీదుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం ఆలయ మండపంలో శ్రావణ మాస ప్రత్యేక కుంకుమ పూజలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

మహాలక్ష్మి ఆలయంలో...

లక్ష్మీటాకీస్ జంక్షన్ వద్ద ఉన్న మహాలక్ష్మీదేవి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి విశేష అభిషేకాలు, పంచామృతాభిషేకాలు, అర్చనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఆదిశక్తి నాగదేవి ఆలయంలో..

వన్‌టౌన్‌లోని ఆదిశక్తి నాగదేవి ఆలయంలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.



ఎర్నిమాంబ ఆలయంలో..

జ్ఞానాపురం: స్థానిక ఎర్నిమాంబ అమ్మవారి సన్నిధిలోని భక్తులు లక్ష కుంకుమార్చనలు భకి శ్రద్ధలతో చేశారు. సుమారు వంద మంది భక్తులు ఈ పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ఈవో కీర్తి శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అల్లిపురంలో..

అల్లిపురం: అల్లిపురం సమీపాన ఉన్న డీబీకే కాలనీ భవానీ శంకర ఆలయం, వైర్‌లెస్ కాలనీ కోదండ రామాలయం, కనకదుర్గ ఆలయం, రామలింగేశ్వర ఆలయం, మురళీధర వీధి శివాలయాల్లో కొలువుతీరిన అమ్మవార్లకు శుక్రవారం శ్రావణలక్ష్మి పూజలు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



22వ వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి

'స్వచ్ఛ విశాఖలో భాగస్వాములుకండి'

వన్‌టౌన్: స్వచ్ఛ విశాఖలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పిలుపునిచ్చారు. 22వ వార్డు ఫిషింగ్ హార్బర్ రోడ్డులోని ముస్లిం బరియల్ గ్రౌండ్‌లో చెత్తను పారవేస్తుండంతో ఇబ్బందులు తలెత్తుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. బరియల్ గ్రౌండ్ రక్షణ గోడకు అనుకుని ఉన్న పెయిందొరపేటలో సరిపడా డంపర్ బిన్‌లను ఏర్పాటు చేయాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట 22వ వార్డు అధ్యక్షుడు కాసారపు వాసుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ద్వారా రూ.92 వేలు అపహరణ

విశాఖపట్నం: తన క్రెడిట్ కార్డు నుంచి గుర్తు తెలియని వ్యక్తులు ఆన్‌లైన్‌లో రూ.92 వేలు అపహరించినట్టు బాధితుడు నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. సీతమ్మధార బీఎస్ లే అవుట్‌లో నివాసం ఉంటున్న ఎ.వెంకటరమణకు మద్దిలపాలెంలో గల ఎస్‌బీఐ బ్యాంక్‌లో ఖాతా ఉంది. ఆ ఖాతాకు సంబంధించిన క్రెడిట్ కార్డు వివరాలను తెలియజేయాలని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేశారు.ఆ మాటలను నమ్మిన వెంకటరమణ వివరాలను తెలిపాడు. దీంతో ఐదు దఫాలుగా రూ.92 వేలు ఆన్‌లైన్‌లో అపహరించారు. దీంతో బాధితుడు నాలుగోపట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశార. సీఐ సత్యానారాయణ కేసు దర్యాప్తు చేపట్టారు.

కొనసాగుతున్న మద్యం ఉద్యమం

జ్ఞానాపురం: స్థానికంగా ఉన్న మద్యం దుకాణాలను సుదూర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తూ జ్ఞానాపురం వాసులు చేపట్టిన ఉద్యమం శుక్రవారానికి 58వ రోజుకు చేరింది. స్థానిక మహిళలు, ప్రజా సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

పరిశ్రమల ప్రమాదాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న సాంబశివరావు

జగదాంబ సెంటర్: పరిశ్రమలు స్థాపించినవారు ప్రమాదాలు, వాటి నివారణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు జి.సాంబశివరావు సూచించారు. ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో 'పరిశ్రమలు, ప్రమాదాలకు పరిణామాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు' అనే అంశంపై శుక్రవారం స్థానిక హోటల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ గుంటూరులో రైతులు గోదాముల్లో మిర్చి నిల్వ చేసుకోవా లంటే పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ఇది రైతులకు చాలా సమస్యగా మారిందన్నారు. దీనిని ఇన్సూరెన్స్ అథారిటీ అయిన ఐఆర్‌డీఏ దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. ఈ సదస్సులో ఆర్.ఆర్.బాలకృష్ణ, ఎన్.రామప్రసాద్, డాక్టర్ కూనరాజు, బి.మధు, బి.వి.రాజు పాల్గొన్నారు.

రైల్వేలో రాజీవ్‌గాంధీ సద్భావన కార్యక్రమం



అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఆర్‌ఎం మధుర్

విశాఖపట్నం: మాజీ ప్రధాన మంత్రి దివంగత రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా తూర్పుకోస్తా రైల్వే వాల్తేరు డివిజన్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం సద్భావన కార్యక్రమం నిర్వహించారు. దేశ ప్రజల్లో జాతీయ సమైక్యత, శాంతి, ప్రేమ, వాత్సల్యం వంటివాటిని ప్రోత్సహించడంలో భాగంగా నిర్వహించిన సద్భావన కార్యక్రమానికి డీఆర్‌ఎం ముకుల్ శరణ్ మధుర్ హాజరై కుల మత బేధాలు, భాషా భేదాల్లేకుండా భిన్నత్వంలో ఏకత్వం, సామరస్యం పాటించి చిత్తశుద్ధి, అంకితభావంతో విధులు నిర్వహించి దేశ ప్రజలకు సేవలందించడంతోపాటు అహింసాయుతంగా మెలగాలని ప్రతిజ్ఞ చేశారు. ఆయనతోపాటు బ్రాంచి అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.



ఆందోళన చేస్తున్న దళిత సంఘాల ప్రతినిధులు

'మంత్రి ఆదినారాయణపై చర్యలు తీసుకోవాలి'

విశాఖపట్నం: దళితులపై ఇష్టారాజ్యంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణపై చర్యలు తీసుకోవాలని దళిత సేన నాయకుడు పాల్తూరి పెంటారావు డిమాండ్ చేశారు. ఆదినారాయణ రెడ్డి వ్యాఖ్యలపై దళిత సంఘ నాయకులు శుక్రవారం అంబేడ్కర్ పార్కు వద్ద నిరసన చేపట్టారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ, దళిత సేన ఆధ్వర్యంలో నిరసన చేపట్టి ఆదినారాయణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎస్సీ, ఎస్టీలను దూషించడం సబబు కాదన్నారు. తక్షణమే ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో దళిత సేన సౌత్ ఇన్‌చార్జి సొంటేన జాన్ విక్టర్, ఇతర నాయకులు బొడ్డు కళ్యాణరావు, బొబ్బాది అప్పారావు, చింతాడ సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నజీర్


సమావేశంలో మాట్లాడుతున్న నజీర్

సీతంపేట : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని టీడీపీ శ్రేణులకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ నజీర్ పిలుపునిచ్చారు. గురుద్వార్ వద్ద గల ఓ కల్యాణ మండపంలో టీడీపీ 11వ వార్డు అధ్యక్షుడు గొంప ధర్మారావు ఆధ్వర్యంలో శుక్రవారం బూత్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భరంగా నజీర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారని, ఆ కమిటీలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమై పూర్తి స్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. నంద్యాలలో జరుగుతున్న శాసనసభ ఉప ఎన్నికలో వైసీపీని ఓడించడం ద్వారా జగన్‌కు అక్కడ ఓటర్లు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బర్ల బాలకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, వార్డు ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి రాయుడు వెంకటరమణ, సన్యాసి రావు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జడ్సీ నల్లనయ్య

తడి, పొడి చెత్తను వేరుగా సేకరించాలి

- జడ్సీ-2 నల్లనయ్య

సీతమ్మధార : తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, వార్డులుపరిశుభ్రంగా ఉంచాలని జీవీఎంసీ జోన్-2 కమిషనర్ నల్లనయ్య పారిశుధ్య సిబ్బందికి సూచించారు. నగర పరిధి 14వ వార్డు నక్కవానిపాలెంలో గల వివేకానంద కల్యాణమండపంలో 11, 14వ వార్డులో పబ్లిక్ హెల్త్ వర్కర్లు, శానిటరీ సిబ్బంది, సూపర్‌వైజర్లతో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నల్లనయ్య మాట్లాడుతూ స్వచ్ఛ విశాఖలో ఈసారి నగరం మొదటి స్థానంలో నిలవాలన్నారు.అందుకోసం అంతా కలిసి శ్రమించాల్సి ఉందన్నారు. వార్డులో చెత్తలు వేసే ప్రాంతంలో చెత్తలను ఎత్తి బ్లీచింగ్ వేయడం శుభ్రంగా ఉండేటట్టు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో లక్ష్మీతులసి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కిషోర్, సన్యాసినాయుడు, సూపర్‌వైజర్లు రమణ, బాచి, పబ్లిక్ హెల్త్ వర్కర్లు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి వీఆర్వోతో ఇక్కట్లు

- ఎప్పుడు వెళ్లినా అందుబాటులో ఉండడం లేదంటూ 36, 37, 38 వార్డు వాసుల ఆరోపణ
- వ్యయప్రయాసలకు గురవుతున్నామంటూ అసంతృప్తి


వీఆర్వో కోసం వేచి చూస్తున్న ఓ వృద్ధురాలు

మురళీనగర్ : వీఆర్వో అందుబాటులో లేకపోవడంతో మూడు వార్డుల వాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ ధ్రువపత్రాలపై సంతకాల కోసం వీఆర్వోను వెతికిపట్టుకోవడం తలకు మించిన పనిగా మారిందని వాపోతున్నారు. దీనిపై ఎన్ని ఫిర్యాదులు చేసినా అధికారులు ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఈ వార్డుకు చెందిన వారు కంచరపాలెం రైతుబజార్ సమీపంలో ఉన్న క్లస్టరులో వీఆర్వోను సంప్రదించాలి. కానీ, ఆయన ఇక్కడ ఎప్పుడూ అందుబాటులో ఉండరని, ఎంత సేపు కార్యాలయం వద్ద వేచి చూసినా ఫలితం ఉండడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ క్లస్టర్‌లో వీఆర్వో అందుబాటులో ఉండాలి. కానీ ఆయన సకాలంలో రాకపోవడంతో విద్యార్థులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తున్నదని వాపోతున్నారు. గతంలో 36, 37, 38 వార్డులకు సంబంధించి వీఆర్వో శ్రీధర్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేవారని, ఆయన బదిలీపై వెళ్లిపోగా టౌన్‌కొత్తరోడ్డు ప్రాంతానికి ఇన్‌చార్జి వీఆర్వోగా సుబ్బారావు ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అయితేఆయన ఎప్పుడు వెళ్లినా క్టస్టరులో ఉండకపోవడంతో ఎన్నో వ్యయప్రయాసలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 37, 38 వార్డుల్లో చాలా వరకు కొండవాలు ప్రాంతాలే ఉన్నాయి.

అలాగే 38 వార్డులో అనేక ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నావాటిని సంరక్షించే బాధ్యతను ఇన్‌చార్జి వీఆర్వో చేపట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే అదునుగా వార్డులోని సాయిరాంనగర్‌లో కొందరు ఆక్రమణలకు పాల్పడుతున్నారని పలువురు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ వార్డులకు సంబంధించిన వీఆర్వో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వంట గ్యాస్ సిలిండర్ చోరీకి యత్నించిన ఇద్దరి అరెస్టు

తాటిచెట్లపాలెం : వంట గ్యాస్ సిలిండర్ చోరీకి యత్నించిన ఇద్దరిని అరెస్టు చేసినట్టు కంచరపాలెం క్రైం పోలీసులు తెలిపారు. కంచరపాలెంలోని సుభాష్‌నగర్‌లో కనకం శ్రీనివాసరావు, నంబాల రాజేష్ గ్యాస్ సిలిండర్ చోరీ చేసి బైక్‌పై పరారీయత్నంలో ఉండగా స్థానికులు పట్టుకున్న విషయం తెలిసిందే. వీరిని శుక్రవారం అరెస్టు చేసినట్టు ఎస్ఐ రవికుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

కంచరపాలెం : జీవీఎంసీ 37వ వార్డు పరిధి కొండవాలు ప్రాంతం సురేష్‌రామ్‌నగర్‌లో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పనులను రూ.16 లక్షల తో చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ నియోజకవర్గం పరిధిలో కొండవాలు ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం స్థానికుల నుంచి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వార్డు నాయకులు కోరిబిల్లి విజయ్, శంకరరావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల మృతికి సంతాపం


చిన్నారులకు నివాళి అర్పిస్తున్న ఏఐడీఎస్‌ఏ ప్రతినిధులు

సీతమ్మధార : ఉత్తరప్రదేశ్‌లోని గోరక్‌పూర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆక్సిజన్ అందక 70 మంది పిల్లలు ప్రాణాలు కోల్పోవడం దారుణమని ఆలిండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ విశాఖ కన్వీనర్ పి.విశ్వనాథ్ అన్నారు. మృతి చెందిన పిల్లలకు శుక్రవారం సీతమ్మధార కూడలిలో అల్లూరి సీతారామారాజు విగ్రహం వద్ద మౌనాన్ని పాటించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం విశ్వనాథ్ మాట్లాడుతూ ఆక్సిజన్ బిల్లులు చెల్లించకుంటే ఇలాంటి అనర్థాలు జరుగుతాయన్న స్పృహ కూడా లేకుండా ప్రభుత్వాలు ఉంటున్నాయని విమర్శించారు. ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.గోవిందరావు, వంశీ, రాజేష్, ఎస్.గోవిందరాజులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పై అవగాహన


శాంతిపురంలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న పోలీసులు

సీతంపేట : ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను పాటించి వారి ప్రాణాలతో పాటు ఎదుటి వారి ప్రాణాలను కాపాడాలని నాలుగో పట్టణ సీఐ ఎం.రాంబాబు వాహనదారులను కోరారు. ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తూ శుక్రవారం శాంతిపురం సిగ్నల్ పాయింట్ వద్ద సీఐ రాంబాబు ఆధ్వర్యంలో పోలీసులు ప్లకార్డులు ప్రదర్శించారు. ద్విచక్రవాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కారులో సీటు బెల్టును పెట్టుకోవాలన్నారు. అదే విధంగా బాలబాలికలు, లైసెన్స్ లేనివారికి వాహనాలు ఇవ్వరాదని సూచించారు. కూడలిలో వాహనదారుల వద్దకు వెళ్లి అవగాహన కల్పిస్తూ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అడపా సత్యారావు, సిబ్బంది పాల్గొన్నారు.

యువతిపై హత్యాయత్నం కేసులో నిందితుడి కోసం ముమ్మర గాలింపు

తాటిచెట్లపాలెం : యువతిపై హత్యాయత్నానికి పాల్పడి పరారైన యువకుడి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని కంచరపాలెం సీఐ చంద్రశేఖర్ తెలిపారు. కంచరపాలెం దయానంద్‌గనర్‌లోని చాకలి గెడ్డలో డబ్బూరి హేమంత్ తాను ఉంటున్న ఇంటి వద్ద గురువారం మధ్యాహ్నం కె.బిందుకుమారిపై దాడిచేసి గాయపర్చిన విషయం విదితమే.

ప్రస్తుతం ఆమె అపస్మారక స్థితిలో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. జ్ఞానాపురంలో ఓ వ్యక్తి తనను హేళన చేయడంతో అతడిని కొట్టాలని హేమంత్‌ను బిందుకుమారి కోరింది. ఈ విషయమై వీరిద్దరి మధ్య జరిగిన ఘర్షణకు దారా తీసి బిందుకుమారిపై హత్యాయత్నానికి దారితీసింది. బిందుకుమారి, హేమంత్‌కు గత ఏడాదిగా ప్రేమవ్యవహారం నడుస్తున్నదని పోలీసులు తెలిపారు. సీఐ పి.సూర్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్తమ ఉద్యోగులకు అభినందనలు


పురస్కారాలు పొందిన ఉద్యోగులను అభినందిస్తున్న తహసీల్దార్ నాగభూషణరావు

సీతమ్మధార : విధులను సక్రమంగా నిర్వర్తించి మరిన్ని పురష్కరాలను సొంత చేసుకోవాలని తహసీల్దార్ నాగభూషణరావు సిబ్బందికి సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా పురస్కారాలు పొందిన అసిస్టెంట్ తహసీల్దార్ పి.లచ్చపాత్రుడు, ఆర్ఐ వై.గణేష్, వీఆర్‌ఏలు షేక్ ఖాదీర్‌బాబా, ఎస్.రవి, కె.శ్రీనివాస్, ఎం.రమేష్, వీఆర్వో ఎంవీ సుబ్బారావును శుక్రవారం తన కార్యాలయంలో తహసీల్దార్ అభినందించారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలన్నారు.

ఆన్‌లైన్ ద్వారా రూ.92 వేలు అపహరణ

సీతంపేట : తన క్రెడిట్ కార్డు నుంచి గుర్తు తెలియని వ్యక్తులు ఆన్‌లైన్‌లో రూ.92 వేలు అపహరించినట్టు బాధితుడు నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. సీతమ్మధార బీఎస్ లే అవుట్‌లో నివాసం ఉంటున్న ఎ.వెంకటరమణకు మద్దిలపాలెంలో గల ఎస్‌బీఐ బ్యాంక్‌లో ఖాతా ఉంది. ఆ ఖాతాకు సంబంధించిన క్రెడిట్ కార్డు వివరాలను తెలియజేయాలని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేశారు.ఆ మాటలను నమ్మిన వెంకటరమణ వివరాలను తెలిపాడు. దీంతో ఐదు దఫాలుగా రూ.92 వేలు ఆన్‌లైన్‌లో అపహరించారు. దీంతో బాధితుడు నాలుగోపట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశార. సీఐ సత్యనారాయణ కేసు దర్యాప్తు చేపట్టారు.

● అపార్ట్‌మెంట్‌లోకి మురుగునీరు రాకుండా చూడండి





జీవీఎంసీ 70వ వార్డు పరిధి పురుషోత్తపురం దరి కంఫర్ట్ హోమ్ అపార్ట్‌మెంట్‌లోకి మురుగు, వర్షం నీరు వచ్చేస్తుంది. పక్కనే ఉన్న ఇతర అపార్ట్‌మెంట్లకు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ఆయా అపార్ట మెంట్ల నుంచి వెలువడిన వాడుక నీరు, వర్షం నీరు రోడ్డు మీదుగా ప్రవహిస్తూ కంఫర్ట్ హోమ్స్ ఇన్‌గేటు నుంచి లోనికి వచ్చేస్తుంది. నిత్యం ఇలా జరగడం వల్ల ఈ ప్రాంతమంతా దుర్వాసన వస్తుంది. ఈ సమస్యపై జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశాం. జోనల్ కమిషనర్ వచ్చి పరిశీలించి దీనికి శాశ్వత పరిష్కారం చూపిస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

- సాయికుమార్, కంఫర్ట్ హోమ్స్

ఘనంగా ఎమ్మెల్యే పీలా జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పీలా గోవింద్

పెందుర్తి : అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ జన్మదిన వేడుకలు శుక్రవారం పెందుర్తిలో ఘనంగా జరిగాయి. అయ్యప్ప సేవా సంఘం, పీలా ఫ్రెండ్స్, ఫాలోవర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేకును ఎమ్మెల్యే పీలా కత్తిరించి కార్యకర్తలకు తినిపించారు. తొలుత స్థానిక వెంకటాద్రి శిఖరంపై ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారికి పీలా ప్రత్యేక పూజలు చేశారు. టీడీపీ కార్యకర్తలు, పీలా అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మంచినీటి పథకం నిర్మాణానికి భూమి పూజ




కార్యక్రమంలో ఎంపీపీ మాసవరపు

పరవాడ: సామాజిక బాధ్యతలో భాగంగా ఎన్టీపీసీ వారు నిర్వాసిత గ్రామాల్లో చేపడుతున్న సేవలు అభినందనీయమని ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు పేర్కొన్నారు. వాడచీపురపల్లి పంచాయతీ పరిధి ఊటగెడ్డపాలెంలో ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులు రూ.9 లక్షలతో చేపట్టిన రక్షిత మంచి నీటి పథకం నిర్మాణానికి శుక్రవారం ఆయన భూమి పూజ చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ పరవాడ మండల అభివృద్ధిలో సింహాద్రి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సబ్బవరపు రామస్వామి, స్థానిక నాయకులు గండి నర్సింగరావు, పైలా వెంకటరమణ, కె.అప్పారావు, ఆర్.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బండారుపై దుష్ప్రచారాన్ని సహించం

● పెందుర్తి టీడీపీ నేతలు



విలేకరుల సమావేశంలో టీడీపీ నేతలు, ఇన్‌సెట్‌లో జలవిహార్ రాజుతో అమర్‌నాథ్

పెందుర్తి : పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తిపై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదని స్థానిక టీడీపీ నేతలు హెచ్చరించారు. మండలంలోని ముదపాక భూములకు సంబంధించి ఎమ్మెల్యే బండారు, ఆయన తనయుడు అప్పలనాయుడుపై ఓ పత్రికలో వచ్చిన కథనంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముదపాక భూములు సిట్ పరిధిలో లేవని, రైతుల ఆధీనంలోనే ఉన్నాయని రెవెన్యూ నిర్వహించిన గ్రామ సభలో తేలిందని పెందుర్తి టీడీపీ నేతలు పేర్కొన్నారు. ముదపాక భూముల విషయంలో బండారు, ఆయన తనయుడు ప్రమేయం ఉన్నట్లు ఆధారాలుంటే ముందుకు రావాలని సవాల్ విసిరారు. వుడా ల్యాండ్ పూలింగ్‌లో సేకరించే భూములకు సంబంధించి రైతులకు ఇచ్చే నష్టపరిహారం చెల్లింపుల్లో అవకతవకలు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్‌కు, వుడా వీసీకి ఎమ్మెల్యే బండారు విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. జలవిహార్ రాజు కుటుంబంలో జరిగిన వివాహ వేడుకకు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు వెళితే తప్పేంటని, అదే వేడుకకకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ కూడా వెళ్లారని అందులో తప్పు లేదా అని ప్రశ్నించారు. అమర్‌నాథ్ జలవిహార్ రాజుతో ఉన్న ఫొటోను చూపిస్తూ ముదపాక భూముల్లో వైసీపీ వాటా ఎంతో చెప్పాలని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పీలా.శ్రీనివాసరావు, ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి, దాట్ల మధు, ముమ్మన దేవుడు, అయితసింహాచలంనాయడు, గంటల పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోరుతూ ఖాళీ బిందెలతో ఆందోళన



ఖాళీ బిందెలతో ఆందోళన చేస్తున్న మహిళలు

పరవాడ: ముత్యాలమ్మపాలెంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామానికి చెందిన మహిళలు పంచాయతీ కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో శుక్రవారం ఆందోళన చేశారు. కొద్ది రోజులుగా నీళ్ల కోసం ఇబ్బంది పడుతున్నామని, పంచాయతీ అధికారులు నీటిని సక్రమంగా సరఫరా చేయడం లేదని పేర్కొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం సరిగా పనిచేయడంలేదని వాపోయారు. తాగునీటి కోసం పక్క గ్రామాలకు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అపారిశుధ్యం తాండవిస్తోందని, ఈగలు, దోమలు వృద్ధి చెంది కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయని వాపోయారు. వీధి లైట్లు కూడా వెలగడం లేదని ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి దృష్టికి సమస్యలు తీసుకెళ్లినా ఎట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే కలుగజేసుకొని గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.మసేనమ్మ, జి.ఆనంది, చాపనమ్మ, జి.అమ్మోరమ్మ, ఎస్.బంగారమ్మ, ఎం.దేవుడమ్మ, ఎస్.నూకాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రణాళిక అభివృద్ధిపై ప్రజాభిప్రాయ సేకరణ



అభిప్రాయాలు సేకరిస్తున్న అధికారులు

వేపగుంట : 2036 విశాఖ నగర పట్టణ ప్రణాళిక ఎలా ఉండాలి అనే అంశంపై వేపగుంట జోనల్ కార్యాలయంలో శుక్రవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. వుడా నుంచి వచ్చిన లీ అసోసియేషన్ సౌత్ ఏషియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు వివిధ వర్గాల ప్రజల అభిప్రాయాలను సేకరించారు. 2036 నాటికి రహదారులు, కాలువలు, ఇతర వసతులు ఎలా ఉండాలి తదితర అంశాలపై అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెన్సీ ప్రతినిధులు, జడ్సీ శివాజీ ఇతర అధికారులు పాల్గొన్నారు. అయితే సర్వేపై సాధారణ ప్రజలకు, కాలనీ ప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా కార్యాలయం చుట్టూ నిత్యం తిరిగే పలువురి అభిప్రాయాలు సేకరించడం పట్ల పలువురు విమర్శలు చేస్తున్నారు.

ఆలయాల్లో సామూహిక లక్ష్మీ సహస్రనామ కుంకుమార్చన

పెందుర్తి: చినముషిడివాడ సప్తగిరినగర్‌లోని అలివేలు మంగాదేవి ఆలయంలో శుక్రవారం సామూహిక కుంకుమార్చనలు చేశారు. లలితాదేవి, విష్ణుసహస్రనామాలు శ్రీసూక్త పారాయణం కనకధార స్తోత్రం పఠించారు. అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శించుకున్నారు.

వేపగుంట : నాయుడుతోట రవినగర్ శేషాద్రి కొండపై ఉన్న కల్యాణ వెంకటేశ్వర ఆలయంలో శుక్రవారం సామూహిక లక్ష్మీ సహస్రనామ కుంకుమార్చన నిర్వహించారు. దాదాపు 120 మంది మహిళలు పూజలో పాల్గొన్నారు. కుంకుమార్చనలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా కల్యాణ వెంకన్న సేవా బృందం సభ్యులు ఏర్పాట్లు చేశారు.





అలివేలు మంగమ్మ, పూజకు హాజరైన మహిళలు

పరవాడ: చింతలగొర్లెవానిపాలెంలోని సాయిబాబా ఆలయంలో నాలుగో శుక్రవారం సందర్భంగా కుంకుమ పూజలు చేశారు. ఆలయ ప్రధానార్చకులు గంగాధర్ వరలక్ష్మీ వ్రతం విశిష్టతనుభక్తులకు వివరించారు. ఆలయ నిర్వాహకులు ప్రసాదాలను పంపిణీ చేశారు.

ఐవోసీ పెట్రోల్ బంక్ సీజ్

పరవాడ : పరవాడ బంగ్లా జంక్షన్ వద్ద ఉన్న ఐవోసీ పెట్రోల్ బంక్‌ను పౌరసరఫరాలశాఖ అధికారులు శుక్రవారం రాత్రి సీజ్ చేశారు. సంబంధిత బంకు మేనేజర్‌పై 6ఏ కేసు నమోదు చేశారు. బంక్‌లో పెట్రోల్ కొలతల్లో అవకతవకల జరుగుతున్నాయని బుధవారం రాత్రి గొర్లివానిపాలేనికి చెందిన వ్యక్తులు ఆందోళన చేపట్టగా గురువారం పౌరసరఫరాలశాఖ, రెవెన్యూ, ఐవోసీ అధికారులు తనిఖీలు చేశారు. తహసీల్దార్, ఐవోసీ అధికారులు ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి పౌర సరఫరాలశాఖ ఏఎస్‌వో వీవీకేఎస్ పంతులు సీఎస్‌డీటీ లీలాకుమారి మరోమారు తనిఖీలు చేపట్టారు. పెట్రోల్ కొలతల్లో అవకతవకలు జరిగాయని నిర్ధారించారు. పెట్రోల్ కొట్టే గన్స్‌లో లోపాలు వున్నట్టు గుర్తించారు. ఇదే విషయమై సంబంధింత డీలర్‌కు తెలియజేసినప్పటికి నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో బంక్ మేనేజర్ శరత్‌పై 6ఏ కేసు నమోదు చేశారు. ప్రస్తుతం బంక్‌లో ఉన్న 4216 లీటర్ల పెట్రోల్, 10711 లీటర్ల డీజల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై జేసీకి నివేదిక ఇవ్వనున్నారు.

వ్యాను దగ్ధం



కాలిపోయిన డ్రైవర్ క్యాబిన్

లంకెలపాలెం : ప్రమాదవశాత్తు ఇంజన్ నుంచి మంటలు రావడంతో ఓ వ్యాన్ క్యాబిన్ కాలిపోయింది. డ్రైవర్ అప్రమత్తమయ్యి బండి నుంచి దిగిపోవడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. ఫార్మాసిటీలోని ఎస్ఎన్ఎఫ్ ఫార్మా కంపెనీ నుంచి శుక్రవారం రాత్రి ఓ గూడ్స్ వ్యాన్ ముడిసరుకు పార్సిల్స్‌తో ఆటోనగర్‌కు బయలుదేరింది. జాతీయ రహదారి ఈ-మర్రిపాలెం కూడలి వద్దకు వచ్చేసరికి వ్యాన్ ఇంజన్ నుంచి పోగలు వచ్చి మంటలు వ్యాపించాయి. డ్రైవర్ మన్యాల అప్పారావు వ్యాన్‌ను రహదారి పక్కన నిలిపి దిగిపోయాడు. పెద్దఎత్తున మంటలు వ్యాపించి డ్రైవర్ క్యాబిన్ కాలిపోయింది. అక్కడికి చేరుకున్న అనకాపల్లి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేశారు. వ్యాన్ వెనుక బాగంలో ఉన్న ముడిసరుకుకు మంటలు అంటుకోలేదు.

కృష్ణానగర్‌ను సందర్శించిన ఎంఎంహెచ్‌వో



వివరాలు సేకరిస్తున్న జ్యోతి

వేపగుంట :నాయుడుతోట దరి కృష్ణానగర్‌లో జోన్ 6 ఎంఎంహెచ్‌వో జ్యోతి శుక్రవారం పర్యటించారు. డెంగ్యూ లక్షణాలతో బాధపడుతున్న శ్రీకాంత్ కుటుంబసభ్యులను కలిసి వివరాలు సేకరించారు. కాలనీలో పారిశుధ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ ప్రాంతంలో ఫాగింగ్ చేసి, కాలువలు పూడిక తీయాలని మలేరియా, శానిటేషన్ విభాగాధిపతులను ఆదేశించారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.

9848212243 ikm.krishnamurty@gmail.com

• బీఆర్‌టీఎస్ రోడ్డులో ట్రాఫిక్ నియంత్రణ

ఎన్ఏడీ కొత్త రోడ్డు నుంచి గోపాలపట్నం జంక్షన్ వరకు బీఆర్ టీఎస్ రోడ్డులో ట్రాఫిక్‌ను నియంత్రించారు. ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకొని ఆర్టీసీ బస్సుల రాకపోకలకు నిర్దేశించిన ఈ రోడ్డు లోకి ఇతర వాహనాలేవీ అనుమతించలేదు. రద్దీగా బీఆర్‌టీఎస్ రోడ్డు అనే శీర్షికన హలో ఆంధ్రజ్యోతిలో వెలువడిన సమాచారానికి ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. సమస్యను వెలుగులోకి తెచ్చిన ఆంధ్రజ్యోతికి, వెంటనే చర్యలు తీసుకొని బీఆర్‌టీఎస్ రోడ్డులో ట్రాఫిక్‌ను నియంత్రించిన ట్రాఫిక్ పోలీసులకు ధన్యవాదాలు

-కె.భవానీ ప్రసాద్, గోపాలపట్నం


వర్షం నీటితో నిండిన రహదారి

అధ్వానంగా యారాడ రహదారి

యారాడ: జైఆంధ్రా కాలనీ నుంచి యారాడకు వెళ్లే మార్గం వర్షం నీటితో నిండిపోయింది. అసలే ఈ మార్గం ప్రవేశంలో గేదలు, ఆవులు కట్టేసి ఉంటాయి. వీటి నుంచి వచ్చే వ్యర్థాలతో స్థానికులు ఇబ్బంది పడుతుంటే ఇప్పుడు వర్షం నీటిలో ఆ వ్యర్థాలు కలిసిపోయి మరింత ఇబ్బందికరంగా మారాయి. ఇటీవల కాలువలను కూడా నిర్మించారు. అయితే ఈ కాలువల నిర్మాణాలు సక్రమంగా లేకపోవడం వలన కాలువలో నుంచి వెళ్లాల్సిన మురుగునీరు నేరుగా రోడ్డుపై నుంచి వెళ్తున్నది. అందువలన ఇక్కడ ప్రస్తుతం ఇబ్బందికర పరిస్థితులు తలెత్తాయి. రోగాలు ప్రబలకుండా జీవీఎంసీ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.


సేవా కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు

సమాజ సేవతో నాయకత్వ లక్షణాలు మెరుగు

మల్కాపురం: సేవా కార్యక్రమంలో పాల్గొవడం ద్వారా నాయకత్వ లక్షణలు పెరుగుతాయని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఈపీఎస్ బాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళశాలలో జాతీయ సేవా పథకం జిల్లాస్థాయి మెగా క్యాంప్‌లో పాల్గొన్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు ప్రారంభం

రూ.3,5 కోట్ల వ్యయంతో నిర్మాణం

గోపాలపట్నం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో రూ.3.50 కోట్లతో నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. వుడా నిధులతో చేపడుతున్న ఈ ఇండోర్ స్టేడియంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇండోర్ గేమ్స్‌లో శిక్షణనిచ్చే రీతిలో నిర్మాణం చేపట్టనున్నారు. ప్రస్తుతం ఉన్న క్రీడామైదానంలో స్థానికంగా గల విద్యార్థులు, పరిసర ప్రాంతాలకు చెందిన క్రీడాకారులకు ఎంతో ఆసరాగా ఉంటుంది. కాగా ప్రస్తుతం చేపడుతున్న ఇండోర్ స్టేడియం పూర్తయితే ఇక్కడకు వచ్చే క్రీడాకారులు ఇండోర్ గేమ్స్‌తోపాటు ఇదే మైదానంలో ఇతర క్రీడలకు శిక్షణ, ప్రాక్టీస్ చేసుకునే అవకాశం కూడా ఉంటుంది. వచ్చే ఏడాది మే నెల నాటికి ఇండర్ స్టేడియం అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా పనులు చేపడుతున్నారు. పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు ఐదు వార్డులకు చెందిన విద్యార్థులకు, క్రీడారులకు క్రీడామైదానం ఎన్నో సేవలు అందిస్తున్న క్రమంలో ఇండోర్ స్టేడియం నిర్మాణం జరిగితే ఈ ప్రాంతానికి మరింత ప్రాధాన్యం సంతరించుకోవడంతోపాటు శివారు ప్రాంతాలకు ల్యాండ్ మార్క్‌గా నిలుస్తుంది.

47వ వార్డులో స్థల పరిశీలన

శ్రీహరిపురం: ఎట్టకేలకు పారిశ్రామిక ప్రాంతంలో ఇండోర్ స్టేడియం నిర్మాణం కార్యరూపం దాల్చనున్నది.


జిల్లా పరిషత్ క్రీడామైదానంలో జరుగుతున్న ఇండోర్‌స్టేడియం పనులు

ఇప్పటివరకు పారిశ్రామిక ప్రాంతంలో ఇండోర్ స్టేడియం నిర్మాణం కోసం ఊరిస్తున్న స్పోర్ట్స్ అథారటీ సంస్థ రెండు కోట్ల రూపాయలతో స్టేడియం నిర్మాణం కోసం నిధులను కేటాయించిది. దీనిలో భాగంగానే జిల్లా స్పోర్ట్స్ అథారటీ అధికారులు 47వ వార్డు ఎంఐజీ క్వార్టర్స్‌లో పర్యటించి పాత కల్యాణ మండపం ప్రాంతాన్ని పరిశీలించారు. అటు పిమ్మట ఇక్కడ ఇండోర్ స్టేడియానికి అనుకూలంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వీరితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు రేవల సత్యనారాయణ, పొట్టి మూర్తిలు పాల్గొని ఎమ్మెల్యే సహకారంతోనే ఈ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. త్వరలోనే స్టేడియం నిర్మాణం జరుగుతుందని వివరించారు.

జింక్ ఎదుట నిర్వాసితుల ఆందోళన


జింక్ గేటు వద్ద ఆందోళన చేస్తున్న నాయకులు

శ్రీహరిపురం: జింక్ పరిశ్రమను తిరిగి నడిపించాలని లేకుంటే రైతుల భూములు రైతులకు ఇచ్చేయాలని కోరుతూ శుక్రవారం జింక్ గేటు వద్ద ఏపీ పబ్లిక్ సెక్టార్‌ కో ఆర్డినేషన్ కమిటీ, సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగిది. ఈసందర్భంగా సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 1972 సంవత్సరంలో .జింక్‌ను నిర్మించిన సమయంలో స్థానికులు భూములు ఇచ్చారని, ఇప్పుడు ఉద్దేశపూర్వకంగానే జింక్‌ను మూసేసి అందరినీ రోడ్లపాలు చేశారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అందు వలన జింక్ పరిశ్రమను తెరిపించాలని లేకుంటే భూములు ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. రైతుల భూములతో రియల్ ఎస్టేట్ చేసినట్టుయితే సహించేది లేదని హెచ్చరించారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఈ విషయంలో చొరవ చూపకపోతే ఆందోళన తప్పదని హెచ్చరించారు.

పోర్టు, షిప్‌యార్డు, బీహెచ్‌పీవీ పబ్లిక్ సెక్టార్‌ల ట్రేడ్ యూనియన్ నాయకులు పల్లా తాతారావు, వి.శంకర్‌రావు, ఆర్.నారాయణ, వి.అప్పారావు, డి.సత్యనారాయణ, టి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల ప్రమాదాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న సాంబశివరావు

విశాఖపట్నం: పరిశ్రమలు స్థాపించినవారు ప్రమాదాలు, వాటి నివారణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు జి.సాంబశివరావు సూచించారు. ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో 'పరిశ్రమలు, ప్రమాదాలకు పరిణామాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు' అనే అంశంపై శుక్రవారం స్థానిక హోటల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ గుంటూరులో రైతులు గోదాముల్లో మిర్చి నిల్వ చేసుకోవా లంటే పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ఇది రైతులకు చాలా సమస్యగా మారిందన్నారు. దీనిని ఇన్సూరెన్స్ అథారిటీ అయిన ఐఆర్‌డీఏ దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. ఆర్.ఆర్.బాలకృష్ణ, ఎన్.రామప్రసాద్, డాక్టర్ కూనరాజు, బి.మధు, బి.వి.రాజు పాల్గొన్నారు.

అంధ విద్యార్థులకు రేషన్ సరుకుల పంపిణీ

గోపాలపట్నం: అనకాపల్లి శాసనసభ్యుడు పీలా గోవిందసత్యనారాయణ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని స్థానిక చీమలాపల్లి గ్రామంలోని హెలెన్ కిల్లర్ బ్లైండ్ స్కూల్‌కు 66వ వార్డు వైసీపీ అధ్యక్షుడు దొడ్డి కిరణ్ నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో త్రినాధ్, శ్రీను, భవానీ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి షిప్‌యార్డులో బయోమెట్రిక్

మల్కాపురం: షిప్‌యార్డులో శనివారం నుంచి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెడుతున్నారు. సంస్థ సీఎండీ నుంచి కాంట్రాక్ట్ కార్మికుల వరకు బయోమెట్రిక్‌ను ఉపయోగించి విధులకు హాజరుకావాల్సి ఉంటుంది. ఇప్పటివరకు పంచింగ్ సిస్టమ్ ఉండడం వలన అనేకమంది ఉద్యోగులు విధులకు ఇలా హాజరై పలుకుబడి చూపించి వారి పంచింగ్ కార్డును మరొకరి చేతికి ఇచ్చేసి...బయటకు వెళిపోతున్నారు. ఒకవేళ సమయం లేకపోతే మరో వ్యక్తిచే పంచింగ్ చేయిస్తున్నారు. బయోమెట్రిక్ విధానం వలన సమయపాలన మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం షిప్‌యార్డులో ఉద్యోగులు అధికారులు కలిపి సుమారు 1800 మంది ఉంటారు. ఎండీ సొసైటీ, మాజీ సొసైటీ, ఎల్అండ్ఎం సీరీస్ కార్మికులు దాదాపుగా 500 మంది ఉంటారు. కాంట్రాక్ట్ కార్మికులు పనిని బట్టి వెయ్యి నుంచి 1500 వరకు ఉంటారు. అయితే వీరందరూ కూడా బయోమెట్రిక్‌ను ఉపయోగించి విధులకు హాజరుకావాలి.

ఆంధ్రాబ్యాంక్‌లో సేవలకు అంతరాయం

మల్కాపురం: మల్కాపురం శాఖ ఆంద్రాబ్యాంక్‌లో శుక్రవారం సాంకేతిక లోపం వలన సేవలకు అంతరాయం కలిగింది. ఈ బ్యాంక్‌లో నిత్యం అనేక మంది వచ్చి ఆర్థిక లావాదేవీలను చేపడుతుంటారు. అయితే శుక్రవారం కంప్యూటర్లు మొరాయించడంతో ఆర్థిక లావాదేవీలు జరగక నిరాశతో వెనుదిరిగి వెళ్లారు. ఇదిలావుండగా సాంకేతికలోపం ఏర్పడంతో మల్కాపురం మరిడి మాంబ కల్యాణమండపంలో శుక్రవారం జరిగిన రుణామేళా కార్యక్రమానికి కూడా ఆంద్రాబ్యాంక్ అధికారులు హాజరుకాలేకపోయారు.


సమావేశంలో మాట్లాడుతున్న అప్పలకొండ యాదవ్

బీజేపీ బలోపేతానికి కృషి చేయండి

శ్రీహరిపురం: భారతీయ జనతాపార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త ఎంతగానో కృషి చేయాలని నగర బీజేపీ ప్రధాన కార్య్యదర్శి అప్పలకొండ యాదవ్ పేర్కొన్నారు. గాజువాక ఆర్టీసీ డిపో వద్ద బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈసందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బూత్‌లవారీగా నాయకులందరు కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని సూచించారు. అనంతరం సమావేశానికి అద్యక్షత వహించిన బీజేపీ పశ్చిమ నియోజకవర్గం కన్వీనర్ పోలిమేర శ్రీను మాట్లాడుతూ బీజేపీ చేపడతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రశంసించారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
7386125891 ikm.krishnamurty@gmail.com

వెలగని వీధిలైట్లు

జీవీఎంసీ 61వ వార్డు పరిధిలో సుమారు ఇరవై వరకు వీధి లైట్లు మరమ్మతులకు వచ్చాయి. శ్రీరామ్‌నగర్, కొత్తదిబ్బపాలెం, శ్రీనగర్, దుర్గానగర్ ప్రాంతాల్లో నెలరోజుల క్రితం నుంచి వెలగడం లేదు. వీటిని మరమ్మతులు చేయాలని జీవీఎంసీ వీధిదీపాల నిర్వాహణ విభాగం అధికారులకు ఫిర్యాదు చేశాం. వీధిదీపాల నిర్వాహణ కాంట్రాక్టర్‌కు చెప్పాం.. వారు చేయడం లేదని జీవీఎంసీ అధికారులు చెపుతున్నారు. జీవీఎంసీ వారికి ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోతున్నది. జీవీఎంసీ ఉన్నతాధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

పప్పు రాజారావు, శ్రీనగర్

జోన్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

గ్రేటర్ కమిషనర్ హరినారాయణన్

గాజువాక టౌన్/ అగనంపూడి/ ఆటోనగర్/ అక్కిరెడ్డిపాలెం: పరిధిలోని పలు ప్రాంతాల్లో గ్రేటర్ కమిషనర్ హరినారాయణన్ శుక్రవారం పర్యటించారు. తుంగ్లాం, మింది, అగనంపూడి ప్రాంతాల్లో ఉన్న చెరువులను పరిశీలించారు. చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. 52వ వార్డులో ఉన్న హెచ్‌బీకాలనీ పార్క్ స్థలాన్ని పరిశీలించారు. రైతుబజార్ పక్కనున్న వాకింగ్ ట్రాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీ ప్రదేశాలు ఆక్రమణలకు గురవకుండా ఫెన్సింగ్ వేయాలని అధికారులను ఆదేశించారు. జోన్ పరిధిలోని అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలకు సంబంధించి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కమిషనర్ వెంట జడ్సీ సోమన్నారాయణ, ఈఈ నాగేశ్వరరావు, స్థానిక నాయకులు చిత్తా కనకరాజు, గల్లా రాజు, మామిడి నర్సింగరావు, కరణం సత్యారావు, కడవల వెంకటరమణ తదితరులు ఉన్నారు.


అగనంపూడి చెరువును పరిశీలిస్తున్న కమిషనర్


తుంగ్లాంలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కమిషనర్

నంద్యాలలో ఎమ్మెల్యే పల్లా ప్రచారం


ఎమ్మెల్యే పల్లా, నల్లూరి, గోవిందరెడ్డి

ఉక్కుటౌన్‌షిప్: నంద్యాల ఉప ఎన్నికలకు సంబంధించి టీడీపీ ప్రచార కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, 54వ వార్డు టీడీపీ అధ్యక్షుడు నల్లూరి సూర్యనారాయణ, రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కాకి గోవిందరెడ్డి పాల్గొన్నారు. నంద్యాలలోని 31వ వార్డులో గురువారం వీరు ప్రచారం చేశారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని ఈ సందర్భంగా వీరు తెలిపారు.

డీవీఆర్‌ఈఎస్‌యూ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నూకరాజు


పేర్ల నూకరాజును అభినందిస్తున్న డీవీఆర్‌ఈఎస్‌యూ సభ్యులు

ఉక్కుటౌన్‌షిప్: డీవీఆర్‌ఈఎస్‌యూ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పేర్ల నూకరాజును నియమించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.వి.రమణారెడ్డి అభినందించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్వాసిత ప్రాంతాల నాయకులకు తమ యూనియన్‌లో ప్రాధన్యత కల్పించామన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసనాయుడు, అమర్‌నాథ్, శ్రీనివాసరెడ్డి, సూర్యనారాయణ, ఆదిశేషారావు, పైడిరాజు, ఉదయ్‌శంకర్, టివి.శంకర్, కనకరెడ్డి, త్రినాథరెడ్డి, రవికుమార్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కాపు రిజర్వేషన్ కోసం సమష్టిగా పొరాడదాం'

గాజువాక టౌన్, కూర్మన్నపాలెం: కాపు సంక్షేమ సేవా సంఘం దక్షిణ విభాగం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శుక్రవారం శ్రీకృష్ణదేవరాయ కల్యాణమండపంలో జరిగింది. మాజీ ఎమ్మెల్యే, విభాగం గౌరవ అధ్యక్షుడు చింతలపూడి వెంకట్రామయ్య కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు రిజర్వేషన్ల పోరాటంలో ప్రతిఒక్కరూ భాగస్వాములవ్వా లన్నారు. కాగా.. అధ్యక్షుడిగా మండలి శేషగిరిరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇందల వేంకటరమణ, కోశాధికారిగా మంగా వరప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా చీర వరహాలరావు, ఉపాధ్యక్షులుగా కరణంరెడ్డి నరసింగరావు, నగిరెడ్డి చిన్నారావు, కార్యదర్శిగా కరణం కనకారావు, ట్రస్టీలుగా గొల్లపల్లి సుబ్రహ్మణ్యం, పాండ్రంకి జయరాజునాయుడు, రాజాన రామారావు, నీరుకొండ రామచంద్ర రావు తదితరులు ఎన్నికయ్యారు. పిళ్లా వెంకటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు

హెచ్‌ఎం సత్కారం

పెదగంట్యాడ: బదిలీపై వెళ్తున్న దుర్గవానిపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిని గ్రామ పెద్దలు శుక్రవారం సత్కరించారు. విద్యార్థులను క్రమశిక్షణలో వుంచి బాధ్యతగా విధులు నిర్వహించారని అన్నారు. కార్యక్రమంలో గంట్యాడ గురుమూర్తి, అప్పారావు, కాకినాడ అప్పారావు, ములకలపల్లి ఈశ్వరరావు, చిన్నారావు, చినపెంటయ్య, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

పెదగంట్యాడ: కాలుష్య నివారణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని గాజువాక వర్తక సంఘం అధ్యక్షుడు తిప్పల చినఅప్పారావు అన్నారు. శుక్రవారం వెంకన్నపాలెంలో గంగవరం పోర్టు యాజమాన్యం సమకూర్చిన మొక్కలను ఆయన గ్రామస్థులకు అందజేశారు. వనం మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మురళి, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా రామానుజుల సహస్రాబ్ది ఉత్సవాలు


అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆటోనగర్/అక్కిరెడ్డిపాలెం: శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శ్రీరామానజుల వారికి విశేష పూజలు జరిగాయి. ప్రధాన అర్చకులు వెంకట జనార్దనాచార్యుల పర్యవేక్షణలో శ్రీ రామానుజల సహస్రాబ్ది ఉత్సవాలలో భాగంగా పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం విశేష అలంకరణ చేశారు. 108 కలశాలతో క్షీరభిషేకాలునిర్వహించారు ఈ కార్యక్రమంలో మేనేజర్ పద్మావతి, ఆలయ చైర్మన్ రాజు, ధర్మకర్తలు ఉరుకూటి కనకరాజు, గుర్రం వెంకన్న, నరసింగరావు, కల్యాణ్, కోళ్ల దేవి, శ్రీరామమూర్తి, కాండూరి వేంకటజగనాథాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ పోటీలకు గాజువాక విద్యార్థిని


సాహితిని అభినందిస్తున్న దృశ్యం

గాజువాక టౌన్: బ్రెజిల్‌లో ఈనెల 21 నుంచి జరిగే అంతర్జాతీయ క్యాడిట్ చదరంగం పోటీలకు చలపతి స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతున్న సాహితి వర్షిణి ఎంపికైంది. ఈ సందర్భంగా సాహితిని సంస్థ చైర్మన్ ఎ.బాలరెడ్డి అభినందించి.. మంచి ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. సాహితిని పాఠశాల డీన్ గణేశ్, లీలరత్నకుమారి తదితరులు అభినందించారు.

ఆలయాలలో శ్రావణ శుక్రవారం పూజలు



ఆటోనగర్: శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆటోనగర్ విజయదుర్గా అమ్మవారి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆరవెల్లి కృష్ణశర్మ, కమిటీ సభ్యుల పర్యవేక్షణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డ్రైవర్స్ కాలనీ దుర్గా దేవి ఆలయంలో ప్రధాన ఆర్చకులు సోమేశ్వరశర్మ, ఆలయ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో విశేష అలంకరణ, అభిషేకాలు, కుంకుమ పూజలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ కమిటీ ప్రతినిధులు కేవీఎస్ శంకరరావు, గాదిరాజు కృష్ణంరాజు, మూర్తి, సన్యాసిరావు, శ్రీనివాసరావు, భక్తులు పాల్గొన్నారు.

మట్టి గణపతినే పూజిద్దాం

పెదగంట్యాడ: వినాయక చవితికి మట్టి విగ్రహాన్నే పూజించాలని కోరుతూ చిన కోరాడ దుర్గాదేవి ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. మట్టి విగ్రహాలను వినియోగించి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొక్కల రాజు, కోటి, రాజు, దేముడు, ఆనంద్ వున్నారు.

ఆర్-కార్డుల బదిలీ ప్రక్రియ ప్రారంభం

పెదగంట్యాడ: తండ్రి ఆర్-కార్డును కొడుకుకు బదిలీ చేసుకునే విధంగా ఇటీవల జీవో విడుదల చేయడంతో ఉక్కు నిర్వాసితులు అనేకమంది దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికీ శుక్రవారం బదిలీ ఆర్ కార్డులను ఉక్కు నిర్వాసిత సంఘం నాయకుడు పులి వెంకటరమణారెడ్డి అందజేశారు.

దుర్గాదేవి విగ్రహ ఏర్పాటుకు రాట

గాజువాక టౌన్: లంకా గ్రౌండ్స్‌లో దుర్గాదేవి విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం నిర్వాహకులు రాట వేశారు. ప్రతిష్టాత్మకంగా ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ గాజువాక ఇన్‌చార్జ్ తిప్పల నాగిరెడ్డి, తోట రాజీవ్, ఉరుకూటి అప్పారావు, అనంతలక్ష్మి, బాటా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కన్య స్క్రీన్ 1: జయ జానకీ నాయక
స్క్రీన్-2: దర్శకుడు
శ్రీకన్య స్క్రీన్-3: జయ జానకీ నాయక
విశేష్: దండుపాళ్యం-2;
లక్ష్మి: నేనే రాజు.. నేనే మంత్రి
లక్ష్మీకాంత్: నేనే రాజు.. నేనే మంత్రి
మోహిని(70ఎంఎం): జయ జానకీ నాయక
మోహిని (35 ఎంఎం): లై
మోహిని (మినీ): నక్షత్రం
అరుణ(పెదగంట్యాడ): నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో); జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో) నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో)
ఎస్వీసి లిఖిత (శ్రీహరిపురం): జయ జానకీ నాయక **ఎస్‌టీబీఎల్ స్క్రీన్1:** నేనేరాజు.. నేనే మంత్రి (ఫస్ట్ షో, సెకెండ్ షో);
స్క్రీన్2: జయ జానకీ నాయక (ఆల్ షోస్)
స్క్రీన్3: లై

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... ఇతర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

ఎంవీపీ కాలనీ	7386551742	ఆరిలోవ	9247894287
వెంకోజీపాలెం	7794831614	విశాలాక్షినగర్	9246778829
బీచ్ రోడ్డు	9393394747	రామ్‌నగర్	8341632746
పెదవాల్తేరు	8341850044	ఆశీల్‌మెట్ట	9394123457
		సిరిపురం	9705295939
		మద్దిలపాలెం	9704995599

జీవీఎంసీ పాఠశాలల్లో...

సోలార్ వెలుగులు

తూర్పు నియోజకవర్గంలోని మూడు పాఠశాలల్లో ఏర్పాటు

రూ.10 లక్షలు వెచ్చించిన గ్రేటర్ పాలకులు

విద్యుత్ బిల్లు పొదుపుతోపాటు, పర్యావరణ హితం లక్ష్యం



వాల్తేరు-2లో ఏర్పాటుచేసిన సోలార్ ప్యానెల్స్

పెదవాల్తేరు: ప్రత్యామ్నాయ ఇంధన వనరులు...ఇప్పుడు ప్రతి ఒక్కరి నినాదంగా మారింది. సంప్రదాయ ఇంధన వనరుల కొరత, కాలుష్య సమస్యను దృష్ట్యా సోలార్, విండ్ పవర్ వినియోగంపై పలువురు దృష్టిసారిస్తున్నారు. ప్రభుత్వం కూడా ఈ దిశగా తగు ప్రోత్సాహం అందించడమే కాకుండా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు సోలార్ పవర్ వినియోగించేలా ప్రోత్సహిస్తోంది. తూర్పు నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలే ఇందుకు ఉదాహరణ. నియోజకవర్గంలోని మూడు జీవీఎంసీ పాఠశాలల్లో సోలార్ విద్యుత్ వినియోగిస్తున్నారు.

బిల్లు భారం తగ్గించేందుకే...

ఒకప్పుడు పాఠశాలలో విద్యుత్ వినియోగం అత్యల్పం. కొన్ని సందర్భాల్లో అసలుఉండేది కాదు. క్రమేపీ సదుపాయాలు పెరగడం, కంప్యూటర్ విద్యుత్ ఫ్యాన్లు, లైట్లు అందుబాటులోకి రావడంతో విద్యుత్ అవసరం పెరిగింది. ముఖ్యంగా విశాఖ నగరం వంటి ప్రాంతాల్లో స్మార్ట్ క్లాస్ రూంలు, డిజిటల్ క్లాస్ రూంలు ప్రారంభమయ్యాయి. కంప్యూటర్లు అందుబాటులోకి వచ్చాయి. విద్యార్థులకు చాలా అంశాలు కంప్యూటర్‌పైనే వివరించాల్సి వస్తోంది. దీంతో కంప్యూటర్ల వినియోగంతో

ఎక్స్‌పోర్ట్, ఇంపోర్ట్ యూనిట్లు



పాటు విద్యుత్ వినియోగం పెరిగింది. సహజంగానే బిల్లు కూడా అధికంగా వస్తోంది. ప్రభుత్వ పాఠశాలల విద్యుత్ బిల్లు అంటే ప్రత్యక్షంగా సర్కారుపైనే భారం. బిల్లు భారాన్ని దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గంలోని మూడు జీవీఎంసీ పాఠశాలల్లో సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాల్తేరు-1, 2 ప్రాథమిక పాఠశాలలతో పాటు కేడీపీఎం ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం సోలార్ విద్యుత్ వినియోగిస్తున్నారు. విద్యాలయాలను స్వయం విద్యుత్‌ఉత్పత్తి కేంద్రాలుగా మార్చాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం మూడు పాఠశాలల్లో సోలార్ వ్యవస్థ కోసం రూ.10 లక్షలు వెచ్చించారు.

నెడ్‌క్యాప్...జీవీఎంసీ

పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ సదుపాయం కోసం జీవీఎంసీ, నెడ్‌క్యాప్ సంయుక్తంగా చర్యలు చేపడుతున్నాయి. 17వ వార్డులోని కేడీపీఎం ఉన్నత పాఠశాలలో 3కేవీ సామర్థ్యం, 18వ వార్డులోని వాల్తేరు-1, 2 పాఠశాలల్లో 2 కేవీ సామర్థ్యం ఉన్న సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేశారు. ఒక్కో కేవీ సామర్థ్యం అంటే 120 యూనిట్ల విద్యుత్ లభిస్తుంది. ప్రస్తుతం కేడీపీఎం పాఠశాలకు నెలకు360 యూనిట్లు, మిగిలిన రెండు పాఠశాలలకు నెలకు 240 యూనిట్ల విద్యుత్ అందుబాటులో ఉంది. అన్ని పాఠశాలల్లోనూ ఇంపోర్ట్, ఎక్స్‌పోర్ట్ యూనిట్లు ఏర్పాటు చేశారు. దీనివల్ల ఉత్పత్తి అయిన విద్యుత్ వాడుకునేందుకు ఇంపోర్ట్ యూనిట్ ఉపయోగపడగా, ఎక్స్‌పోర్ట్ యూనిట్ నుంచి మిగులు విద్యుత్ విద్యుత్ కేంద్రానికి వెళ్తుందని జీవీఎంసీ నెడ్‌క్యాప్ సభ్యుడు నాగిరెడ్డి తెలిపారు.

వినియోగంతోపాటు ఆదాయం



మా పాఠశాలతో పాటు శానిట్రీ, రెవెన్యూ విభాగం వాళ్లు సోలార్ విద్యుత్ వాడుతున్నారు. మేము గతంలో రూ.2500 నుంచి రూ.3 వేల వరకు విద్యుత్ బిల్లు చెల్లించేవాళ్లం. ప్రస్తుతం రూ.15 వేలు వస్తోంది. పాఠశాలలో సోలార్ విద్యుత్ వినియోగం వల్ల ఆదాయం కూడా సమకూరుతోంది. కొన్ని సందర్భాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయినా సోలార్ విద్యుత్ ఉండడం వల్ల పనులకు ఎటువంటి ఆటంకం కలగడం లేదు. మంచి ఉపయుక్తమైన విధానం.

- జి.కృష్ణవేణి, హెచ్‌ఎం,
వాల్తేరు-2 జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల

షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించిన ఎస్పీ



కొత్త ఫ్లోర్ ప్రారంభ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న రాహుల్‌దేవ్ శర్మ

విశాలాక్షినగర్: విశాలాక్షినగర్‌లోని ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ క్వార్టర్స్ మైదానాన్ని ఆనుకుని వాణిజ్య సముదాయ భవనంపై నూతనంగా నిర్మించిన మరో ఫ్లోర్‌ను శుక్రవారం ఉదయం రూరల్ ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ ప్రారంభించారు. అలాగే ఆర్మ్‌డ్ రిజర్వ్ మైదానంలో ప్రారంభమైన పోలీస్ స్పోర్ట్స్ మీట్‌ను సందర్శించి వాలీబాల్ పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చినవాల్తేరు సీబీఐ డౌన్‌లో డెంగ్యూ కలవరం



వివరాలు సేకరిస్తున్న లక్ష్మీ తులసి

పెదవాల్తేరు: చినవాల్తేరు సీబీఐ డౌన్ కాపుకాలనీలోని కె.నాయుడు (32) అనే వ్యక్తి డెంగ్యూతో బాధపడుతున్నట్లు నిర్ధారణ అయిందని గ్రేటర్ జోన్-2 హెల్త్ ఆఫీసర్ లక్ష్మీ తులసి తెలిపారు. శుక్రవారం బాధితుని నివాసానికి వెళ్లి వివరాలు సేకరించారు. వ్యాపారం పనులపై భువనేశ్వర్ వెళ్లిన నాయుడు అటునుంచి వచ్చాక జ్వరం బారిన పడ్డాడని, ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందాడని తెలిపారు. స్వస్థత చేకూరక పోవడంతో కేజీహెచ్‌కి వెళ్లగా రక్తపరీక్షల్లో డెంగ్యూ ఉన్నట్లు నిర్ధారణ అయిందని ఆమె తెలిపారు. ఈ కేసు దృష్ట్యా పరిసరాల్లో దోమల నివారణ మందు చల్లించినట్లు తెలిపారు. ఆమె వెంట బయాలజిస్ట్ మణి ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఆరిలోవ: విశాలాక్షినగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ స్తంభాలు కొన్ని రోడ్డుకు అడ్డంగా ఉండడంతో వాటిని మార్చే పనులు చేపడుతున్నందున శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 3 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామని జోన్-3 డీఈ పి.ఎస్.ఎస్.వి.మూర్తి, విశాలాక్షినగర్ ఏఈ పావని తెలిపారు. ఈ కారణంగా హనుమంతవాక, కాంత్రినగర్, సంజయ్‌గాంధీకాలనీ, యూజీడీ పంప్‌హౌస్, ఎల్.వి.ప్రసాద్ ఆసుపత్రి ప్రాంతాలకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

'మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి'



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రమిస్తున్న విద్యార్థి సంఘం

ఎంవీపీ కాలనీ: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిని పదవినుంచి తొలగించాలని వైయస్‌ఆర్ స్టూడెంట్ యూనియన్ డిమాండ్ చేసింది. శుక్రవారం ఏయూలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు మాట్లాడుతూ మంత్రిది కుల దురహంకారమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాజ్యాంగం పట్ల ఏ మాత్రం గౌరవం ఉన్నా ఆదినారాయణరెడ్డిని పదవినుంచి తొలగించి దళితులపట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. సంస్థ రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్, టి.సురేష్‌కుమార్, యం.సురేష్‌కుమార్, విద్యార్థి నాయకులు, నిరుద్యోగ పోరాట సమితి అధ్యక్షుడు మర్రివేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా సమావేశాలకు హాజరుకండి

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.కోటేశ్వరరావు



జోడుగుళ్లపాలెంలో పర్యటిస్తున్న నాయకులు

విశాలాక్షినగర్: దక్షిణ భారత దేశంలో భారతీయ జనతా పార్టీని పటిష్టం చేయడం లక్ష్యంగా పనిచేస్తున్న పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఈనెల 28, 29, 30 తేదీల్లో విజయవాడలో ఏర్పాటుచేయనున్న సమావేశాలకు ఆహ్వానితులంతా హాజరు కావాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.కోటేశ్వరరావు తెలిపారు. విశాలాక్షినగర్, జోడుగుళ్లపాలెంలో ఉన్న తమ పార్టీ బీసీ నాయకులను సమావేశానికి ఆహ్వానించేందుకు శుక్రవారం వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశాలకు పార్టీ నాయకులతో సమావేశాల అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తారని తెలిపారు. ఈ సమావేశాల సందర్భంగా రెండువేల మంది బీసీ నాయకులతో అమిత్‌షాను సన్మానించనున్నట్లు చెప్పారు. కోటేశ్వరరావు వెంట పార్టీ నాయకులు ఎం.కనకారావు, సుశీలమ్మ, పి.రవికుమార్, ఉమ్మిడి సుజాత, దేవసింగ్‌నాయక్ రాథోడ్, బి.వి.రమణమూర్తి తదితరులు ఉన్నారు.

తడి-పొడి చెత్తపై కార్మికులకు అవగాహన




అవగాహన కల్పిస్తున్న జెడ్సీ నల్లనయ్య

వెంకోజిపాలెం: పారిశుధ్య పనులు చేపట్టే కార్మికులకు శుక్రవారం 'తడి- పొడి' చెత్తను వేరు చేయడంపై అవగాహన కార్యక్రమం జరిగింది. 9వ వార్డు కార్యాలయం వద్ద 9, 10 వార్డుల పారిశుధ్య కార్మికులకు జరిగిన కార్యక్రమంలో రెండో జోన్ కమిషనర్ పి.నల్లనయ్య పలు అంశాలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించడం వల్ల డంపింగ్ పని సులువవుతుందని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇందుకు ఎవరైనా నివాసితులు సహక రించకుంటే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఏఎంహెచ్‌వో లక్ష్మీతులసి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులంతా తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని, తద్వారా తమ తమ ప్రాంతాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 9, 10 వార్డుల శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు శ్యామ్‌సుందర్, జొన్నాడ వెంకటరావు, మేస్త్రి సూర్యనారాయణ, శుభ్రం సూపర్‌వైజర్లు నమ్మి చిన్నరాజు, జి.బాబు తదితరులు పాల్గొన్నారు.

నిర్వహణ చెత్త

- డంపింగ్ యార్డులా మారుతున్న ఖాళీ స్థలాలు
- చెత్తాచెదారంతో నిండిపోతున్న ప్రదేశాలు
- దోమలతో అల్లాడిపోతున్న స్థానికులు
- పట్టించుకోని ప్రజారోగ్య శాఖ అధికారులు



డాబాగార్డెన్స్ భానుస్ట్రీట్‌లోని ఎస్టీ హాస్టల్ పక్కన ఖాళీ స్థలంలో మినీ యార్డ్‌గా తయారైన దృశ్యం

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో దేశంలోనే విశాఖకు మూడవ స్థానం. సుందర నగరంగా విశేష కీర్తి దీని సొంతం. కానీ నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ ఘోరం. ఎక్కడ చూసినా చెత్తాచెదారం దర్శనం. దోమల కారణంగా వ్యాధుల విజృంభణతో జనం సతమతం. ప్రధానంగా జీవీఎంసీ 20, 22, 27 వార్డుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది.



22వ వార్డులో..

విశాఖపట్నం: జీవీఎంసీ 22వ వార్డులో చెత్తకుప్పలతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ చెత్తను తొలగించడంలో పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పెయిందొరపేట, జబ్బర్‌తోటలోని సులభ్ కాంప్లెక్స్ పక్కన గతంలో డంపర్‌బిన్ ఉండేది. ఇటీవల దానిని తొలగించడంతో స్థానికులు చెత్తా చెదారాన్ని రోడ్డు మీదే వేస్తున్నారు. ప్రస్తుతం పెయిందొరపేట ముస్లిం బరియల్ గ్రౌండ్ డంపింగ్ యార్డుగా మారిపోయింది. వర్షం కురిసిన సమయంలో ఆ బరియల్ గ్రౌండ్ బురదమయంగా మారిపోతోంది. పారిశుధ్య సిబ్బంది ఈ ప్రాంతాన్ని పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

డాబాగార్డెన్స్: జీవీఎంసీ 27వ వార్డు భానుస్ట్రీట్‌లోని ఎస్టీ హాస్టల్ పక్కనున్న స్థలం డంపింగ్ యార్డును తలపిస్తోంది. ఆ ప్రైవేటు స్థలంలో పిచ్చిమొక్కలతోపాటు ఇతరత్రా భారీ యంత్రాలు ఉండిపోవడంతో ఈ ప్రాంతవాసులంతా నిత్యం వివిధ రోగాలతో సతమవుతున్నారు. జీవీఎంసీ ప్రజారోగ్య శాఖ అధికారులకు స్థానికులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వర్షం పడితే పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. సాయంత్రం వేళలో దోమలతో పాటు వివిధ క్రిమికీటకాలు నివాసాల్లోకి వస్తుండడంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు.





ఆంథోని నగర్‌లో..

20వ వార్డులో..

మహారాణిపేట: జీవీఎంసీ 20వ వార్డు ఆంథోనినగర్‌లోని ఖాళీ ప్రదేశాల్లో చెత్తాచెదారం గుట్టలుగా పేరుకు పోతోంది. కోర్టు సమీపంలోని ప్రైవేటు స్థలంలో స్థానికులు చెత్తా చెదారం వేస్తుండడంతో ఇది డంపింగ్ యార్డులా తయారయింది. స్థానికుల ఫిర్యాదు మేరకు జీవీఎంసీ సిబ్బంది నామమాత్రంగా శుభ్రం చేసి వదిలేశారు. పూర్తి స్థాయిలో శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వెలువడడంతో పాటు దోమలు విజృంభిస్తున్నాయి. వర్షాలు కురిసినప్పుడు పరిస్థితి మరీ ఘోరంగా ఉంటోంది.



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ఎస్ఐ రామారావు, పోలీస్ సిబ్బంది

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

జ్ఞానాపురం: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హార్బర్ ట్రాఫిక్ ఎస్ఐ ఆర్.రామారావు సూచించారు. శుక్రవారం కాన్వెంట్ జంక్షన్‌లో ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలను సూచించే ప్లకార్డులు ప్రదర్శించారు.

మద్యం సేవించి ఆటోలు నడిపితే కఠిన చర్యలు

లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరమని హార్బర్ ఎస్ఐ ఆర్.రామారావు అన్నారు. ఆటో డ్రైవర్లకు శుక్రవారం హార్బర్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మద్యం సేవించి ఆటోలు నడిపినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

జ్ఞానాపురం: జీవీఎంసీ 29వ వార్డు అచ్చియ్యమ్మపేట ఎన్టీఆర్ విగ్రహం ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యేను కలిసి వినతులు అందజేశారు. సుమారు 150 వినతులు రాగా, పించన్ల కోసం అధిక మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ 29వ వార్డు ప్రజల కోసం ఈ ప్రజాదర్బార్‌ను ఏర్పాటు చేశామన్నారు. టీడీపీ నేతలు బర్రికోదండం, సత్య, సతీష్, సత్యనారాయణ, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి

ముస్లింల సంక్షేమానికి కృషి

పూర్ణామార్కెట్: ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం ప్రతి ఏటా రూ.800 కోట్లు కేటాయిస్తోందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం 23వ వార్డులో ముస్లిం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముస్లింల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్మికులకు అవగాహన కల్పిస్తున్న రైల్వే అధికారులు

రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛతపై అవగాహన

విశాఖపట్నం: తూర్పుకోస్తారైల్వే వాల్తేరు డివిజన్ నిర్వహిస్తున్న స్వచ్ఛతా పక్వాడా పక్షోత్సవాలు నాల్గవ రోజుకు చేరాయి. దీనిలో భాగంగా శుక్రవారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో స్టేషన్, స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంపై సదస్సు, వర్క్‌షాపు నిర్వహించారు. రైల్వే స్టేషన్, విశ్రాంతి గదులు, రన్నింగ్ రూమ్, ఆస్పత్రి, రైల్వే క్వార్టర్స్‌ల పరిసర ప్రాంతాల్లో ఉమ్మి వేయడం అపరిశుభ్రతకు కారణమని తెలిపే పోస్టర్లను అతికించారు. సీసీ టీవీ ద్వారా డీఆర్ఎం మధుర్ ప్రయాణికులకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ సందేశాన్నిచ్చారు. వాల్తేరు డివిజన్ డీసీఎం రామ్మోహనరావు, స్టేషన్ డైరెక్టర్ దివాకర్ పండా, కమర్షియల్ మేనేజర్ రామకృష్ణ, ప్రభాకర్ పాల్గొని రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫాంపై పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాట్‌ఫాం, ట్రాక్, ఇతర పరిసరాల్లో ఎటువంటి చెత్తా చెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతోపాటు విధుల నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం పాటించాలన్నారు. అనంతరం నేరుగా ప్రయాణికుల వద్దకు వెళ్లి పారిశుధ్య నిర్వహణపై అవగాహన కల్పించారు.

వివాహిత అదృశ్యం

మహారాణిపేట: నౌరోజీరోడ్డులోని ఓ మెస్‌లో పని చేస్తున్న వివాహిత అదృశ్యమైంది. ఉదయం పనిలోకి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆమె భర్త మహారాణిపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రెల్లి వీధికి చెందిన బెండుబోయిన సంధ్య (22)కు గత ఏడాది సురేష్ అనే వ్యక్తితో వివాహమైంది. ఆమె మహారాణిపేటలోని నౌరోజీరోడ్డులోని ఓ మెస్‌లో కొంతకాలంగా పని చేస్తోంది. ఈ నెల 14వ తేదీ ఉదయం 9 గంటలకు ఇంటి నుంచి మెస్‌కు వెళ్లింది. తిరిగి సాయంత్రం 4 గంటలకే మెస్ నుంచి వెళ్లిపోయి తిరిగి ఇంటికి చేరుకోలేదు. ఆమె భర్త చుట్టు పక్కల ప్రాంతాలు, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎర్నిమాంబ ఆలయ ఈవోకు సత్కారం

జ్ఞానాపురం: ఉత్తమ ఉద్యోగిగా డిప్యూటీ సీఎం నిమ్మకాయల చినరాజప్ప నుంచి ఈ నెల 15న ప్రశంసాపత్రాన్ని అందుకున్న ఎర్నిమాంబ దేవస్థానం ఈవో కీర్తి శ్రీనివాసరావును శుక్రవారం ఆలయ సంక్షేమ సంఘం ప్రతినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గవర రమణ, ప్రతినిధులు నర్సింగరావు, పార్థసారథి శర్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.



చెత్త విధానంతో కంపుకంపు

- తరలింపునకు నోచుకోని డంపర్‌బిన్లు
- ఎక్కడి చెత్తాచెదారం అక్కడే..
- పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యం
- స్థానికులకు తప్పని ఇబ్బందులు
- పట్టించుకోని అధికార యంత్రాంగం


వాంబే కాలనీలో నెలకొన్న అపరిశుభ్రత


మాణిక్యాంబ కాలనీలో రోడ్డుపైకి చేరుతున్న మురుగునీరు


బర్మాకాలనీలో రోజుల తరబడి రోడ్డుపై ఉన్న చెత్త

మురళీనగర్ : 'స్వచ్ఛ విశాఖ...' అంటూ జీవీఎంసీ అధికారులు చేస్తున్న ప్రకటనకు, నగర వీధుల్లో కనిపిస్తున్న వాస్తవ పరిస్థితులకు ఎక్కడా పొంతన లేకుండా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్మార్ట్‌సిటీ నగరంగా పేర్కొంటున్నప్పటికీ పలు ప్రాంతాల్లో ఆ ఛాయలేవీ కనిపించడం లేదన్న అసంతృప్తి వ్యక్తమవుతున్నది. ఎక్కడికక్కడే చెత్త, కాలువల్లో పూడికలు తొలగించకపోవడం, రోడ్లపైనే చెత్తాచెదారాలను వదిలి వేయడం.. చూస్తుంటే ప్రజారోగ్యం కోసం జీవీఎంసీ ప్రాధాన్యం ఇవ్వడం లేదనే అభిప్రాయం కలుగుతున్నదని పలువురు మండిపడుతున్నారు. అనేక చోట్ల డంపర్‌బిన్లు ఉన్నా వాటిల్లో చెత్తాచెదారాలు నిండినప్పటికీ వారాల తరబడి తరలించడం లేదని, దీనివల్ల తీవ్ర దుర్గంధం, దోమలు తదితర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జీవీఎంసీ 38వ వార్డులో డంపర్‌బిన్ల తరలింపు విషయంలో పారిశుధ్య సిబ్బంది ఎనలేని నిర్లక్ష్యం చూపిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. దీంతో తీవ్ర దుర్వాసన వెలువడుతుండడంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించలేక పోతున్నామని వాపోతున్నారు. ఈ వార్డులోని మాణిక్యాంబ కాలనీ, బర్మా కాలనీ కె.కాలనీ ఉన్నత పాఠశాల వద్ద పరిస్థితి మరీ ఘోరంగా ఉంటున్నది. ఎక్కడ చెత్త అక్కడే ఉంటున్నది. ముఖ్యంగా మాణిక్యాంబ కాలనీలోని కాలువల్లో చెత్త తొలగించకపోవడంతో వర్షాలకు రోడ్లపైకి మురుగు నీరు వచ్చి పరిసరాలు కంపుకొడుతున్నాయి. పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కారణంగా ఈ దుస్థిది దాపురిస్తున్నదని, దీనివల్ల తాము ఇబ్బందుల పాలవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


అక్కయ్యపాలెం తరలించని డంపర్‌బిన్

అక్కయ్యపాలెంలో..

అక్కయ్యపాలెం : నగర పరిధి 32వ వార్డులోని పలు ప్రాంతాల్లో చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. వీటిని పారిశుధ్య సిబ్బంది తొలగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతి రోజు చెత్తకుప్పలు తొలగించాల్సిన పారిశుధ్య సిబ్బంది తొలగించకపోవడంతో కుక్కలు, పందికొక్కులు చెల్లాచెదురు చేస్తున్నాయని అంటున్నారు. ఆ చెత్త రోడ్డుపైకి రావడంతో పారిశుధ్య అస్తవ్యస్తంగా తయారవుతున్నదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. డంపర్‌బిన్ నిండిపోయినా సిబ్బంది తరలించడం లేదని, దుర్వాసనతో ఉండలేకపోతున్నామని అంటున్నారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. వర్షాకాలం కావడంతో సమస్య మరింత జఠిలంగా ఉందని అంటున్నారు. వివిధ రకాల వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముస్లిం తాటిచెట్లపాలెం, అక్కయ్యపాలెం ప్రధాన రహదారి, అబీద్‌నగర్ తదితర ప్రాంతాల్లో చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్తకుప్పలు తొలగింపునకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.


ముస్లిం తాటిచెట్లపాలెంలో రహదారి పక్కనే పడేసిన చెత్త


షూటింగ్ ప్రారంభోత్సవంలో చిత్ర యూనిట్ సభ్యులు

'చెప్పాలని చిన్ని ఆశ..' షూటింగ్ ప్రారంభం

అక్కయ్యపాలెం : మిరాకిల్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న 'చెప్పాలని చిన్ని ఆశ..' చిత్రం షూటింగ్ శుక్రవారం లలితానగర్‌లోని సమ్ స్టూడియోలో ప్రారంభమైంది. మొదటి షాట్‌ను చిత్ర కథానాయకుడు శివచాణక్యపై చిత్రీకరించారు. ఈ షాట్‌కు చిత్ర దర్శకుడు బమ్మిడి గీతాప్రసాద్ దర్శకత్వం వహించగా, రచయిత చైతన్య కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా గీతా ప్రసాద్ మాట్లాడుతూ ఈ చిత్రాన్ని విశాఖ కళాకారులతో నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే రెండు షెడ్యూల్‌లో చిత్రం పూర్తవుతుందన్నారు. సెప్టెంబర్ మొదటి వారం నుంచి చిత్రం షూటింగ్ ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. హీరోయిన్‌గా వారాహి, సహాయ నటులుగా రాజేశ్వరి, గణేష్, వైజాగ్ రాజు నటిస్తున్నారు. రచన మల్లాది విజయ్, నిర్వహణ, సలహాదారులు చైతన్య, మ్యూజిక్, గీతాప్రసాద్ వ్యవహరిస్తున్నారు.

జిమ్నాస్టిక్స్ టోర్నీలో విజేతలకు అభినందనలు


పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న మధుకుమార్ తదితరులు

విశాఖపట్నం (స్పోర్ట్సు): కాకినాడలోని క్రీడాప్రాధికార సంస్థ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్ బుల్లయ్య కళాశాల విద్యార్థులు పతకాలు సాధించారు. సీనియర్ విభాగంలో పోటీపడిన డి.మోహన్‌కుమార్ ఫ్లోర్ ఎక్సర్‌సైజ్‌లో రజతం, టేబుల్ వాల్ట్ అంశంలో కాంస్య పతకం సాధించగా.... మరో క్రీడాకారుడు కె.సత్యకుమార్ ఫ్లోర్ ఎక్సర్‌సైజ్‌లో కాంస్య పతకం దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా శుక్రవారం బుల్లయ్య కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్ తన చాంబర్‌లో జిమ్నాస్టిక్స్ క్రీడలో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు కళాశాల డెరెక్టర్ కె.సత్యనారాయణ, కో-ఆర్డినేటర్ కేవీఎల్ పురుషోత్తం, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.పోలిరెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు వై.శ్రీనివాసరావు, బీఆర్ఎస్ లక్ష్మణరెడ్డి తదితరులు క్రీడాకారులను అభినందించారు.

మెరుగైన వైద్య సేవలకు కృషి

ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల ప్రాజెక్టు మేనేజర్ సుబ్బారావు


ఎమ్మార్ వ్యాక్సిన్లు వేస్తున్న తీరును పరిశీలిస్తున్న సుబ్బారావు

అక్కయ్యపాలెం : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్టు ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల ప్రాజెక్టు మేనేజర్ సుబ్బారావు అన్నారు. ఎన్జీజీవోఎస్ కాలనీలోని ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. సిబ్బంది పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సిన్లు వేస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం సుబ్బారావు మాట్లాడుతూ ఆస్పత్రిలో రోగులకు ఎటువంటి ఇబ్బంది కలిగినా సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు, సాయంత్రం నాలుగు నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ఈ ఆరోగ్య కేంద్రంలోని వైద్యుడు, సిబ్బంది రోగులకు అందుబాటులో ఉంటారన్నారు. అలాగే 29 వివిధ రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు.



సెలూన్ ప్రారంభోత్సవం

బీఈ సెలూన్‌ను ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, బీజేపీ నగర ఉపాధ్యక్షురాలు శ్యామలదీపిక, టీడీపీ నగర జనరల్ సెక్రటరీ చోడే వెంకటపట్టాభిరామ్ తదితరులు - మురళీనగర్

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

మురళీనగర్ : మాధవదార 11 కేవీ ఫీడర్‌లో మరమ్మతులు కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని జోన్-2 డీఈ పి.సీతారాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు అయ్యప్పనగర్, మాతా కాలనీ, రాజీవ్‌నగర్, గాంధీనగర్, వంశీనగర్, కుంచుమాంబ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదని, అలాగే మధ్యాహ్నం 2.30ల నుంచి సాయంత్రం 5.30ల వరకు పార్వతినగర్, జాకీర్‌హుస్సేన్‌నగర్,సాయినగర్,లక్ష్మీనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

నిర్లక్ష్యానికి తప్పదు భారీ మూల్యం


- విద్యుత్ స్తంభాలను చుట్టేసిన మొక్కలు
- తరచూ సరఫరాలో అంతరాయం
- పట్టించుకోని ఆర్ఈసీఎస్ అధికారులు

పరవాడ: మండల వ్యాప్తంగా పలు చోట్ల విద్యుత్ స్తంభాలకు తీగజాతి పొదలు అల్లుకుని ప్రమాదకరంగా మారాయి. ఎప్పుడు ఎక్కడ షార్ట్‌సర్క్యూట్ జరుగుతుందో తెలియని పరిస్థితి. సంబంధిత ఆర్ఈసీఎస్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. విద్యుత్ స్తంభాలతో పాటు పలు ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఇదే పరిస్థితి. పరవాడ శ్మశాన వాటిక సమీపంలో ఉన్న విద్యుత్ స్తంబాలతో పాటు తానాం - పరవాడ ప్రధాన మార్గంలో పలు విద్యుత్ స్తంభాలను ముళ్లపొదలు కమ్మేసాయి. రావాడ, వాడచీపురపల్లి, నాయుడుపాలెం, దేశపాత్రునిపాలెం, తాడి, బొద్దపువానిపాలెం, పి.భోనంగి, పెదముషిడివాడ, కన్నూరు పంచాయతీల శివారు గ్రామాల్లో పలు చోట్ల విద్యుత్ స్తంభాల చుట్టూ ఏపుగా ముళ్ల పొదలు పెరిగిపోయాయి. ముళ్ల పొదలు విద్యుత్ వైర్లకు తగలడం వల్ల తరచూ షార్ట్ సర్క్యూట్ అయ్యి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. ఏదైనా సమస్య ఎదురైతే పలు చోట్ల స్తంభం ఎక్కే అవకాశం కూడా లేదు. ఇప్పటికైనా ఆర్ఈసీఎస్ అధికారులు స్పందించి స్తంభాలకు అల్లుకున్న ముళ్ల పొదలను తొలగించాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.


పరవాడ నుంచి భరణికం వెళ్లే రహదారిలోని స్తంభం


తాడి వెళ్లే దారిలో ఓ స్తంభం

అల్లుకున్న తీగలను తొలగించాలి



విద్యుత్ స్తంభాల వైర్లకు అల్లుకున్న తీగజాతి మొక్కలను తొలగించాలి. వీటి కారణంగా విద్యుత్ సరఫరాకు తరుచూ ఆటంకం ఏర్పడుతుంది. ఆర్ఈసీఎస్ అధికారులు తక్షణమే వీటిపై దృష్టి సారించాలి. వర్షాకాలంలో వీటి వల్ల చాలా ప్రమాదం ఉంది. అధికారులు తక్షణమే స్పందించి విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న తీగజాతి మొక్కలను తొలగించేందుకు చర్యలు చేపట్టాలి.

- దానబోయిన నీలకంఠరావు, తాడి


పరవాడ - తానాం రోడ్డులో

కరణం కోనేరు అభివృద్ధికి ప్రణాళిక


లయన్స్ క్లబ్ ప్రతినిధులతో మాట్లాడుతున్న జీవీఎంసీ కమిషనర్

లంకెలపాలెం : కరణం కోనేరును సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు రూపొందించినట్లు జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. జీవీఎంసీ 56వవార్డు పరిధి లంకెలపాలెం జాతీయరహదారి శ్రీరామ్‌నగర్ కాలనీ సమీపంలో ఉన్న కరణం కోనేరును శుక్రవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనేరులో అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చుట్టూ వాకింగ్‌ట్రాక్ నిర్మాణం చేపట్టడంతో పాటు పార్క్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. కోనేరు ప్రాంతంలో కొంతమేర అభివృద్ధి పనులు నిర్వహించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సోమన్నారాయణ, ఈఈ నాగేశ్వరరావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు బి. ఆనందరావు, యలమర్తి వెంకటరావు, పచ్చికోరు రమణమూర్తి, శ్యామ్, గొరుపూటి దేముడు తదితరులు పాల్గొన్నారు.

లా వర్సిటీ క్యాంపస్‌లో ఆంధ్రా బ్యాంక్ ఏటీఎమ్


ఏటీఎమ్‌ను ప్రారంభిస్తున్న బ్యాంకు డీఎం, వర్సిటీ వీసీ

సబ్బవరం,రూరల్ : దామోదారం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో ఆంధ్రాబ్యాంకు ఏటీఎమ్ కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. బ్యాంకు డివిజనల్ మేనేజర్ కోటేశ్వరరావుతో కలిసి వర్సిటీ వీసీ కేశవరావు ఏటీఎమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ వర్సిటీ వీసీ విజ్ఞప్తి మేరకు ఇక్కడ ఏటీఎమ్ మెషిన్ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. వర్సిటీ వీసీ కేశవరావు మాట్లాడుతూ ఆంధ్రా బ్యాంకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా బ్యాంకు సబ్బవరం శాఖ మేనేజర్ నరేంద్ర, అసిస్టెంట్ మేనేజర్ దుర్గాప్రసాద్, వర్సిటీ రిజిస్ట్రార్ దయానందమూర్తి, డీన్ శ్రీదేవి, సహాయ రిజిస్ట్రార్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరంలో ఎంఆర్ వ్యాక్సినేషన్


విద్యార్థులకు టీకాలు వేస్తున్న సిబ్బంది

సబ్బవరం,రూరల్ : సబ్బవరం మండలంలో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం జోరుగా జరుగుతుంది. శుక్రవారం సబ్బవరం ప్రాథమిక పాఠశాలలో 15 ఏళ్ల లోపు వయసు ఉన్న 73 మంది విద్యార్థులకు, స్థానికంగా నివాసముంటున్న మరో 40 మందికి టీకాలు వేశారు. ఏన్ఎం మారమ్మ ఆధ్వర్యంలో సిబ్బంది టీకాలు వేశారు. ఈ సందర్భంగా మారమ్మ మాట్లాడుతూ పదిహేనళ్లపు పిల్లలకు టీకా తప్పనిసరి అని, తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఆర్.సరోజాకుమారి, ఉపాధ్యాయులు బీఎన్ మూర్తి, అమల, ఐసీటీసీ సిబ్బంది సింహాద్రి, బేబీరాణి, ఆశ వర్కర్ జి.పార్వతి పాల్గొన్నారు.

శ్రీవారికి పంచామృతాభిషేకం



పెందుర్తి : స్థానిక వెంకటాద్రి శిఖరంపై ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శ్రీవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. స్వామివారి మూల విరాట్‌కు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. విశేష అర్చనలు చేసి అఖండ హారతులిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధానర్చకులు మహర్తిరామానాజుచార్యులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ భక్తులకు ఇబ్బంది కలుగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసింది.

సాక్షర భారత్ విలేజ్ కో ఆర్డినేటర్‌కు ఆర్థిక సాయం

పరవాడ: తానాం గ్రామంలో సాక్షర భారత్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న పైలా సత్యవతికి తోటి కో ఆర్డినేటర్లు రూ.24 వేలు సాయం అందజేశారు. సత్యవతి భర్త అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. తమ వంతు సాయంగా సహద్యోగులు సమకూర్చిన రూ.24 వేలను ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు చేతుల మీదుగా శుక్రవారం సత్యవతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సాక్షర భారత్ కో ఆర్డినేటర్ చీపురపల్లి శ్రీనివాసరావు, టీఎన్‌టీయూసీ నాయకుడు రొంగలి గోపాలకృష్ణ, కె.శ్రీనివాసరావు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మా భూములను మా పేర్లతో ఆన్‌లైన్ చేయండి

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన రైతులు

పరవాడ: వాడచీపురపల్లి తూర్పు ఖండం రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 321/1లోని 148 ఎకరాల భూమిని తమ పేర్లతో ఆన్‌లైన్ చేయాలని నాయుడుపాలెం, ముత్యాలమ్మపాలెం గ్రామాలకు చెందిన రైతులు కోరుతున్నారు. ఇదే విషయమై శుక్రవారం పరవాడ తహసీల్దార్ మల్లేశ్వరరావును కలిసి వినతి పత్రం అందజేశారు. సర్వే నంబర్ 321/1లోని 148 ఎకరాల భూమికి సంబంధించి అన్ని రికార్డులు తమ వద్ద ఉన్నాయని, అలాగే పట్టాదారు పాసు పుస్తకాలు కూడా వున్నాయని పేర్కొన్నారు. ఆ భూముల్లో తామంతా వ్యవసాయం చేసుకుంటున్నామని వివరించారు. కొంత మంది వ్యక్తులు మా భూములను మాకు తెలియకుండా దొంగ డాక్యుమెంట్లును సృష్టించి కాజేయాలని చూస్తున్నారని తెలిపారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్నరైతులు

మా వద్ద వున్న రికార్డులను పరిశీలించి మాకు న్యాయం చేయండంటూ తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జి.ఈశ్వరరావు, చేపల మసేను, ఎస్.నూకరాజు, సీహెచ్ అమ్మోరు, పి.రామారావు, పైలా మహలక్ష్మి, బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలను కార్యకర్తలే ప్రజల్లోకి తీసుకెళ్లాలి : అదీప్‌రాజ్



సమావేశంలో మాట్లాడుతున్న అదీప్‌రాజ్

సబ్బవరం : వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సబ్బవరంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మండల కార్యవర్గంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదీప్‌రాజ్ మాట్లాడుతూ పార్టీ అదిష్టానం ఆదేశాల మేరకు ప్రతీ కార్యకర్త టీడీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇందుకోసం మండలంలో 57 బూత్ కమిటీలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కమిటీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో కార్యకర్తలు పని చేసే పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ నెల 21న తలపెట్టిన నియోజకవర్గ స్థాయి ప్లీనరీని వాయిదా వేశామని అదీప్‌రాజ్ తెలిపారు. కాకినాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ ఆదేశాల మేరకు తాను కాకినాడకు వెళుతున్నానని అందువల్ల సమావేశం వాయిదా వేశామన్నారు. ఈ సమావేశంలో తుంపాల అప్పారావు, కొటాన రాము, కొటాన కోటయ్య, మళ్లకోటి, వనం అచ్చింనాయుడు, దాసరి నర్శింహులు, కొటాన అప్పలరాజు, బుదిరెడ్ల రామకృష్ణ, సురేష్, శ్రీనివాసరావు, టీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం	7396557667
ఎన్ఏడీ జంక్షన్	9985403297
మల్కాపురం/శ్రీహరిపురం	9553235551
సింధియా	9985411688

పోలీస్ స్టేషన్ల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం ట్రాఫిక్: 2760264

లా అండ్ ఆర్డర్: 2520933

గందరగోళంగా రుణమేళా

- టీడీపీ నేతల పెత్తనంపై వైసీపీ నాయకుల నిరసన
- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం

మల్కాపురం: మల్కాపురం మరిడిమాంబ కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, దివ్యాంగులు, మైనార్టీల రుణామేళా గందరగోళంగా జరిగింది. ఈ సమావేశంలో వైసీపీ నాయకులకు, టీడీపీ నాయకులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపు చేశారు.

జీవీఎంసీ జోన్-4 ఏపీడీవో చిట్టిబాబు నేతృత్వంలో లబ్ధిదారులు, బ్యాంకర్లతో రుణామేళా నిర్వహించారు. అయితే కార్యక్రమం ప్రారంభమైన వెంటనే పారిశ్రామిక ప్రాంతం శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి, 47వ వార్డు వైసీపీ అధ్యక్షుడు పీవీ సురేష్ అధికారులు వద్దకు వెళ్లి... ప్రభుత్వ కార్యక్రమంలో అధికారుల పక్కనే టీడీపీ నాయకులు కూర్చొని లబ్ధిదారుల ఎంపిక లిస్టును చూడడం సరికాదన్నారు. కాపులు ఎంతమంది రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారో వివరాలు చెప్పాలని ప్రశ్నించారు. దీంతో ఆ పక్కనే తెలుగుదేశం పార్టీ నాయకులు సురేష్‌తో వాగ్వాదానికి దిగారు. తాము జన్మభూమి కమిటీ సభ్యులమని, తమకు అధికారులతో కూర్చోవడానికి అధికారం ఉందని చెప్పారు. ముఖ్యమంత్రే జన్మభూమి కమిటీలను రద్దు చేశారని, అందువలన ఇక్కడ కూర్చోవద్దని వాగ్వాదానికి దిగారు. ఈ నేపథ్యంలో కొందరు వ్యక్తులు పోలీసులకు సమాచారం అందజేయడంతో ఎస్ఐ కె.నమరం బాబు తన సిబ్బందితో కల్యాణ మండపానికి చేరుకొని అధికారులతో చర్చించారు. స్టీరింగ్ కమిటీ ప్రతినిధులు మాత్రమే ఉండాలని అధికారులు చెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది.


టీడీపీ, వైసీపీ నాయకులకు మధ్య వాగ్వాదం


అధికారులను నిలదీస్తున్న నాయకులు

250 దరఖాస్తులు

అనంతరం ఏపీడీవో లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ లబ్ధిదారులు కోరినట్టు రుణాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. అయితే అందుకు బ్యాంకర్లు కూడా అనుకూలంగా ఉంటేనే లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. ఆంధ్రాబ్యాంక్‌తోపాటు ఇతర బ్యాంక్‌లకు దాదాపుగా 250 మంది రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారని వివరించారు. వీరందరూ ముందుగా కేటాయించిన కౌంటర్‌లలో దరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకున్న తరువాతే బ్యాంకర్‌లను కలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్యాంకర్లతో పాటు టీడీపీ నాయకులు కాకి పోలిరెడ్డి, మజ్జి సోమేష్, రేవల సత్యనారాయణ, పొట్టిమూర్తి కోలాట శంకర్, కుమారి, అమరావతి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణాలు
చిట్టిబాబు, జీవీఎంసీ జోన్ 4 ఏపీడీవో



రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి రుణాలు అందేలా చర్యలు చేపడతాం. ఒక్క ఎస్‌బీఐలో రుణం పెట్టుకున్నవారికి మాత్రం తరువాత రుణామేళా నిర్వహిస్తాం. అందువలన ఎస్‌బీఐలో రుణం కోసం దరఖాస్తు చేసుకున్నవారు దీనిని గమనించాలి.

ఫ్యాన్సీ దుకాణం కోసం రుణం
వెంకటలక్ష్మి, మల్కాపురం



కుటుంబ పోషణ కోసం ఫ్యాన్సీ దుకాణం ఏర్పాటు చేసుకోవడం కోసం రుణం కోసం దరఖాస్తు చేసుకున్నాను. మరి రుణం వస్తుందనే ఆశతో ఇక్కడకి వచ్చాం. కానీ ఇక్కడ నాయకుల మధ్య జరిగిన గొడవ చూస్తుంటే భయం వేసింది. మరి రుణం వస్తుందో లేదో తెలియడం లేదు.

రుణం వస్తుందని ఆశిస్తున్నా..
అహ్మద్, గాజువాక



బ్యాగ్‌లు కుట్టి జీవనోపాధి పొందుతున్నాను. బ్యాగ్‌లు కుట్టే దుకాణం కోసం రుణం కోసం దరఖాస్తు చేశాను. తన దరఖాస్తును పరిశీలించారు. బ్యాంకర్లు రుణం కోసం స్పష్టమైన హామీ ఇవ్వలేదు. తరువాత రుణం కోసం చెబుతామని చెప్పారు. మరి రుణం వస్తుందనే ఆశిస్తున్నాను. అధికారులు రుణ మంజూరుకు సహకరించాలి.

ఆటో కోసం రుణం
శ్రీను, శ్రీహరిపురం



ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాను. ఆటో కోసం ఎస్సీ కార్పొరేషన్‌కు రుణం కోసం దరఖాస్తు చేశాను. రుణమేళాలో తన దరఖాస్తులను బ్యాంకర్లు పరిశీలించారు. తనకు రుణం వస్తే ఆటో కొనుకొని ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తాను. అందుకు బ్యాంకర్లు, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు సహకరించాలి.


విద్యార్థులకు వ్యాధినిరోధక టీకాలు వేస్తున్న సిబ్బంది

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌లు

గోపాలపట్నం: రుబెల్లా, మీజెల్స్ వ్యాక్సిన్‌లు విధిగా పిల్లలకు వేయించాలని సింహాచలం ఆర్‌హెచ్‌సీ వైద్యుడు జగదీష్ పిలుపునిచ్చారు. స్థానిక కొత్తపాలెం గ్రామంలోని డీఏఆర్‌నగర్‌లోని నవీన్ విద్యానికేతన్‌లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాకినేషన్ కార్యక్రమం శుక్రవారం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి దాడి వెంకటరమేష్ మాట్లాడుతూ మీజిల్స్(తట్టు)వ్యాధి ఎంతో ప్రాణాంతకమైనదని న్యూమెనియా, అతిసారం వంటి సమస్యలతో ఇబ్బందులు పడతారని తెలిపారు. చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు అవసరమైన అన్ని వ్యాధినిరోధక టీకాలు సకాలంలో వేసే కార్యక్రమం ముమ్మరంగా చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నవీన్‌కుమార్, సూపర్‌వైజర్ పుష్పరాజు ఏఎన్ఎం అరుణ, ఆశా కార్యకర్తలు షేక్.ఫాతిమా, వరలక్ష్మి, కనకమాహాలక్ష్మి పాల్గొన్నారు.


లబ్ధిదారులకు సూచనలిస్తున్న డీఈ గుప్తా

ఎన్టీఆర్ హౌసింగ్ పథకంపై అవగాహన

గోపాలపట్నం: ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా రుణాలు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గృహనిర్మాణ సంస్థ డీఈ గుప్తా అన్నారు. స్థానిక ఇందిరానగర్‌లోని మోదకొండమ్మ ఆలయ ప్రాంగణంలో కొండవాలు ప్రాంతంలో గృహనిర్మాణం పథకానికి ఎంపికైన 60 మంది లబ్ధిదారులతో అవగాహనా కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులకు గృహనిర్మాణం చేపట్టడంతోపాటు ప్రభుత్వ రుణం పూర్తిస్థాయిలో పొందాలంటే ఏవిధంగా నిర్మాణం చేపట్టాలనే పలు విషయాలపై అవగాహన కల్పించారు. సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి పూర్తిస్థాయిలో లబ్ధిపొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్యామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి కేవీ బాలసుబ్రహ్మణ్యం, వార్డు టీడీపీ నేతలు పి.మంగలక్ష్మి, ఎన్.సత్తిరాజు, కనకకుమార్, తులసీరామ్, విజయ, ఉమ, సూర్యకుమారి, గౌరీ తదితరులు పాల్గొన్నారు.


వాహనచోదకులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ట్రాఫిక్ నియమాలపై అవగాహన

ఎన్ఏడీ జంక్షన్: ఎన్ఏడీ కూడలిలో పోలీసులు వాహనచోదకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐలు శ్రీనివాస రావు, ప్రభాకర్ సిబ్బందితో కలిసి కూడలిలో ప్లకార్డులు ప్రదర్శించి అందరికీ అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. అదే విధంగా కార్లలో వెళ్లేవారు సీట్ బెల్ట్ ధరించాలని, అతి వేగం ప్రమాదకరమని అవగాహన కలిగించారు. ట్రాఫిక్ నిభందనలు తప్పకుండా పాటించాలని సూచించారు. అనంతరం సిబ్బంది కూడలిలో అన్నివైపులా ఉన్న సిగ్నల్స్‌లో ప్లకార్డులు ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ నరసింహారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలకు పందిరిరాట


పందిరిరాట మహోత్సవంలో పాల్గొన్న నిర్వాహకులు

గోపాలపట్నం: స్థానిక సుకన్యా థియేటర్ ప్రాంగణంలో జరగనున్న వినాయక చవితి మహోత్సవాలను పురస్కరించుకుని పందిరిరాట మహోత్సవం శుక్రవారం జరిగింది. ప్రతియేటా ఈ ప్రాంతంలో ఘనంగా నిర్వహించే ఉత్సవాలను ఈ ఏడాది కూడా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నేతలు కేవీ బాలసుబ్రహ్మణ్యం, ఎన్.సత్తిరాజు, పి.మంగలక్ష్మి, బి.ఉమ, కొల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


శాంతినగర్‌లో పందిరి రాట వేస్తున్న నిర్వాహకులు

ఎన్ఏడీ జంక్షన్‌లో..

ఎన్ఏడీ జంక్షన్: జీవీఎంసీ 42వ వార్డు పరిధి శాంతినగర్‌లో శుక్రవారం వినాయక చవతి పందిరి రాట ఏర్పాటు చేశారు. శాంతినగర్ యూత్ ఆధ్వర్యంలో ప్రతి యేడాది స్థానిక పార్కు వద్ద చవితి ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. ఈ మేరకు శుక్రవారం రాట వేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జియ్యాని విజయ్,వెంకీ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గోపాలపట్నం: గోపాలపట్నం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఎన్ఏడీ, పాతగోపాలపట్నం, కొత్తపాలెం విద్యుత్ ఫీడర్‌ల నిర్వహణలో భాగంగా ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాలకు శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుంది. సెక్షన్ పరిధిలోని గోపాలపట్నం, శ్రీరామ్‌నగర్, ప్రశాంతి నగర్, బుచ్చిరాజుపాలెం, సుసర్లకాలనీ, ఏపీఎస్ఈబీ కాలనీ, లక్ష్మీనగర్, పాతగోపాలపట్నం, ఇందిరానగర్, గోపాలపట్నం బీఆర్‌టీఎస్ ప్రధాన రహదారి, ఎన్ఏడీ జంక్షన్, బాజీజంక్షన్, కొత్తపాలెం, నాగేంద్రకాలనీ,డీఏఆర్‌నగర్, సంతోష్ నగర్ ప్రాంతాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది.


సమావేశమైన పూర్వ విద్యార్థులు

ఎన్ఏడీ పాఠశాల పూర్వవిద్యార్థుల సమావేశం

ఎన్ఏడీ జంక్షన్: ఎన్ఏడీ ఎయిడెడ్ పాఠశాలలో చదువుకున్న 1991-92 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాలలో కలుసుకున్నారు. వేదికపై తమ కుటుంబ సభ్యులను సహచరులకు పరిచయం చేశారు. విద్యార్థులు తమ పూర్వ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్య నేర్పించిన ఉపాధ్యాయులను సన్మానించారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గాజువాక	9985411180	ఉక్కుటౌన్‌షిప్	9966240100
గాజువాక టౌన్	9985411688	అగనంపూడి	9160903339
కూర్మన్నపాలెం	9246673446	పెదగంట్యాడ	7386962447
అక్కిరెడ్డిపాలెం	9618114765	ఆటో నగర్	9030939948

వినాయక విగ్రహాలు సిద్ధం

గాజువాక పరిసర ప్రాంతాల్లో భారీ సంఖ్యలో తయారీ
ఇతర రాష్ట్రాల నిపుణుల పర్యవేక్షణలో తయారీ
వివిధ ఆకృతుల్లో.. అందుబాటు ధరల్లో..





వివిధ సైజుల్లో వినాయక విగ్రహాలు

గాజువాక టౌన్: వినాయక ఉత్సవాలకు భారీ విగ్రహాలు సిద్ధమయ్యాయి. గాజువాక పరిసర ప్రాంతాల్లో పలుచోట్ల విగ్రహాలు రూపుదిద్దుకుంటున్నాయి. బెంగాల్, రాజస్థాన్, ఒడిశా తదితర రాష్ట్రాలకు చెందిన విగ్రహ తయారీ నిపుణులు విగ్రహాల తయారీలో నిమగ్నమయ్యారు. వినాయక చవితికి నాలుగు నెలల ముందే విగ్రహ తయారీదారులు కుటుంబాలతో తరలివచ్చి విజయదశమి వరకు ఉండి విగ్రహాలు తయారు చేస్తుంటారు. సుమారు 50 ప్రాంతాల్లో సుమారు వెయ్యిమంది వరకు కార్మికులు విగ్రహాలను తయారు చేస్తుంటారు. దీంతో ఓ చిన్న తరహా కుటీర పరిశ్రమగా మారింది.

అభిరుచికి అనుగుణంగా..

ఉత్సవ నిర్వాహకుల అభిరుచికి అనుగుణంగా విగ్రహాలను తయారు చేస్తున్నారు.

రెండు అడుగుల నుంచి పదకొండు అడుగుల ఎత్తు విగ్రహాలను సిద్ధం చేస్తున్నారు. కొంతమంది అడ్వాన్స్ ఇచ్చి వారికి కావాల్సిన ఆకృతుల్లో విగ్రహాలు తయారు చేయించుకుంటున్నారు.



కాలుష్య రహిత విగ్రహాలు..

పర్యావరణానికి ముప్పు కలగకుండా కాలుష్య రహిత విగ్రహాల తయారీకి అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. ఎండుగడ్డి, వెదురు కర్రలు, ఎర్ర మట్టి, కోల్‌కతా నుంచి ప్రత్యేకంగా రప్పించిన నది మట్టి, డెకరేషన్ మెటీరియల్‌తో విగ్రహలు తయారు చేస్తారు. ఒక్కొక్క విగ్రహం తయారీకి ఎత్తు, ఆకృతిని బట్టి తక్కువలో రూ.500 నుంచి రూ.9000 వరకు ఖర్చు అవుతుంది. తయారీకి అయిన ఖర్చుకు రెట్టింపు వేసి ధర నిర్ణయిస్తారు. విగ్రహ తయారీదారులతోపాటు మిగతా కార్మికులు ఉదయం ఎనిమిది నుంచి రాత్రి తొమ్మిది వరకు కష్టపడి పనిచేస్తారు. ఒక్కొక్క కేంద్రంలో పది నుంచి 30 మంది కార్మికులు పనిచేస్తున్నారు.





అమ్మకానికి సిద్ధం చేస్తున్న వినాయక ప్రతిమలు

ఇదే జీవనోపాధి..


రాంలాల, విగ్రహ తయారీ నిపుణుడు



మాది రాజస్థాన్. పదేళ్లుగా ఈ ప్రాంతంలో వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నాం. ఏడాదిలో ఆరు నెలలపాటు ఇక్కడే ఉండి విగ్రహాలు తయారు చేస్తాం. మా ప్రాంతం నుంచి ఓ పది కుటుంబాలు వచ్చి విగ్రహాలు తయారు చేసుకుని జీవనోపాధి పొందుతున్నాం.

ఆరేళ్లుగా తయారు చేస్తున్నాం

మూర్తి, విగ్రహ తయారీ నిపుణుడు



ఆరేళ్లుగా విగ్రహాలు తయారు చేస్తున్నాం. రెండు అడుగుల నుంచి నాలుగు అడుగుల ఎత్తు విగ్రహాలు మాత్రమే తయారు చేస్తాం. మా దగ్గర పది మంది పనిచేస్తున్నారు. రూ.50 నుంచి రూ.200 ధరకు విగ్రహాలు లభిస్తాయి.

నవరత్నాల సదస్సును జయప్రదం చేయండి: తిప్పల

కూర్మన్నపాలెం: వైసీపీ తలపెట్టిన నవరత్నాల సదస్సును జయప్రదం చేయాలని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి అన్నారు. 53 వార్డు సీడబ్ల్యూసీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19న కణితిలో నిర్వహించే సదస్సుకు పార్టీ అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో విచ్చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రగడ వేణుబాబు, చిత్రాడ వెంకటరమణ, ఎన్నేటి రమణ,దుగ్గపు దానప్పలు, మార్టుపూడి పరదేశి, ముద్దపు దామోదర్, పూడి ఆనంద్, ఆడారి శ్రీను, ప్రగడ శ్రీను, బొడ్డ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

'యూనియన్ పోరాటాలు భేష్'

పెదగంట్యాడ: కార్మిక సమస్యలపై ఉక్కు ట్రేడ్ యూనియన్ చేస్తున్న పోరాటాలు అభినందనీయమని వైఎస్‌ఆర్‌టీయుసీ రాష్ట్ర అధ్యక్షుడు గౌతంరెడ్డి అన్నారు. ఈమేరకు యూనియన్ నాయకులకు శుక్రవారం అప్రిసియేషన్ ఫారమ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా గౌతంరెడ్డి మాట్లాడుతూ గుర్తింపు ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉక్కు గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు వై.మస్తానప్ప, గొందేశి వెంకటరమణారెడ్డి, పిట్టారెడ్డి, బ్రహయ్య, సుదర్శన్, శ్రీనివాస్, గోవింద్, సంతోష్ తదితరులు వున్నారు.

ద్విచక్ర వాహనదారులంతా హెల్మెట్ ధరించాలి



సదస్సులో మంత్రి రాజశేఖర్ తదితరులు

కూర్మన్నపాలెం, ఉక్కుటౌన్‌షిప్: చిన్నపాటి నిర్లక్ష్యమే ప్రాణాంతకమవుతుందని మంత్రి రాజశేఖర్ అన్నారు. కూర్మన్నపాలెం జంక్షన్‌లో శుక్రవారం కేంద్ర భద్రతా కమిటీ ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలను పాటించాలని, సీటు బెల్ట్ ధరించాలనీ, లేన్ డిసిప్లేన్ విధానాన్ని పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రత విభాగం హెచ్‌వోడీ కృష్ణయ్య, మంత్రి మూర్తి, రాంప్రసాద్, రంగారావు, గంగవరం గోపి, నీలాపు సైనికుడు, గురుమూర్తి పాల్గొన్నారు.

నియమాలు పాటించాలి..

అగనంపూడి: రహదారి భద్రతా నిబంధనలు తప్పకుండా పాటించాలని రహదారి భద్రత మొబైల్ వాహనం ఎస్‌ఐ కేవీ స్వామి పేర్కొన్నారు. జాతీయ రహదారి కూడలిలో ఆటోడ్రైవర్లు, వాహనదారులకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ఆటోడ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో బలిరెడ్డి సత్యానారాయణ, పట్టా రామఅప్పారావు, శీరంశెట్టి గోవిందరావు, ఈగల తాతారావు, ఎంఏ.రాజు, దేముడు, సింగిడి సింహాచలం, ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన అవసరం

కూర్మన్నపాలెం: పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జోనల్ కమిషనర్ సోమన్నారాయణ అన్నారు. జీవీఎంసీ 53, 58, వార్డులలో శుక్రవారం ఆయన పర్యటించారు. రాసాలమ్మ కాలనీలో మలేరియా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. దువ్వాడ సెక్టర్-1, వడ్లపూడి, కణితి కాలనీలలో కాలువలు పరిశుభ్రంగా లేవని శానిటరీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తడి, పొడి వ్యర్థాల సేకరణపై మహిళలను అడిగి తెలుసుకున్నారు.

నిర్వాసితులకు న్యాయం చేయాలి

ఆశీల్‌మెట్ట: స్టీల్‌ప్లాంట్ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని కోరుతూ శుక్రవారం ఎంపీ కంభంపాటి హరిబాబు కార్యాలయం ఎదుట ఉక్కు నిర్వాసితుల ఐక్య సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బొంతు అప్పారావు, ఉమ్మడి అప్పారావు, దుగ్గపు అప్పలరాజు, కరణం జగదేష్, అవతారం, సూరిబాబు వరహాలు, రాజ్యలక్ష్మి, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

సత్తెమ్మతల్లికి సామూహిక కుంకుమ పూజలు



కుంకుమ పూజల్లో పాల్గొన్న భక్తులు

పెదగంట్యాడ: భానోజీకాలనీ గ్రామప్రజల ఆరాధ్య దైవం సత్తెమ్మ తల్లి అమ్మవారి పండుగలో భాగంగా శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. టీడీపీ నేత దొడ్డి రమణ, కోటేశ్వరరావు, మంత్రి మంజుల, తాతారావు, సూరిశెట్టి శివ, పీఎస్ నాయుడు, కోటి, నర్సింగరావు, సింహాచలంనాయుడు తదితరులు ప్రత్యేక పూజలు చేశారు.

అన్ని రంగాల్లో అవగాహన పెంచుకోవాలి

అగనంపూడి: గొన్నా సాంకేతిక కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థుల ఫ్రెషర్స్‌డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన సంస్థ కార్యదర్శి జీబీ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రావీణ్యం పొందితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యా వ్యవస్థలో మార్పులకు అనుగుణంగా రాణించాలన్నారు. విద్యార్థి దశ నుంచి ప్రతి విషయంపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ప్రకాశ్, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.